పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 91 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 02-7-2026 పేజీలు 12 వెల 5/-

# ఏఐ మెదడు.. ఇన్‌ఫ్రా శరీరం

- భారత్‌లోకి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సేవలు
- అనలాగ్‌తో మేఘా ఇంజనీరింగ్ జాయింట్ వెంచర్
- వచ్చే 3-4 ఏళ్లలో రూ.4,750 కోట్ల పెట్టుబడులు
- ట్రాఫిక్ నిర్వహణకు ఏఐని వాడండి
- మేఘా ఎండీ, అనలాగ్ సీఈవోతో భేటీలో సీఎం
- హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను రేవంత్ రెడ్డికి తెలిపిన రెండు సంస్థల ప్రతినిధులు




హైదరాబాద్, జూలై 1 మీడియా టుడే

మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్).. భారత్‌లోకి తొలిసారిగా ఫిజికల్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఇందుకోసం అబుదాబీ కేంద్రంగా ఉన్న టెక్నాలజీ సంస్థ 'అనలాగ్'తో కలిసి ఎంఈఐఎల్ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో.. ఎంఈఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణా రెడ్డి, అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈవో అలెక్స్ కిప్‌మన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన తదుపరి తరం ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలు, హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాల గురించి వారు ముఖ్యమంత్రికి వివరించారు. సెన్సర్లు, రోబోటిక్స్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో ట్రాఫిక్ రద్దీని ముందుగానే గుర్తించడం, సిగ్నళ్లను స్వయంచాలకంగా నియంత్రించడం, నీటి లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు గ్రీన్ కారిడార్ కల్పించడం వంటివి సాధ్యమవుతాయని సీఎంకు తెలిపారు. కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న అవకాశాలను ఆయనకు వివరించగా.. రాజధాని హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతను వినియోగించాలని సీఎం వారికి సూచించారు. నగరంలోని అన్ని ట్రాఫిక్ సిగ్నళ్లనూ ఒకే వ్యవస్థలో అనుసంధానం చేసి, ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా స్వయంచాలకంగా పనిచేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను సైతం పరిగణనలోకి తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా సాంకేతికతను ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈవో, హైదరాబాద్ మెట్రో రైల్ అదనపు ఎండీ బి.అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చెరి సగం భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ జాయింట్ వెంచర్ కోసం రానున్న మూడు నుంచి నాలుగేళ్లలో 30 కోట్ల డాలర్ల నుంచి 50 కోట్ల డాలర్ల (సుమారు రూ.2,850 కోట్ల నుంచి రూ.4,750 కోట్లు) వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎంఈఐఎల్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి చెప్పారు. ఫిజికల్ ఇంటెలిజెన్స్‌లో.. యంత్రాలు కేవలం ప్రోగ్రామింగ్‌పై ఆధారపడకుండా, పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించడం, సముచిత నిర్ణయాలు తీసుకోవడం వంటి సామర్థ్యాలను కలిగి ఉంటాయని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాలు ప్రధానంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్, సెక్యూరిటీ వంటి కీలకమైన సమస్యలను పరిష్కరించేందుకు ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, విద్యుత్ గ్రిడ్ సామర్థ్యం పెంపుతో పాటు విద్య, ఆరోగ్య రంగాల్లో ఈ సొల్యూషన్స్‌ను వినియోగిస్తున్నామని.. వచ్చే మూడు నెలల్లో వీటిని వాణిజ్యపరంగా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నామని కృష్ణా రెడ్డి చెప్పారు.

# 'అయోధ్య' పై నబీన్ మాట్లాడరేం?

- బీజేపీ ముక్త్ భారత్‌ను ప్రజలు కోరుకుంటున్నారు
- యాదగిరిగుట్ట అభివృద్ధి కోసమే కమిటీ
- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తాను
- దీనిపై సీఎంతో మాట్లాడతా?: మహేశ్‌గౌడ్



హైదరాబాద్, జూలై 1 మీడియా టుడే

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహ్హ?షగౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు? కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా.. ఎందుకు పట్టించుకోవడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం బీజేపీ ముక్త్ భారత్‌ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గాంధీభవన్ లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్ అన్నట్లుగా రాష్ట్రంలో 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందన్నారు. బీజేపీ.. ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తెలంగాణలో కాంగట?ప్రసను ఓడించలేదని ధీమా వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ఎంత రెచ్చగొట్టాలనుకున్నా ఇక్కడి ప్రజలు సంయమనం పాటిస్తారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్ని తీర్చడానికే ప్రభుత్వం నానా తంటాలు పడుతుంటే.. కొత్తగా వీబీ జీరామ్‌జీ పేరిట కేంద్రం కొత్తగా భారం మోపడం సరికాదన్నారు. మూసీ ఆధునికీకరణ తొలి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7వేల కోట్లని, అందులో లక్షల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

# మోదీ దూరదృష్టి వల్లే ఇంధన కొరత రాలేదు

## సంక్షోభంలో ప్రజలకు అండగా నిలిచారు: కిషన్‌రెడ్డి

న్యూఢిల్లీ, జూలై 1 మీడియా టుడే



పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు హోర్ముజ్ జలసంధి మూతపడినప్పటికీ, ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి, ముందస్తు వ్యూహాల వల్ల దేశంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత రాలేదని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ దేశంలో ఒక్క పెట్రోల్ బంక్ కూడా ఖాళీ కాలేదని, ప్రజలకు గ్యాస్ సిలిండర్ల కొరత రాలేదని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ మార్కెట్‌లో 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,600కి చేరినప్పటికీ, దేశ ప్రజలకు దాన్ని సుమారు రూ.900కే అందుబాటులో ఉంచామని వివరించారు. కరోనా మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రస్తు పశ్చిమాసియా సంక్షోభం వంటి అంతర్జాతీయ సవాళ్లు ఎదురైనా.. దేశ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయాలు కోట్లాది మంది భారతీయులకు రక్షణ కవచంగా నిలిచాయని కిషన్ రెడ్డి కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన మార్కెట్లలో అనిశ్చితి నెలకొన్నప్పటికీ, కేంద్రప్రభుత్వం దేశ ప్రజల ప్రయోజనాలకే మొదటి ప్రాధాన్యం ఇచ్చిందని ఆయన స్పష్టం చేశారు. అంతర్జాతీయ సంక్షోభ సమయంలో దేశ ఇంధన భద్రతను కాపాడటం, పరిస్థితులు మెరుగుపడగానే ప్రజలకు ఊరట కల్పించడం ఎన్డీయే ప్రభుత్వ సుపరిపాలనకు నిదర్శనమని కిషన్‌రెడ్డి కొనియాడారు.

# కేటీఆర్‌వి చిలుక పలుకులు: మంత్రి జూపల్లి

హైదరాబాద్, జూలై 1: మీడియా టుడే



రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది బీఆర్ఎస్సేనని, ఇప్పుడు కేటీఆర్ చిలుక పలుకులు పలుకుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.8లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తాను చెప్పింది అబద్ధమని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని పేర్కొన్నారు. ఈ విషయమై చర్చకు సిద్ధమేనా? అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కేటీఆర్, హరీశ్‌రావు రాష్ట్ర ఖజానాకు చిల్లు పెట్టారని, ప్రజల సొమ్ముతో జల్సాలు చేశారని ఆక్షేపించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే రూ.20,157 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

# ఎందుకింత కక్ష?

## నాడు మూడు ముక్కలు.. ఇప్పుడేమో మావిగన్

- రాజధానిని ఇంతలా వ్యతిరేకించే పార్టీ రాష్ట్రానికి అవసరమా?
- నాడు రాజధానికి మద్దతు ప్రకటించి..అడుగడుగునా జగన్ అడ్డంకులు
- నిన్న పరిరక్షణ పేరిట రౌడీలతో దండయాత్ర
- అధికారం కోసం మళ్లీ అరాచక పర్వం
- నాడు సభలో నా భార్యను అవమానించారు
- నిన్న దళిత హోం మంత్రిని కించపరిచారు
- నేడు పవన్ కుమార్తెను అవమానిస్తూ పోస్టులు
- కులం, మతం పేరుతో చిచ్చుకు ప్రయత్నాలు
- ఈ గంజాయి బ్యాచ్‌కు భయపడే ప్రశ్నే లేదు
- ప్రజాస్వామ్యం, శాంతి కావాలంటే గొడ్డలి పార్టీని తరిమేయాలి: సీఎం చంద్రబాబు
- నెల్లూరు జిల్లాలో పింఛన్లు పంపిణీ



నెల్లూరు, జూలై 1 మీడియా టుడే


ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి గొడ్డలి పార్టీ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. "ఒక రాజధాని మీద ఎందుకు ఇంత కక్ష? రాష్ట్రానికి ఒక రాజధాని ఉండటాన్ని ఇంతలా, ఇన్ని రకాలుగా వ్యతిరేకించే పార్టీని రాజకీయ పార్టీ అంటారా? ఇలాంటి పార్టీ మనకు అవసరమా? ప్రజలే ఆలోచించుకోవాలి." అని సీఎం అన్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో తీర్మానం చేస్తే గొడ్డలి పార్టీ దానిని వ్యతిరేకించిందని, ఇప్పుడు కొత్తగా మావిగన్ అని అంటోందని ఆయన ఆగ్రహించారు. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పున్నపువారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సీఎం అందించారు. అనంతరం 'పేదల సేవలో' ప్రజావేదికపై ఆయన ప్రసంగించారు. "ప్రపంచ దేశాల్లో ఏ రాష్ట్రంలో లేనంత గొప్పగా 25 రకాల సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. రెండేళ్లలోనే పింఛన్ల కోసం రూ. 65,598 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి నెలా మొదటి తేదీ వచ్చిందంటే ఆ నెల మొత్తం పడిన శ్రమనంతా మరిచిపోతా. పేదల మధ్య గడపడం నాకెంతో తృప్తి." అని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడిన విధానాన్ని వివరిస్తూ, అరాచకాలు సృష్టించాలని ప్రయత్నించే వారిని ఉక్కుపాదం కింద అణచివేస్తామని హెచ్చరించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

**నాతోనే కన్నీళ్లు పెట్టించిన సైకోలు వీళ్లు..**

"తీవ్రవాదులు నన్ను చంపడానికి క్లైమోర్‌మైన్లు పేల్చినప్పుడు కూడా నేను కంట తడి పెట్టలేదు. అలాంటిది నా భార్య గురించి అసెంబ్లీ సాక్షిగా అవమానకరంగా మాట్లాడినప్పుడు మాత్రం, ఉక్కుమనిషినైన నేనే తట్టుకోలేక, కన్నీళ్లు పెట్టుకున్నాను. కుటుంబ సభ్యులను అవమానించడం ద్వారా మమ్మల్ని కుంగదీయాలని సైకో నాయకుడు తన మనుషులను రెచ్చగొడుతున్నాడు. మొన్న గొడ్డలి పార్టీ మాజీ మంత్రి... దళిత మహిళ అయిన హోం మంత్రి అనితను అవమానకరంగా మాట్లాడాడు. నిన్న నా మిత్రుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమార్తె గురించి అవమానకరంగా పోస్టింగ్‌లు పెట్టారు. కులాల పేరుతో, మతాల పేరుతో రాష్ట్రంలో చిచ్చు రగిలించాలని చూస్తున్నారు. ఇలాంటి వాటికి నేను భయపడే ప్రసక్తి లేదు." "రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజా రంజక పాలన... ఇవీ మా లక్ష్యాలు. వీటి నుంచి మమ్మల్ని ఎవరూ వేరు చేయలేరు. నా ఆడపడుచులను అవమానించినవారు ఎవరైనా సరే వారికి అవే ఆఖరి రోజులు. రాష్ట్రంలో శాశ్వత పేదరిక నిర్మూలన కోసం పవిత్రాశయంతో కూటమి ప్రభుత్వం యజ్ఞం చేస్తుంటే, గొడ్డలి పార్టీ రాక్షసులు దానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు. దేశ చిత్రపటంలో రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలపాలి. అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు ఇబ్బంది లేని పాలన..ఇవీ నా ప్రయత్నాలు. ఇవే ఆశయాలతో పవన్ కల్యాణ్ చేతులు కలిపారు. ప్రధాని మోదీ కలిసి వచ్చారు. ముగ్గురం కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. కానీ ఇది చూసి ఓర్వలేక రోజుకో తప్పుడు న్యూస్‌ను గొడ్డలి పార్టీ నేతలు సృష్టిస్తున్నారు.

# విజయ్ ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర!

- ఒక్కో ఎమ్మెల్యేకు రూ.35 కోట్ల ఆఫర్.. టీవీకే ఎమ్మెల్యేతో యూట్యూబర్ బేరసారాలు
- పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఐదుగురి అరెస్టు
- నిందితులు డీఎంకే మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ అనుచరులు



చెన్నై, జూలై 1: మీడియా టుడే

తమిళనాడులోని విజయ్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఒక్కో ఎమ్మెల్యేకు రూ.35 కోట్లు ఆఫర్ చేసిన ఆరోపణపై ఒక యూట్యూబర్ సహా ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. పార్టీ మారాలని ఒత్తిడి చేస్తూ తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీకి చెందిన పదిమంది శాసనసభ్యులకు తలా ముప్పై ఐదు కోట్ల రూపాయలు ఇచ్చేందుకు బేరసారాలు జరిపారన్నది ఆరోపణ. అరెస్టయిన ఐదుగురు వ్యక్తులు డీఎంకేకు చెందిన మాజీమంత్రి సెంథిల్‌బాలాజీ అనుచరులు. కృష్ణగిరి జిల్లా ఊత్తాంగరై నియోజకవర్గ టీవీకే ఎమ్మెల్యే ఎన్.ఇళయరాజాకు ఇటీవల ఓ యూట్యూబర్ ఫోన్ చేసి ఈ బేరసారాలు జరపటంతో ఆయన గ్రేటర్ చెన్నై పోలీసు కమిషనర్ అమల్‌రాజ్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలంటూ ట్రిప్లికేన్ పోలీసులను కమిషనర్ ఆదేశించారు. దీనిపై ప్రత్యేక దళం పోలీసులు లోతైన విచారణ జరిపి చెన్నై ఆరుంబాక్కం ప్రాంతానికి చెందిన యూట్యూబర్ తిరునావుక్కరసును అరెస్టు చేశారు. దర్యాప్తులో అతడు వెల్లడించిన వివరాల ఆధారంగా తిరుచ్చికి చెందిన నరేష్, చెన్నైకి చెందిన త్యాగరాజన్‌లను అరెస్టు చేశారు. ఈ వ్యవహారంలో మాజీ మంత్రి సెంథిల్‌బాలాజీ, ఆయన సోదరుడు అశోక్‌కుమార్, వీరి అనుచరులకు సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో కనుగొన్నారు. ఆ మేరకు కరూర్‌లో ఉన్న సెంథిల్‌బాలాజీ అనుచరుడు, ప్రముఖ ఫైనాన్స్ సంస్థ అధినేత రమేష్, శక్తిమెస్ నిర్వాహకుడు కార్తీలను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరినీ బుధవారం చెన్నైకి తీసుకొచ్చి రహస్య ప్రదేశంలో విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

# భల్లాలదేవుడికి పట్టిన గతే రేవంత్‌కు!

## ఆయన పాలనపై ప్రజలు కోపంగా ఉన్నారు: కేటీఆర్

హైదరాబాద్, జూలై 1 మీడియా టుడే



రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి పాలనపై కోపంగా ఉన్నారని, వారు అన్నీ గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో బాహుబలి సినిమాలో భల్లాలదేవుడికి పట్టిన గతే రేవంత్‌కూ పడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తాను నమ్మిన హిట్లర్ కథ ఎలా ముగిసిందో రేవంత్ రాజకీయ జీవితానికి కూడా ప్రజలు అలాగే ముగింపు పలుకుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తన రాష్ట్రం గురించి ఏ ముఖ్యమంత్రి కూడా మాట్లాడని విధంగా రేవంత్ మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎయిడ్స్‌రోగి, క్యాన్సర్ రోగి మాదిరిగా రాష్ట్రం దివాలా తీసిందంటూ తెలంగాణపైనే రేవంత్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. కేసీఆర్‌తో కూర్చుని చర్చ చేస్తే తన స్థాయి పెరుగుతుందని రేవంత్ అనుకుంటున్నారని, అందుకే రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉందని రేవంత్ చెబుతున్నారని విమర్శించారు.

# గీతం 17వ గ్రాడ్యుయేషన్ డే ఆగస్టు 1న



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూలై 1 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు తన విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక కీలక ఘట్టాన్ని సూచించే 17వ పట్టభద్రుల ప్రదానోత్సవం (గ్రాడ్యుయేషన్ డే)ను ఆగస్టు 1, 2026న (శనివారం) నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి. గుణశేఖరన్ బుధవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. 2025-26 విద్యా సంవత్సరంలో అండర్ గ్రాడ్యుయేట్ (యూజీ), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ), పీహెచ్.డీ. కోర్సులను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు ఈ పట్టభద్రులు ప్రదానోత్సవంలో పాల్గొనడానికి అర్హులని తెలియ జేశారు. ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ వంటి వివిధ విభాగాలకు చెందిన పట్టభద్రులు తమ విద్యాపరమైన విజయాలను వేడుకగా జరుపుకోవడానికి ఈ కార్యక్రమం వేదిక కానుందన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 2026, జూలై 3 నుంచి 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేర్ల నమోదు (రిజిస్ట్రేషన్), స్నాతకోత్సవానికి సంబంధించిన సమగ్ర వివరాలు, మార్గదర్శకాల కోసం విద్యార్థులు గీతం అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూడబ్లు గీతం.ఎడ్యును సందర్శించాలన్నారు. తమ వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాలలో తదుపరి దశను ప్రారంభించబోతున్న విద్యార్థులకు, యూనివర్సిటీ నాయకత్వం, అధ్యాపకులు, తల్లిదండ్రులు, ప్రముఖ అతిథుల సమక్షంలో తమ విద్యాపరమైన విజయాలను గుర్తుచేసుకునే అవకాశాన్ని ఈ పట్టభద్రుల ప్రదానోత్సవం కల్పిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చట్టాన్ని పక్కన పెట్టి ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టవద్దు

## జర్నలిస్ట్ కేవీఆర్ రెడ్డి అరెస్ట్ గురించి స్పందించిన సామాజిక కార్యకర్త, న్యాయవాది వి. రవికృష్ణ



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 01:** జర్నలిస్ట్ కేవీఆర్ రెడ్డి అరెస్ట్ విషయంలో సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానళ్లలో, కొన్ని రాజకీయ వర్గాల్లో "ఏపీ పోలీసులు తెలంగాణలో అక్రమంగా అరెస్ట్ చేశారు", "తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీసులు అక్రమ అరెస్ట్‌కు సహకరించారు" అనే ప్రచారం జరుగుతోంది.ఆంధ్ర నుంచి వచ్చిన పోలీసులు చట్ట విరుద్ధంగా జర్నలిస్ట్ని అరెస్టు చేసినట్టు ఇంతవరకు ఎటువంటి ఆధారం లేదు. కోర్టు ఇచ్చిన వారెంట్ని స్పష్టంగా మీడియాకు చూపించిన తర్వాత కూడా, సరూర్నగర్ పోలీసుల సమక్షంలో ఆంధ్ర నుంచి వచ్చిన పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లిన తర్వాత కూడా ఆంధ్ర - తెలంగాణ అని మాట్లాడడం అవివేకానికి మూర్ఖత్వానికి నిదర్శనం.

**చట్టం ఏమి చెబుతోంది?**

1. సమర్థ అధికార పరిధి కలిగిన కోర్టు జారీ చేసిన నాన్-బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) ఉంటే, భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనైనా దానిని అమలు చేసే అధికారం పోలీసులకు ఉంది. 2.అరెస్ట్ చేయడానికి పోలీసులు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలనే చట్టం లేదు. సివిల్ డ్రెస్‌లో అరెస్ట్ చేయడం మాత్రమే అక్రమం కాదు. అయితే, వారు తమను తాము పోలీసు అధికారులుగా గుర్తించాలి. 3. ఒక రాష్ట్ర పోలీసులు మరో రాష్ట్రంలో వారెంట్ అమలు చేసే సందర్భంలో సాధారణంగా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడం లేదా సమన్వయం చేసుకోవడం అనేది అనుసరించే విధానం. స్థానిక పోలీసులు శాంతి భద్రతలు కాపాడడం లేదా చట్టబద్ధమైన అరెస్టుకు సహకరించడం మాత్రమే ఆ అరెస్టును అక్రమంగా మార్చదు. 4. ఒకవేళ నిజంగా చెల్లుబాటు అయ్యే కోర్టు వారెంట్ ఆధారంగా అరెస్ట్ జరిగి ఉంటే, ఆ అరెస్టు చట్టబద్ధమా కాదా అనేది డీకే బసు, 2023, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 21, 22, అలాగే సుప్రీంకోర్టు నిర్దేశించిన అరెస్ట్ విధానాలను పాటించారా లేదా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది.

**సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా చెప్పింది:**

D.K. Basu v. State of West Bengal కేసులో అరెస్టు సమయంలో పాటించాల్సిన తప్పనిసరి రక్షణ చర్యలను నిర్దేశించింది. పోలీసు అధికారులు తమ గుర్తింపును తెలియజేయడం, అరెస్ట్ కారణం చెప్పడం, అరెస్ట్ మెమో తయారు చేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం, వైద్య పరీక్షలు, చట్టం ప్రకారం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచడం వంటి విధానాలు తప్పనిసరి. Arnesh Kumar v. State of Bihar తీర్పులో కూడా వ్యక్తిగత స్వేచ్ఛకు అత్యున్నత ప్రాధాన్యత ఉందని, చట్ట ప్రక్రియను ఖచ్చితంగా పాటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అందువల్ల, కోర్టు నిర్ణయం లేకుండానే... "ఏపీ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు." "తెలంగాణ పోలీసులు అక్రమ అరెస్టుకు సహకరించారు." "ఇది తెలంగాణ ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం."అని దుష్ప్రచారం చేయడం చట్టపరంగా సరైనది కాదు.ఒకవేళ అరెస్టు ప్రక్రియలో చట్ట ఉల్లంఘన జరిగి ఉంటే, దానిని నిర్ణయించే అధికారం కోర్టుకే ఉంది. సోషల్ మీడియా పోస్టులు, యూట్యూబ్ డిబేట్లు లేదా రాజకీయ వ్యాఖ్యలు కాదు.ఏది పడితే అది మాట్లాడి వాక్ స్వాతంత్రం అని, తెలంగాణ వాదాన్ని తెరపైకి తీసుకొని వచ్చి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరైన పద్ధతి కాదు.నమోదు చేసిన కేసు తప్పా వొప్పా అరెస్టు తప్పా వొప్పా అనేది తేల్చాల్సింది యూట్యూబర్లు కాదు, సోషల్ మీడియా కాదు, సంబంధిత కోర్టు నిర్ణయిస్తుంది.


Rule of Law is above Political Narratives and Regional Sentiments.

# ఇస్నాపూర్ మున్సిపల్ చిట్కుల్ వడ్డెర కాలనీలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పర్యటన



**ఇస్నాపూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 1 :** పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ వడ్డెర కాలనీలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మాజీ జెడ్పీటీసీ, గడీల శ్రీకాంత్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సుమలత--శ్రీకాంత్ యాదవ్ , మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్ రావు , స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. చిట్కుల్ వడ్డెర కాలనీలో పర్యటించిన ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, కమ్యూనిటీ మౌలిక వసతులు తదితర అంశాలపై స్థానికులు వినతిపత్రాలు అందజేశారు. మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అన్నారు. చిట్కుల్ వడ్డెర కాలనీ ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయం అందేలా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనుల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వడ్డెర కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ మునేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం చిట్కుల్ 6వ వార్డులోని ఎస్వీ హోమ్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ ,పట్లోళ్ల నరేందర్ రెడ్డి ,కౌన్సిలర్లు తలారి ఆంజనేయులు ,బేగరి వెంకటేష్ ,గాయత్రి పాండు ,రాహుల్ రెడ్డి ,వడ్డే గడ్డ రాజు ,పెలిమెల వెంకటేష్ ,జనార్ధన్ రెడ్డి ,గొంగోళ్ల నవీన్ రెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి ,బాబా నిజాముద్దీన్ ,బండ రాజు ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, కాలనీ పెద్దలు, పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా కలెక్టర్, కట్టంగూర్ తహసీల్దార్‌లపై హై కోర్ట్‌లో పిటిషన్ దాకలు చేసిన RTI &Human rights activis్ ఉబ్బని రాజు



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 01:** నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలశీ బోల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఌాదీజ కాల్వ నుండి పెరిందేవి గూడెం నర్సన్న చెరువు వరకు సర్వే నంబర్ 317,318ఌ280 లో ఉన్న దాదాపు 110 ఎకరాల అటవీ భూమి ఌ బంచర భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో జీజదీ పెద్ద పెద్ద యంత్రాలతో అక్రమంగా మైనింగ్ మాఫియా చేసి మట్టిని తరలించారని ౼× ఌౢబఝుఅ తీఅస్త్రప్టం ఖవ్ఆఙఅర్ ఉబ్బని రాజు తెలిపారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతు మట్టిని అక్రమంగా తరలించి పర్యావరణానికి ఌ మూగ జంతువులకు హాని తలపెట్టిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలి అని నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి కట్టంగూర్ మండల తహసీల్దార్ గారికి పిర్యాదు చేసి 6 నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు, అందుకే ఈ రోజు నల్లగొండ కలెక్టర్ మరియు కట్టంగూర్ తహసీల్దార్ గారిపై తెలంగాణ హై కోర్ట్ లో పిటిషన్ దాకలు చేసినట్టు తెలిపారు, ముఖ్యంగా పశువులకు ఌ మూగ జంతువులకు పక్షులకు ఆవాసం లేకుండా పోయిందని అన్నారు, తక్షణమే హై కోర్ట్ జ్యూడిషల్ రిజిస్టార్ గారు స్పందించి అక్రమ మైనింగ్ మాఫియా పై పూర్తి విచారణ జరిపించి , ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిని గుర్తించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు, నా పిర్యాదును పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన కలెక్టర్ మరియు తహసీల్దార్ గార్లను మందలించి వాళ్లకు ఉన్న విధులు ఌ భాద్యతల గురించి తెలియపరచాలని నిర్లక్ష్యపు విధులు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

# సీఎన్ఎల్‌యూ--గిగా ఇన్నోవేషన్ ఆధ్వర్యంలో సైబర్ భద్రత పరిశోధన కేంద్రం ప్రారంభం

- సైబర్ భద్రత, డేటా పరిరక్షణ, కృత్రిమ మేధస్సుపై పరిశోధనలకు ప్రాధాన్యం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా చేతుల మీదుగా ప్రారంభం
- జాతీయ స్థాయిలో పరిశోధన, శిక్షణ, విధాన రూపకల్పనకు వేదికగా కేంద్రం



**హైదరాబాద్, జూలై 1 (మీడియా టుడే ప్రతినిధి):** చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ (సీఎన్ఎల్‌యూ), హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంక్యుబేట్ అయిన గిగా ఇన్నోవేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అండ్ డేటా ప్రొటెక్షన్ కంప్లయన్స్ రీసెర్చ్ యూనిట్‌ను మంగళవారం ప్రారంభించారు.భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సీఎన్ఎల్‌యూ ఛాన్సలర్ జస్టిస్ మీనాక్షి మదన్ రాయ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నాని టాగియా, జస్టిస్ రాజేష్ కుమార్ వర్మ, బీహార్ అడ్వకేట్ జనరల్ సత్య దర్శి సంజయ్, సీఎన్ఎల్‌యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఫైజాన్ ముస్తఫా, గిగా ఇన్నోవేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తొగరు అభిషేక్ రెడ్డి, డైరెక్టర్ రావుల రామకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.పీ. సింగ్ తదితరులు పాల్గొన్నారు.సైబర్ భద్రత, డేటా పరిరక్షణ, గోప్యత, కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో పరిశోధనలు, విధానాల రూపకల్పన, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో వేగంగా పెరుగుతున్న సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు బలమైన న్యాయ, సాంకేతిక, పాలనా వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం--2023 అమలు, జాతీయ సైబర్ భద్రతా కార్యక్రమాలు, కృత్రిమ మేధస్సు పాలన, డిజిటల్ పరిపాలనకు సంబంధించిన అంశాలపై కేంద్రం పరిశోధనలు చేపట్టనున్నట్లు తెలిపారు.డేటా పరిరక్షణ, సైబర్ భద్రత, కంప్లయన్స్, గోప్యత, కృత్రిమ మేధస్సు, సైబర్ చట్టాలు, ప్రజా విధానాలపై ప్రత్యేక అధ్యయనాలతో పాటు ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, అంతర్జాతీయ భాగస్వాములతో సంయుక్త పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు, సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.సైబర్ భద్రత, డేటా పరిరక్షణ రంగాల్లో పరిశోధన, విధాన సూచనలు, నైపుణ్యాభివృద్ధికి ఈ కేంద్రం జాతీయ స్థాయిలో కీలక వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,



బాలాపూర్ మండల్, (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 1 న్యూస్, ఈరోజు కర్మన్ ఘాట్ లోని చంద్ర గార్డెన్స్ లో జరిగిన మనీషా మరియు సంపత్ కుమార్ గౌడ్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి గారు మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, వంగేటి కొండల్ రెడ్డి తదితరులు.

# బీఎస్పీ 21వ డివిజన్ అధ్యక్షురాలిగా మింద్రాల అనిత నియామకం

- నాచారంలో ఉప్పల్ నియోజకవర్గ సమీక్ష సమావేశం
- పలువురికి పార్టీ బాధ్యతల అప్పగింత
- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపు



ఉప్పల్, జూలై 01 (మీడియా టుడే ప్రతినిధి): బహుజన్ సమాజ్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం నియోజకవర్గ సమీక్ష సమావేశం నాచారంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రవీందర్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి శీలం అనిత రెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు మల్లెపోగు విజయరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండ అప్పారావు, జిల్లా ఈసీ సభ్యుడు సుక్క దయానంద్, ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గౌడ సుదర్శన్, నియోజకవర్గ అధ్యక్షుడు మింద్రాల నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడు వంపు వెంకటేష్, కోశాధికారి ఎం.డి. ఆసియా బేగం, నియోజకవర్గ కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు రవీందర్ నాయక్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని అన్ని వర్గాల ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బీఎస్పీ 21వ డివిజన్ అధ్యక్షురాలిగా మింద్రాల అనిత నియామక పత్రాన్ని రాష్ట్ర, జిల్లా నాయకులు అందజేశారు. అలాగే డివిజన్ కార్యదర్శిగా నడిమింటి మహేష్, పోలింగ్ బూత్ కార్యదర్శిగా బలేని కుమార్‌తో పాటు మరికొందరికి వివిధ బాధ్యతలు అప్పగించారు.నియామక పత్రం అందుకున్న అనంతరం మింద్రాల అనిత మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. డివిజన్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని తెలిపారు.సమావేశంలో పార్టీ విస్తరణ, సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, రానున్న కార్యక్రమాలపై నాయకులు సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు ఎన్యూమరేషన్ ఫారం అందజేత

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ నంబర్--290లో కార్యక్రమం

ఓట్ల గల్లంతు కాకుండా ప్రజలు వివరాలు సరిచూసుకోవాలని ప్రభాకర్ సూచన

పారదర్శక ఓటరు జాబితా రూపొందించాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి



ఉప్పల్, మే (మీడియా టుడే ప్రతినిధి): భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ నంబర్--290 పరిధిలో ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు బూత్ స్థాయి అధికారి మమత ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా, బూత్ స్థాయి ఏజెంట్--2 తాళ్ల బాలకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో సాంకేతిక కారణాలు, బూత్‌ల మార్పుల వల్ల పలువురు ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోయిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్ల వివరాలను సరిచూడాలని సూచించారు.బూత్ స్థాయి అధికారులు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు తమ వివరాలను పరిశీలించి, ఎన్యూమరేషన్ ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా పూర్తిచేసి అందించాలని కోరారు. ఒకే వ్యక్తికి రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉండటం వంటి అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధే మా సంకల్పం

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జూలై 1 :** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకుని నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. ఆ దిశగా మెదక్ జిల్లాలోని నందిగామ, కర్దాల్‌పల్లి గ్రామాల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద ప్రత్యేక నిధులు మంజూరు చేయించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని ఆయన నివాసంలో ఆయా గ్రామాలకు సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్స్ పత్రాలను సంబంధిత ప్రజాప్రతినిధులకు అందజేశారు. మంజూరైన ఈ నిధులతో గ్రామాల్లో రహదారులు, మౌలిక వసతులు, ప్రజా ఉపయోగకరమైన అభివృద్ధి పనులు వేగవంతమై గ్రామాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందన్నారు. ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి నిరంతరం కొనసాగుతుందన్నారు.

# మర్రికుంట వద్ద గల సాగర్ కెనాల్ పై బిర్జిని నిర్మించాలి

**సిపిఐ డిమాండ్ - పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**




**మీడియా టుడే గరిడేపల్లి జూలై 1:**
నాగార్జునసాగర్ మెయిన్ కెనాల్ పై మర్రికుంట వద్ద ఆనాటి అవసరాలకు తగ్గట్టుగా బ్రిడ్జిని నిర్మించారని ఆ బ్రిడ్జిపై నేడు ప్రయాణించడానికి ప్రయాణికులు ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని వెంటనే ప్రభుత్వం నేటి అవసరాలకు తగ్గట్టుగా పెద్ద బ్రిడ్జిని నిర్మించి ప్రయాణికుల కష్టాలను తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ఈ రోజు సాగర్ కెనాల్ పై గల బ్రిడ్జి వద్ద రాష్ట్ర రోకో నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఇరుకు వంతెన కారణంగా దశాబ్దాల కాలంగా ప్రయాణికులు ప్రయాణించడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఒక వాహనం మాత్రమే వెళ్లే విదంగా ఇరుకు బ్రిడ్జి వున్నదని, ఒక వాహనం వెళ్తే ఎదురుగా మళ్లీ ఒక వాహనం రావడం కుదరదని,చిన్న బండి కూడా వచ్చే పరిస్థితి లేదని ఈ ఇరుకు వంతెన పై ప్రయాణించి అనేకమంది క్షతగాత్రులయ్యారని, ప్రమాదవశాత్తు కొంతమంది మరణించడం కూడా జరిగిందని అయినా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం రాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.అధికారం లోకి వచ్చిన అన్ని ప్రభుత్వాలు పాలకులు కూడా మేము ప్రజల కోసమే పని చేస్తున్నామని చెప్పడం తప్ప ఆచరణలో అదే రుజువు కావడం లేదని ఆయన అన్నారు.గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని,ఈ బ్రిడ్జిని నిర్మించటం వారికి చాలా చిన్న విషయమని, మరియు వారు ప్రస్తుతం నీటిపారుదల శాఖ మంత్రిగా కూడా ఉన్నందున వారి నియోజకవర్గంలోనే ఈ ఇరుకు వంతెన ఉన్నందున ప్రత్యేక చొరవ తీసుకొని వెంటనే కొత్త బ్రిడ్జిని నిర్మించి ఈ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య ఏఐటీయు సీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ త్రిపురం సుధాకర్ రెడ్డి,ఆకుల శ్రీను,అంబటి గోవిందరెడ్డి,పంగా ఈదయ్య, యాట సైదులు, నందిపాటి కరుణాకర్, నందిపాటి చిన్న కాశయ్య,చింతకాయల కొండలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పూర్ణాహుతి

**మీడియా టుడే వలిగొండ జూలై : 01**



యాదాద్రి భువనగిరి జిల్లావలిగొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం - వెంకటాపురం గ్రామం యందు నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు ఉదయం 8.00 గం.లకు హోమం, బలిహరణ 11.00 గం.లకు పూర్ణాహుతి నిర్వహించడమైనదని ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య గ్రేడ్ -- × ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ కార్యక్రమాలలో వలిగొండ మండల తహశీల్దార్ దశరధ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.వెంకటయ్య గ్రేడ్ - × , గ్రామ సర్పంచ్ కర్నేకంటి కళమ్మ యాదయ్య, గ్రామ ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్స్, గ్రామపెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా 30,30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**




మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జులై 01 నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ -- 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదినోత్సవాలు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం**



**నడిగూడెం,జూలై01 (మీడియా టుడే)**-నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో విశ్రాంత ఉద్యోగుల జన్మదినోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రానికి చెందిన . ఎన్ఎస్పి రిటైర్డ్ ఉద్యోగి బాణాల బిక్షం, మేకల లింగయ్య, దున్న విజయమ్మ, రెడ్డిపల్లి మంగమ్మ, దున్న మేడమ్మ, దున్న రాములమ్మ, బూరుగడ్డ శాంతమ్మ, మరియు మండల పరిధిలోని కరివిరాల గ్రామ వాసి రిటైర్డ్ ఉపాధ్యాయులు గట్టు వెంకటేశ్వర శాస్త్రి, ఫ్యామిలీ పెన్షనర్లు కాగిత రామచంద్రపురం వాసి శ్రీమతి బోళ్ళ లక్ష్మమ్మ, చాకిరాలవాసి శ్రీమతి చిత్తలూరి పద్మ,, శ్రీమతి మాచవరం అనసూర్యమ్మ, శ్రీమతి నామమణెమ్మ వారి వారి గృహాలను సందర్శించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలతో సన్మానించి స్వీట్లు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న నడిగూడెం మండల పెన్షనర్లు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి లావూరి బాలాజీ నాయక్, ఆర్థిక కార్యదర్శి ఎండి ఇబ్రహీం, గౌరవాధ్యక్షులు బండారు నాగేశ్వరరావు,అసోసియేట్ అధ్యక్షులు అలుగుబల్లి అప్పారెడ్డి, జిల్లా కౌన్సిలర్ రాంపల్లి వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దున్న అంజయ్య, సంయుక్త కార్యదర్శి వేపూరి రాములు, మహిళా జిల్లా కౌన్సిలర్ పందిటి విజయమ్మ, రిటైర్డ్ విఆర్ఓ దున్న వెంకటేశ్వర్లు, మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన స్థానిక వాసి ఇబ్రమ్ అంజయ్య గారిని సత్కరించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ జూలై 01,న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ లోని నివాసంలో స్థానిక బీడీఎల్ లో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన స్థానిక వాసి ఇబ్రమ్ అంజయ్య గారిని సత్కరించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి గారు మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు బలింగని జంగయ్య, గిరికటి కృష్ణంరాజు గౌడ్, కొప్పుల రాజు, నిరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, తూళ్ల నరహరి గౌడ్, సంరెడ్డి మహిపాల్ రెడ్డి తదితరులు.

# 4.74 కోట్ల విలువైన గంజాయిని నిర్వీర్యం చేసిన జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ

**- న్యాయస్థానం ఆదేశాలతో బూడిద చేసిన అధికారులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, జులై 1 (మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 07 కేసులకు సంబంధించిన 948.478 కిలోల గంజాయిని న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలోని ఎం/ఎస్ ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో పూర్తిగా నిర్వీర్యం చేసినట్లు జిల్లా ఎస్పీ, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు. నిర్వీర్యం చేసిన గంజాయి విలువ సుమారు రూ.4.74 కోట్లు ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా అన్ని భద్రతా ప్రమాణాలను పాటిస్తూ గంజాయిని పూర్తిగా బూడిద చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలను కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని, గంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగంపై నిరంతరం ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు, కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తపస్వి రామ్ రావ్ మహారాజ్ ఆశయాలు యువతకు ఆదర్శం

**తపస్వి రామ్ రావ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి**

**ఔరంగాబాద్ తండాలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**
తపస్వి రామ్ రావ్ మహారాజ్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.బుధవారం హవేలీఘనపూర్ మండలంలోని ఔరంగాబాద్ తండా గేట్ వద్ద శ్రీశ్రీశ్రీ తపస్వి రామ్ రావ్ మహారాజ్, ప్రేమ్ సింగ్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మా దేవేందర్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తపస్వి రామ్ రావ్ మహారాజు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు విశేష కృషి చేశారని కొనియాడారు. సేవాభావం, మానవతా విలువలు, ఆధ్యాత్మికతతో కూడిన ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలు, బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టడంతో పాటు భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని అన్నారు. అనంతరం గిరిజన మహిళలతో కలిసి సంప్రదాయ నృత్యంలో పాల్గొని సందడి చేశారు. ఆమెతో కలిసి గిరిజన మహిళలు, యువత ఉత్సాహంగా నృత్యం చేయగా, భక్తులు, స్థానికులు హర్షధ్వానాలతో అభినందించారు.ఈ కార్యక్రమంలో హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్ జుబెర్,నాయకులు రంజా నాయక్, పూల్ సింగ్, సూర్యం, శ్రీను నాయక్, మోహన్ నాయక్ రంజిత్ తరుణ్, రామచంద్ర రెడ్డి, సాప. సాయిలు, శ్రీహరి, నరేందర్ రెడ్డి,రాజు, యామిరెడ్డి, నరేందర్ నాయక్, గడ్డమీది కృష్ణ గౌడ్, మాయ. మల్లేశం, శ్రీనివాస్,శ్రీకాంత్ రెడ్డి సాయి,గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని తాసిల్దార్లను ఆదేశించిన కలెక్టర్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**
పారదర్శకత రెవిన్యూ పాలనే లక్ష్యంగా జవాబుదారితనంతో వ్యవహరించి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రెవెన్యూ తాసిల్దారులను ఆదేశించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ , నర్సాపూర్ తూప్రాన్ ఆర్డీవోలు అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, రెవిన్యూ పాలనపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డివిజన్లు, మండలాల వారీగా భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని . పట్టాదారు పాస్ పుస్తకాలు, నమోదైన వివరాలు, వారసత్వ హక్కుల నమోదు, సర్వే నంబర్ల వారిగా భూ వివరాల ధృవీకరణ తదితర నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు.భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వ అవసరాలకు, అభివృద్ధి పనులకు సంబంధించిన భూ సేకరణలో నిబంధనలు పాటిస్తూ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.సాదా బైనామా దరఖాస్తులను జాప్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పత్రాలు, ఆధారాలు, గ్రామ పత్రాలు ఆధారంగా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు

# బడికి బంగారు రోజులు

**జగిత్యాలలో విద్యా జైత్ర యాత్ర - ప్రభుత్వ పాఠశాలల వైపు పెరుగుతున్న ఆదరణ..**

**జగిత్యాల విద్యా సంస్కరణల సక్సెస్ స్టోరీ - విద్యాధికారిగా రాము రాకతో మారిన విద్యా దిశా**

**ఉపాధ్యాయుల సర్దుబాటు-బోధనలో నాణ్యత- కాంప్లెక్స్ లెవెల్ విధానంతో ఉత్తమ బోధన**

**బడిబాట పట్టిస్తున్న ప్రత్యేక చర్యలు - జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు**

**పాఠశాలలకు నిధుల కొరత లేదు..!- పదవ తరగతి ఫలితాలలో అద్భుత పురోగతి..**

**పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు..**






**మీడియా టుడే జగిత్యాల జూలై 1**
ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలంటే నిరాసక్తత చూపిన తల్లిదండ్రులు, ఇప్పుడు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, సాంకేతిక బోధన, మెరుగైన విద్యా ఫలితాలు అందుబాటులోకి రావడంతో జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది.డిజిటల్ బోర్డుల ద్వారా బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, విద్యార్థి కేంద్రిత బోధన వంటి చర్యలు ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షణీయంగా మార్చాయి. అయితే ఈ మార్పు ఒక్క రోజులో వచ్చినది కాదు. జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం, జిల్లా విద్యాధికారి రాము నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి సాధించిన విజయగాథ ఇది.

**రాము రాకతో మారిన విద్యా దిశ...**
2024 నవంబర్‌లో జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాము, పదవ తరగతి ఫలితాలపై మాత్రమే కాకుండా ప్రాథమిక స్థాయి నుంచే విద్యా ప్రమాణాల మెరుగుదలపై దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు ఎందుకు నమ్మకం తగ్గిందనే అంశాన్ని లోతుగా అధ్యయనం చేసి, అందుకు తగిన కార్యాచరణను రూపొందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు సమానమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరగా, “వసతుల విషయంలో వెనుకడుగు లేదు... మెరుగైన ఫలితాలు ఇవ్వండి” అంటూ పూర్తి సహకారం అందించారు. అప్పటి నుంచి జిల్లాలో విద్యా సంస్కరణలు వేగంగా అమలవుతున్నాయి.

**ఉపాధ్యాయుల సర్దుబాటు -- బోధనలో నాణ్యత..**
జిల్లాలో 467 ప్రాథమిక పాఠశాలలు, 85 మాధ్యమిక పాఠశాలలు, 218 ఉన్నత పాఠశాలలు (కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌తో కలిపి) ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జి.ఓ.ఎం.ఎస్. నెం.25 ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టి, ప్రతి పాఠశాలలో అవసరమైన బోధనా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

**కాంప్లెక్స్ లెవెల్ విధానంతో ఉత్తమ బోధన...**
ప్రాథమిక స్థాయిలో ఐదు పాఠశాలలను ఒక విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే గుర్తించి సన్మానించడం ద్వారా ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని కల్పిస్తున్నారు. దీని వల్ల ఉపాధ్యాయుల్లో మరింత నిబద్ధత పెరిగి విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి.

**బడిబాట పట్టిస్తున్న ప్రత్యేక చర్యలు...**
పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి బడికి తీసుకురావడానికి సీఆర్పీల ద్వారా అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ సర్వే నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల పిల్లల కోసం వర్క్‌సైట్ స్కూల్స్ ప్రారంభించి వాలంటరీ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.

**రాష్ట్రస్థాయిలో గుర్తింపు**
ప్రభుత్వ పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (గ్రా+×)లో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానంలో నిలవగా, జగిత్యాల జిల్లా 126 పాయింట్లతో రాష్ట్రంలో రెండో స్థానాన్ని దక్కించుకోవడం జిల్లాలో అమలవుతున్న విద్యా సంస్కరణలకు నిదర్శనం.

**పాఠశాలలకు నిధుల కొరత లేదు**
పాఠశాలల్లో చిన్న చిన్న అవసరాల కోసం ప్రభుత్వం స్కూల్ గ్రాంట్లను అందిస్తోంది. వందలోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు సంవత్సరానికి రూ.25 వేలు, వంద మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.50 వేల వరకు గ్రాంట్లు అందజేస్తోంది. దీంతో పాఠశాలలు అవసరమైన సామగ్రిని సులభంగా సమకూర్చుకునే అవకాశం కలిగింది.ఫలితాల్లో అద్భుత పురోగతి..జిల్లా పదవ తరగతి ఫలితాల్లో గణనీయమైన పురోగతి నమోదైంది.2024 - 95.76%తో రాష్ట్రంలో 11వ స్థానం2025 98.20%తో రాష్ట్రంలో 4వ స్థానం2026 -- 98.88%తో మరోసారి 4వ స్థానంఅదేవిధంగా ఈ విద్యా సంవత్సరంలో బాసర ట్రిపుల్ ఐటీలో జిల్లాకు చెందిన 135 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. పురానిపేట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థిని ఓదెల శ్రీ వర్ష ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో స్థానం పొందడం ప్రభుత్వ పాఠశాలల నాణ్యతకు మరో నిదర్శనం.

**పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు..**
ప్రాథమిక పాఠశాలల కోసం ప్రతి 100 పాఠశాలలకు ఒక పర్యవేక్షణ బృందం, ఉన్నత పాఠశాలల కోసం ప్రతి 50 పాఠశాలలకు ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందాల్లో ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు, పీఈటీలు సభ్యులుగా ఉంటూ బోధన నాణ్యతను పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహం..**
విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే గుర్తించి సన్మానించడం ద్వారా ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని కల్పిస్తున్నారు. దీని వల్ల ఉపాధ్యాయుల్లో మరింత నిబద్ధత పెరిగి విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి.

**సమిష్టి కృషే విజయ రహస్యం-కే.రాము, జిల్లా విద్యాధికారి ..**
విద్యా విజయాలన్నీ ఒక్కరి కృషి వల్ల కాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి సహకారంతోనే సాధ్యమయ్యాయని జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించడమే కాకుండా, ప్రతి తల్లిదండ్రి తన బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే స్థాయికి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తున్నాము. సిపిఎం

## కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించండి



నిడమనూరు మండలం-
నల్లగొండ జిల్లా.మీడియా టుడే

కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని,కార్మికులకు రైతులకు వ్యవసాయ కార్మికులకు మోడీ విధానాల వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండేటి శ్రీను,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా నేటి దేశవ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తున్నారని అన్నారు.బుధవారం కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా నిడమనూరు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా,ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యంచేసి, నూతనంగా విబిజి రామ్ జి స్కీమును అమల్లోకి తెస్తుందని, విత్తన బిల్లు, విద్యుత్ సవరణ చట్టాలను తెచ్చి రైతులను, లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులను వలస కార్మికులుగా, మరింత పేదలుగా,మార్చే విధంగా ఉన్నాయి వారన్నారు. మంది బలంతో పార్లమెంటులో మోడీ తెచ్చినటువంటి ఈ చట్టాలను దేశ ప్రజలంతా ముఖ్యంగా పేదలు దళితులు కార్మికులు పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో పేదల,కార్మికుల, రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రజా వ్యతిరేక చట్టాలను విరమించుకుని కార్మికుల ఎన్నో ఏళ్లుగా పోరాడు సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని,ఉపాధి హామీ చట్టాన్ని పాత పద్ధతిలో కొనసాగించి రెండు పూటలా ఫోటో క్యాప్చర్ ను రద్దు చేయాలని ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి 600 రూపాయల కనీస వేతనం అమలు చేయాలని,రైతుల పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తూ మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలని రైతాంగాన్ని కార్మికులను వ్యవసాయ కార్మికులను ఆదుకోవడానికి చట్టాలు తేవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కుంచెం శేఖర్, సిఐటియు నాయకులు కోదండ చరణ్ రాజు,ముత్యాల కేశవులు,రైతు సంఘం నాయకులు ముడి రాజేందర్, జిల్లా అశోక్,మేకల గిరిబాబు, జిల్లా లింగయ్య,గోరెల్ల వెంకన్న, పురాకుల మట్టయ్య,జిల్లా చిన్న నరసయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు

**పత్రాలను పూరించేందుకు బిఎల్ఎలు, వాలంటీర్లు సహకరించాలి**

**విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**



గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జీ నాగరాజు ( జూలై 1 )

అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నుమరేషన్ పత్రాలను పూరించి ఇస్తేనే ఎలక్ట్రోరోల్లో ఓటరుగా నమోదు కాబడతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గద్వాల మండలంలోని తుర్కోనిపల్లి గ్రామం, పోలింగ్ స్టేషన్ 272 పరిధిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) లో భాగంగా మొదట నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పలు ఇండ్లకు వెళ్లి ఓటర్లతో మాట్లాడారు. ఓటర్లు ఎన్నుమరేషన్ పత్రాలను పూరించేందుకు బిఎల్ఎలు, వాలంటీర్లు సహకరించాలని కోరారు. పలువురికి కలెక్టర్ ఎన్నిమరేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనము, రాత, పాఠ్య పుస్తకాల పంపిణీ, తదితర అంశాలపై మాట్లాడారు. పలువురు విద్యార్థులతో బోర్డుపై పాఠ్యాంశాలను రాయించి వారి అభ్యసన సామర్థ్యంను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు పాఠశాలకు వచ్చి బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ఈ పర్యటనలో గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, సూపర్వైజర్ శ్రీనివాసులు, బిఎల్ఓ లక్ష్మి, జిపిఓ ఆనంద్, బీఎల్ఏ లు, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్(చేరికలు) పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మీడియా టుడే
ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 1

ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు కంప్యూటర్ ఆధారిత విద్యను ప్రాధాన్యతగా బోధించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యా కార్యక్రమాలు, పాఠశాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్), ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు, ఏఐ తరగతుల నిర్వహణ, అపార్ ఐడీల నమోదు, కొత్తగా చేరిన విద్యార్థుల యూడైస్ వివరాల నమోదు వంటి అంశాలపై ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్య పెంపునకు తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఏఐ తరగతులను క్రమబద్ధమైన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ప్రతి విద్యార్థి తన సొంత ఐడీ ద్వారా శిక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.అనంతరం శ్రీరంగాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించి వంటశాలను తనిఖీ చేసిన కలెక్టర్ నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. అనంతరం స్టాక్ రూమ్ సందర్శించి మెస్ కమిటీ నిర్వహణ కొనసాగుతుందా లేదా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్లు మెస్ కమిటీ విద్యార్థుల సంతకాల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహారం, వసతుల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, గత విద్యా సంవత్సరంలో సీనియర్స్ సాధించిన 100 శాతం ఉత్తీర్ణతను స్ఫూర్తిగా తీసుకొని, ఈ ఏడాది కూడా విద్యార్థులు 100% ఉత్తీర్ణులు అయ్యేలా లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠ్యపుస్తకాల పంపిణీని పూర్తిచేయడంతో పాటు కంప్యూటర్ తరగతులను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, గ్రామ సర్పంచ్‌తో గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సమస్యలు తదితర అంశాలపై చర్చించి వివరాలు తెలుసుకున్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ చెలిమిల్లలో పాఠశాల తనిఖీపెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అసంపూర్తిగా ఉన్న అదనపు పాఠశాల భవనాన్ని పరిశీలించారు. భవనం వినియోగంలోకి రావడానికి అవసరమైన పనులపై ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇటుక పనులు (బ్రిక్ వర్క్) పూర్తి చేసి భవనాన్ని త్వరగా వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జెడ్పీ సీఈవో యాదయ్య, శ్రీరంగాపూర్ సర్పంచ్ మద్దిలేటి, ఇతర మండల అధికారులు తదితరులు కలెక్టర్ ఉన్నారు.

# రెండు నెలల్లో ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియ పూర్తి కావాలి

**ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రాధాన్యతనిస్తోంది**

**సర్వే, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**సమీక్ష సమావేశంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 1)

ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంను పూర్తిచేసి రైతులకు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ఆ దిశగా అధికారులు రెండు నెలల్లో ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లాలోని నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ప్రైమరీ డిక్లరేషన్ పూర్తయి అవార్డు స్థాయిలో ఉన్న భూముల వివరాలను అడిగారు. అనంతరం వివిధ మండలాల వారీగా ఆయా గ్రామాల పరిధిలో చేయాల్సిన భూ సేకరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రెండు నెలల్లో ప్రాజెక్టుకు అవసరమైన పెండింగ్ భూసేకరణను పూర్తి చేయాలని ఆదేశించినందున అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. భూ సేకరణ పై ప్రతి వారం సమీక్ష సమావేశాలు తప్పకుండా నిర్వహిస్తామని, అధికారులు ఎప్పటికప్పుడు పురోగతి సాధిస్తూ కావాల్సిన భూసేకరణ లక్ష్యాలను సాధ్యమైనంత తొందరగా చేరుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని భూసేకరణ విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రత్యేక టీములుగా ఏర్పడి రోజువారి లక్ష్యాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనిచేయాలన్నారు. భూ సేకరణ వేగవంతం కావడానికి అవసరమైతే అదనపు సర్వేయర్లను నియమిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, సర్వే ఏడి నూకరాజు, ఇరిగేషన్ ఈఈలు సంజీవ్ ప్రసాద్, శ్రీనివాసులు, ఆయా మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొనసాగుతున్న నీటి పారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

## ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 1




సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనుల్ని వేగవంతంగా కొనసాగించాలని, సర్వే పూర్తయిన వాటికి నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ప్రారంభించాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి నీటిపారుదల శాఖ, సర్వే శాఖ, ఎస్డీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి భూసేకరణ పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ ఆర్ కమీషనర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనుల్ని వేగవంతంగా కొనసాగించాలని, సర్వే పూర్తయిన వాటికి నోటిఫికేషన్ జారీ చేసే ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. ఘనపూర్ బ్రాంచ్ కెనాల్, బుద్ధారం లెఫ్ట్ కెనాల్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ (కేఎల్ఐ) డి-1, డి-5, డి-8 కాలువలు తదితర ప్రాంతాల్లో ఇప్పటికే పెగ్ మార్కింగ్, సర్వే పూర్తయిన 269 ఎకరాల భూములకు వెంటనే సబ్ డివిజన్ రిపోర్ట్ (ఎస్ డి ఆర్ ) పూర్తి చేసి రెండు రోజుల్లో సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా, ఎస్ డి ఆర్ పూర్తి అయిన వెంటనే ఆయా భూములకు జులై 10 లోపు ప్రిలిమినరీ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ఇంకా పెగ్ మార్కింగ్ పూర్తి కానీ భూములకు సైతం వెంటనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రక్రియలు నిర్దేశిత సమయం ప్రకారం అమలు చేస్తే భూసేకరణ పనులు వేగవంతమై ప్రాజెక్టుల పురోగతి మరింత మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్, సర్వే శాఖ ఏ డి శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాల్కొండ ఎమ్మెల్యేకు ఊర పండుగ ఆహ్వాన పత్రిక అందజేత

మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 1:



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బాల్కొండ బి.ఆర్.ఎస్. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని బుధవారం వేల్పూర్ లో తమ నివాస భవనంలోని ప్రత్యేక ఛాంబర్ లో భీంగల్ పట్టణ సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఊర పండుగ ఆత్మీయ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం భీంగల్ పట్టణ సర్వసమాజ్ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు పతాని కృష్ణ, ఉపాధ్యక్షుడు తీగల రఘు మీడియాతో మాట్లాడుతూ నవవసంతాల పిమ్మట జూలై 15 ఆదివారం రోజున నిర్వహించనున్న ఊర పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పాల్గొని గ్రామదేవతల ఆశీస్సులు పొందగలరని అన్నారు. ఎమ్మెల్యే సైతం తప్పకుండా పాల్గొంటానని మాట ఇచ్చారని అన్నారు. ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానించిన వారిలో భీంగల్ పట్టణ సర్వ సమాజ్ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు పతాని కృష్ణ, ఉపాధ్యక్షుడు తీగల రఘు, ప్రధాన కార్యదర్శి నిచ్చెమొల్ల రాజేశ్వర్, కోశాధికారి ఎస్పీ. భూమేశ్వర్, సలహా కమిటీ సభ్యులు, భీంగల్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు నీలం రవి, మల్లెల ప్రసాద్, బొదిరె నర్సయ్య, గున్నాల బాలభాగత్, మాజీ కౌన్సిలర్ సతీష్ గౌడ్, బొట్ల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఓటు ప్రతి పౌరునికి నిజాయితీగా ఒకే దేశంలో ఒకే ఓటు ఉండాలి

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )జులై 01 న్యూస్



ప్రతి ఒక్క పౌరునికి ఓటు హక్కు ఎంతో అవసరం ప్రతి ఓటు ప్రతి పౌరునికి నిజాయితీగా ఒకే దేశంలో ఒకే ఓటు ఉండాలి +ుబీజ ప్రశాంతి హిల్స్ 58 డివిజన్ చింతలకుంట కాలనీలోని మరియు బృందావన్ కాలనీలో రెండవ రోజు 212 వ బూత్ ంఅతీ లో భాగంగా రెండవ రోజు ఎన్యుమరేషన్ ఫామ్స్ ప్రతి ఇంటింటికి తిరిగి ఇవ్వడం జరిగింది వారందరినీ ూ×= లో ప్రతి అంశం వివరంగా ఫామ్స్ ఎలా నింపాలి తప్పులను ఎట్లా సవరించాలి అనే విషయాలని స్పష్టంగా వివరించడం జరిగింది లిదీూ భాస్కర్ తో ఇంద్రావత్ రవి నాయక్ దీూ 2

# ఈ రోజు నుండి మంఖల్ డివిజన్-67, బూత్ నెం. 429 (హర్షగూడ) పరిధిలో Special Intensive Revision (SIR) కార్యక్రమం

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జులై 01 న్యూస్,



అందరికీ నమస్కారం ఈ రోజు నుండి మంఖల్ డివిజన్-67, బూత్ నెం. 429 (హర్షగూడ) పరిధిలో Special Intensive Revision (SIR) కార్యక్రమంలో BLA-2గా మా బాధ్యతలను ప్రారంభించాము.ఈ సందర్భంగా మాజీ వార్డు సభ్యులు యస్. రాజు నాయక్ గారు, పెండ్యాల కుమార్ గారు మరియు దీూ బాలమణి మేడం గారితో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాల పరిశీలన, మ్యాపింగ్ ఫార్మ్‌ల పంపిణీ, కొత్త ఓటర్ల నమోదు మరియు అవసరమైన సవరణల కార్యక్రమాన్ని చేపట్టాము.బూత్ నెం. 429 పరిధిలోని ప్రతి కుటుంబం మరియు ప్రతి కార్యకర్త తమ సహకారం అందించాలని మనవి చేస్తున్నాము.

# నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయండి

## వేములపల్లి సంతోష్ కుమార్

మీడియా టుడే న్యూస్,గీసుకొండ,జూలై 01



మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం విజయవంతం చేయాలని ధజస్తంభ ప్రతిష్ట దాత వేములపల్లి సంతోష్ కుమార్ అన్నారు. దేవస్థాన ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ, జిల్లా లో ఉన్న భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ ప్రతిష్టాపన కార్యక్రమాలు సుమారు 14 లక్షల ఖర్చుతో ప్రతిష్టించ బోతున్నామనీ అన్నారు. అర్చకులు శ్రీ రామాచార్యులు మాట్లాడుతూ గురువారం రోజు సాయంత్రం ఐదు గంటలకు పుణ్యాహ వాచకము, రక్షా బంధనము,మృత్యం గ్రహణం అంకురార్పణ తో ప్రారంభమై ఆదివారం రోజున ఉదయం నిత్య విధి,చతుస్థానార్చన, నిత్య హోమం, శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామనుజ జీయర్ స్వామి వారిచే ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ట ధ్వజస్తంభ స్థాపన జరుగుతుందని వివరించారు.అనంతరం మహా అన్న ప్రసాదం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమములో వీరటి లింగారెడ్డి (గ్రామ పెద్దలు), సాయిలీ ప్రభాకర్,సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్,అంకతి నాగేశ్వర రావు,కడారి రాజు, బోనగని రామ్మ

# కీ.శే. గుర్రం కృష్ణారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మీడియా టుడే వలిగొండ జూలై : 01

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరి ధిలో పెద్ద రేపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి తండ్రిగారైన కీర్తిశేషులు గుర్రం కృష్ణారెడ్డి బుధవారం రోజు దశదిన కర్మ కార్యక్రమములో పాల్గొని నివాళు లర్పించిన పలువురు నాయకులు కీ.శే. గుర్రం కృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని వారి చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు సీనియర్ నాయకులు శ్రీనివాసరావు వాకిటి అనంతరెడ్డి గరిషే రవి పలుసం సతీష్ రెడ్ల రేపాక గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి పాశం సత్తిరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు దానయ్య మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త రేకుల ప్రభాకర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి మాద శంకర్ గౌడ్ జంగారెడ్డి తదితర నాయకులు చేసిన కీ.శే. గుర్రం కృష్ణారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

**అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజు వసూలు చేయడం అన్యాయం**

**ABVP గద్వాల్ నగర కార్యదర్శి నరేష్**




గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 1)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)గద్వాల శాఖ ఆధ్వర్యంలో నేడు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజు వసూలు చేయడం అన్యాయమని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాఏబీవీపీ గద్వాల నగర కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేసి పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అడ్మిషన్ సమయంలో పూర్తి ఫీజు చెల్లించాలని కళాశాలలు ఒత్తిడి చేయడం వల్ల అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా పూర్తి ఫీజు వసూలు చేస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు నితిన్,నరేష్,తేజ,సాయి హర్ష,సురేష్, ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిప్పనబోయిన రామకృష్ణ కుటుంబానికి లక్ష్మణ్ బాబు పరామర్శ

**ఆదర్శ నేతకు కన్నీటి వీడ్కోలు**

ములుగు జిల్లా ఏటూరునాగారం జూలై01(మీడియా టుడే)

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన చిన్నబోయినపల్లి గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు, పార్టీ కీలక నాయకులు తిప్పనబోయిన రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ములుగు జిల్లా వ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నిరంతరం ప్రజల కోసం, పార్టీ కోసం తపించే ఒక మంచి మనసున్న ప్రజా నాయకుడిని కోల్పోయామంటూ స్థానికులు కన్నీరుమున్నీరవుతు న్నారు.రామకృష్ణ గారి మరణవార్త తెలిసిన వెంటనే ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రామకృష్ణ మృతదేహాన్ని ఆయన సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం, తీవ్ర దుఃఖంలో ఉన్న రామకృష్ణ కుటుంబ సభ్యులను లక్ష్మణ్ బాబు పరామర్శించారు. వారిని ఓదారుస్తూ, లక్ష్మణ్ బాబు ఆ కుటుంబంలోని ఒక మహిళ తలపై చేయి పెట్టి, పెద్ద దిక్కుగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. రామకృష్ణ గారు చేసిన సేవలను, ఆయన అందరితో ఎంతో ఆప్యాయంగా ఉండే మంచి గుణాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కష్టసమయంలో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటుందని ధైర్యం చెప్పారు.బాధిత కుటుంబానికి న్యాయం జరగాలి: లక్ష్మణ్ బాబుపరామర్శ అనంతరం లక్ష్మణ్ బాబు స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐతో మాట్లాడారు. ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విచ్చలవిడిగా తిరుగుతున్న ఇసుక లారీల వల్ల రహదారులపై నిత్యం ప్రమాదాలుజరుగుతున్నాయని,ఎంతోమంది మాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు.రామకృష్ణ వంటి మంచి వ్యక్తిని కోల్పోవడం పూడ్చలేని లోటని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయన కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించడంతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు

# నిర్ణీత గడువులోపు ఓటరు గణన ప్రక్రియను పూర్తి చేయాలి

**ఓటరు గణన కార్యక్రమంలో రాజకీయ పార్టీలు సహకారం అందించాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, బోర్డే హేమంత్ సహదేవరావు**




ములుగు జిల్లా జూలై01(మీడియా టుడే)

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఎటువంటి సందేహాలకు తావులేకుండా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే పూర్తి కార్యాచరణ ప్రణాళికను అందించిందని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రతి దశను నిర్దేశిత సమయపట్టిక ప్రకారం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఓటరు గణన ఫారాల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని,ఈ కార్యక్రమాన్ని కేవలం బూత్ స్థాయి అధికారులు మాత్రమే ఇంటింటికీ వెళ్లి నిర్వహిస్తారని, రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఫారాల పంపిణీ చేయరాదని స్పష్టం చేశారు. జిల్లాలోని బూత్ స్థాయి అధికారులకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, తిరిగి స్వీకరణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ సక్రమంగా జరుగుతుందా లేదా అని పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై పరస్పర విశ్వాసం పెంపొందించేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.సమావేశాల్లో వచ్చిన సూచనలు, అభ్యంతరాలను నమోదు చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జూన్ 24 వరకు సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ పూర్తయ్యాయని తెలిపారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటరు గణన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను జూలై 24లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఓటర్ల సంఖ్య అధికంగా ఉన్న కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని, అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, సవరణల దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి,ఆర్డీఓ కృష్ణవేణి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కుషేల్ వంశీ, ఎఈఆర్ఓ తహసిల్దార్ విజయ భాస్కర్,ఎన్నికల సిబ్బంది,వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తే దేశ భవిష్యత్తు ఆపరేషన్ ముస్కాన్--12తో సమగ్ర రక్షణ జిల్లా ఎస్పీ

**సునిత రెడ్డి, ఐపీఎస్**

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూన్ 1

బాల కార్మికులను నియమించుకునే యజమానులపై చట్టప్రకారం చర్యలు ఆధునిక దర్ పాన్ యాప్ ద్వారా తప్పిపోయిన చిన్నారుల గుర్తింపు బాలల హక్కులను కాపాడటం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత ఆపరేషన్ ముస్కాన్--12 వాల్ పోస్టర్లను ఆవిష్కరించి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ఒక చిన్నారిని రక్షించడం అంటే ఒక కుటుంబానికి మళ్లీ వెలుగు నింపినట్లే. ప్రతి చిన్నారికి సురక్షితమైన బాల్యం, విద్య, ప్రేమతో కూడిన భవిష్యత్తు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ పేర్కొన్నారు. వనపర్తి, జూలై 1: జూలై 1 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న "ఆపరేషన్ ముస్కాన్--12" కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో పోలీసు శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఆపరేషన్ ముస్కాన్ ప్రత్యేక బృందాలతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి, అనంతరం ఆపరేషన్ ముస్కాన్--12 వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడం, భిక్షాటన చేస్తున్న చిన్నారులను గుర్తించి రక్షించడం, తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల వద్దకు సురక్షితంగా చేర్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, హోటళ్లు, పరిశ్రమలు, వర్క్‌షాప్‌లు, ఇటుక బట్టీలు, ప్రధాన కూడళ్లు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమవుతున్న అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి చిన్నారి రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.బాలలను కార్మికులుగా నియమించుకునే యజమానులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పిపోయిన చిన్నారులను త్వరితగతిన గుర్తించేందుకు పోలీసు శాఖ ఆధునిక ఫేషియల్ రికగ్నిషన్ సమర్థవంతంగా వినియోగిస్తోందని తెలిపారు.ప్రజలు తమ పరిసరాల్లో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు లేదా తప్పిపోయిన పిల్లల




సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సంబంధిత అధికారులకు తెలియజేసి ఆపరేషన్ ముస్కాన్--12విజయవంతానికి భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ, బాలాజీనాయక్,జిల్లా వైద్యాధికారి డా. సాయినాథ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, క్రిష్టయ్య, షీ టీం--భరోసా ఎస్సై అంజద్, ఆపరేషన్ ముస్కాన్ టీం ఎస్సై వెంకటేశ్వర్లు, జిల్లా బాల సంరక్షణ అధికారి రాంబాబు, జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి రవి, సఖి సఖి కోఆర్డినేటర్, కవిత, భరోసా కోఆర్డినేటర్ మమత, భరోసా, సఖి, ఆపరేషన్ ముస్కాన్ స వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఐటీఐ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సుల ప్రవేశాల గడువు జూలై 10 వరకు పొడిగింపు

ములుగు జిల్లా జూలై01(మీడియా టుడే)

ములుగు జిల్లాలోని పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ ఐటీఐ మరియు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏ టీ సి)లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల గడువును పొడిగించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీని జూలై 10, 2026 వరకు పొడిగించినట్లు ములుగు జిల్లా కన్వీనర్ శ్రీ జగన్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి శిక్షణ మరియు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఒకటి మరియు రెండు సంవత్సరాల కాలవ్యవధి గల కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయి.అందుబాటులో ఉన్న కోర్సులు:ఈ విద్యా సంవత్సరంలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, సోలార్ టెక్నీషియన్ (ఎలక్ట్రికల్) వంటి సంప్రదాయ ట్రేడ్లతో పాటు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) లో కొత్తగా ప్రవేశపెట్టిన నూతన కోర్సులలో కూడా ప్రవేశాలు కల్పిస్తున్నారు.దరఖాస్తు విధానం:అర్హులైన విద్యార్థులు జూలై 10, 2026 లోపు www.ititelangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.సంప్రదించాల్సిన నంబర్లుమరిన్ని వివరాల కోసం విద్యార్థులు ఏటూరు నాగారంలోని ప్రభుత్వ ఐటీఐ & అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా కింది ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు:984962103485004657738500 461227

# ఇందిరానగర్ నూతన అధ్యక్షుడిగా అలీమ్ భాయ్‌కు సన్మానం

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ ఆధ్వర్యంలో అభినందనలు**

**- మిగిలిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ**

ఉప్పల్, జూలై 1 (మీడియా టుడే ప్రతినిధి):



ఇందిరానగర్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అలీమ్ భాయ్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్ తమ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ, నూతన అధ్యక్షుడు అలీమ్ భాయ్‌తో కలిసి ఇందిరానగర్‌లో మిగిలి ఉన్న అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, టేకి రాజశేఖర్, పాండు నాయక్, పెంటయ్య, శ్రీనివాస్, అశోక్ తదితర నాయకులు పాల్గొని అలీమ్ భాయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## పిట్లం మండల కేంద్రంలో రహదారి మరమ్మతులు

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 01



మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ చౌక్ నుంచి శివాజీ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రహదారిపై ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అక్కడక్కడ ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రహదారిపై ఏర్పడిన గుంతలను తన సొంత నిధులతో బీటీఎం వేయించి రహదారిని మరమ్మతు చేయించారు. రహదారి మరమ్మతులతో వాహనదారులకు కొంత ఉపశమనం లభించగా, స్థానికులు సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రహదారిపై ప్రయాణించే వారు జాగ్రత్తగా వాహనాలు నడపాలని అధికారులు సూచించారు.

## కంబాపూర్‌లో అంగన్వాడి కేంద్రంలో పోషకాహార పంపిణీ - గ్రామంలో పారిశుద్ధ్య పనులు

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 01



పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామంలో బుధవారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఎత్తు, బరువు కొలతలు నిర్వహించారు. అలాగే బాలింతలకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయ్, అంగన్వాడి టీచర్ సుజాత పాల్గొన్నారు.అదే రోజు గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు పనులు చేపట్టడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు హాస్టల పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

## పిట్లం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 01

పిట్లం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు క్లబ్ సీనియర్ సభ్యులు నారాయణ రెడ్డి తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు నేటి నుంచి తమ బాధ్యతలను స్వీకరిస్తారని పేర్కొన్నారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా (ప్రెసిడెంట్) లయన్ ప్రమోద్ పటేల్, కార్యదర్శిగా (సెక్రెటరీ) మారుతి రెడ్డి, ఖజాంచిగా (ట్రెజరర్) బి. బాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తు, వారి పదవీకాలంలో సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## పిట్లం కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మెగావత్ రవీందర్ కు ఘన సన్మానం

మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 01



పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మెగావత్ రవీందర్‌ను లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్ ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా (ఎల్ హెచ్ పి ఎస్ )ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రవణ్ జాదవ్ మాట్లాడుతూ, రవీందర్‌కు మండల అధ్యక్ష పదవి రావడం సంతోషకరమని, బంజారా సమాజ అభివృద్ధి పట్ల ఆయన చూపిన చొరవకు అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన మెగావత్ రవీందర్ మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, బంజారా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు బంజారా సమాజ అభివృద్ధికి మరింత కృషి చేస్తూ ముందుకు సాగుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, జుక్కల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్ జాదవ్, న్యాలా బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు రమేష్ రాథోడ్, న్యాలా డివిజన్ అధ్యక్షులు రమేష్ రాథోడ్, సర్పంచ్ హలవత్ ఏంసింగ్, దుర్గాదాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన అధికారులు

మీడియా టుడే ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా జూలై 1



ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఆలూర్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశాల మేరకు ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎంపీడీఓ గంగాధర్, ఎంఈఓ నరేందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలను పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న భోజనం తీరు గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, ఆహారం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారం అందేలా అన్ని పాఠశాలల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన సిబ్బంది పాల్గొన్నారు.

# గద్వాల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఘనంగా 'డాక్టర్స్ డే' వేడుకలు

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జులై 1)**



జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా గద్వాల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథులుగా ఆలూరు బిలకంటి రాము నరహరి శ్రీనివాసులు పత్తి రత్నాకర్ లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వైద్యుల సేవలు అమూల్యమైనవని, ప్రాణాలు కాపాడే వైద్యులు ప్రత్యక్ష దైవాలని కొనియాడారు. సమాజ ఆరోగ్య రక్షణలో రాత్రింబగళ్లు శ్రమిస్తూ రోగులకు కొండంత ఆత్మవిశ్వాసాన్ని అందించే వైద్యుల సేవలను గుర్తించి సన్మానించుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు వాసవి క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు పత్తి శ్రీహరి అధ్యక్షులు,నరహరి హనుమంతయ్య ,జోన్ చైర్మన్, కందూరి శరత్ ట్రెజరర్, మేడిశెట్టి మణి కుమార్( మణికుమార్) వైస్ ప్రెసిడెంట్, శ్రీనివాసులు, (వాసు) మేడిశెట్టి, నటరాజ్, శ్రీ గుప్తా గుంతకల్యాణ్, భరత్, వేణు, అశోక్, గార్లపాడు శ్రీధర్, చిలుకూరు వెంకటేష్, బాదం జగదీష్, గద్వాల పట్టణంలోని పలువురు ప్రముఖ పాల్గొనివైద్యులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

# ఇందూర్ జిల్లా లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 1**



నిజామాబాద్ జిల్లాలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలో రవాణా శాఖ అమలు చేస్తున్న రోడ్డు భద్రత మరియు అమలు కార్యక్రమాలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఖనిజాలను అధిక లోడుతో రవాణా చేస్తున్న వాహనాలపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధిక లోడుతో నడిచే వాహనాల వల్ల రహదారులు దెబ్బతినడంతో పాటు రోడ్డు ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారులు, పోలీసు శాఖ మరియు సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని జిల్లాలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి, ఓవర్‌లోడ్ మినరల్ వాహనాలపై నిరంతర తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**



మెదక్ జిల్లా హవెలిఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండా వద్ద శ్రీశ్రీశ్రీ తపస్వి రామ్ రావ్ మహారాజు గారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి .మండల నాయకులు యామిరెడ్డి. సాప సాయిలు. రాజిరెడ్డి .శ్రీను నాయక్. రంజిత్. బయన్న.సర్పంచులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం పట్టా సర్టిఫికెట్ల అసలు ప్రతులు సమర్పించాలి

## గద్వాల తాసిల్దార్ హరికృష్ణ

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 1)**

గద్వాల మండలం, గద్వాల గ్రామ శివారు సర్వే నంబర్లు 968, 969, 979, 980, 983, 984, 985లలో 2013 సంవత్సరంలో ప్రభుత్వంచే 80 చదరపు గజాల ఇంటి స్థల పట్టాలు పొందిన లబ్ధిదారుల అసలు పట్టా సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు గద్వాల తహసీల్దార్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఈ పట్టా స్థలాల్లో ప్రస్తుతం రెండు పడక గదుల ఇండ్లు, నర్సింగ్ కళాశాల, ఇతర ప్రభుత్వ భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. దాంతో అక్కడ పట్టాలు పొందిన సుమారు 560 మంది తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించాలని గతంలోనే న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. న్యాయస్థానం తీర్పును అనుసరించి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు సంబంధిత లబ్ధిదారుల పట్టాల పరిశీలనకు, ఇతర ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రతి లబ్ధిదారునికి పోస్ట్ ద్వారా వ్యక్తిగత నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. నోటీసు అందుకున్న వారు ఏడు రోజులలోపు తమకు జారీ చేసిన అసలు ఇంటి స్థల పట్టా సర్టిఫికేట్ తో పాటు సంబంధిత ఇతర పత్రాలను గద్వాల తహసీల్దార్ కార్యాలయంకు తీసుకొని రావాలని ఆయన పేర్కొన్నారు

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో భోజనం చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**జూలై 01, 2026-నిర్మల్ మీడియా టుడే రిపోర్టర్ విలాస్**

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లో గల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఆహారం బాగుందని సిబ్బందికి ప్రశంసలు తెలియజేశారు. ప్రజలకు అధికారులకు సిబ్బందికి ప్రతిరోజు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం యుపిఐ ద్వారా కలెక్టర్ డబ్బులు చెల్లించారు. కలెక్టర్ తో పాటుగా అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లో భోజనం చేశారు.

# మేడ్చల్ మల్కాజిగిరి డిపిఆర్ఓ వేధింపులు

## కక్ష సాధింపు చర్యలపై ఐ అండ్ పిఆర్ కమిషనర్ కు ఫిర్యాదు



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: జూలై 01**

మేడ్చల్ మల్కాజిగిరి డిపిఆర్ఓ స్వర్ణలత విలేకరుల పట్ల కక్ష సాధింపు చర్యలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం జిల్లాకు చెందిన పలువురు జర్నలిస్టులు సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ ముకుంద రెడ్డి, జాయింట్ డైరెక్టర్ జగన్ లకు ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కమిటీ విషయంలో, అక్రిడిటేషన్ల జారీ విషయంలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కమిటీ నియామకంలో ఒక సామాజిక వర్గానికి, ఒక యూనియన్ కు అధిక ప్రాధాన్యతనిస్తూ కమిటీని నియమించారని వివరించారు. కమిటీ నియామకంపై అనేక దినపత్రికలలో వార్తా కథనాలు ప్రచురితమయ్యాయని వారు తెలిపారు. ఈ విషయంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో విలేకరులపై కక్ష సాధింపు చర్యలతో పాటు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. లేనిపోని నిబంధనల పేరుతో జర్నలిస్టులను కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని, ప్రభుత్వ ఉత్తర్వులు 252 ప్రకారమే "అర్హత ఉన్న పత్రికలు మాత్రమే వారి ప్రతినిధులను అక్రిడిటేషన్ల కోసం దరఖాస్తు చేయించారని వారు అన్నారు. ఇలాంటి వారికి సైతం అక్రిడిటేషన్ల ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇప్పటికే మంజూరైన అక్రిడిటేషలను సైతం ఇవ్వకపోవడం విచారకరమన్నారు. బస్సు పాసులను సైతం అప్రూవ్ చేయకుండా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని వారు వివరించారు. కనీస పరిజ్ఞానం లేకుండా పత్రికలకు ప్రకటనలు జారీ చేయడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తన లోపాలను ఎత్తి చూపిన వారిపై ద్వేషం పెంచుకొని కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని వారు వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు సమీపంలోని అతిపెద్ద జిల్లాకు సమర్థులైన డిపిఆర్ఓ ను నియమిస్తే ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మరింత ప్రచారం లభించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాలపై విచారణ జరిపి డిపిఆర్ఓ పై తగిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మెరుగు చంద్రమోహన్, బెలిదే అశోక్ గుప్తా, ముత్యం ముఖేష్ గౌడ్, వాసు కుమార్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

**రిమాండ్ కు తరలింపు - 32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు రికవరీ**

**-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన టౌన్ ఏసీపీ రమణమూర్తి, సీసీఎస్ ఏసీపీ సర్వర్**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి**

గత కొన్ని నెలలుగా రాత్రి పూట తాళం వేసిన ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. మంగళవారం సాయంత్రం నగరంలోని కిన్నెర హోటల్ ఎదురుగా వున్న పెట్రోల్ బంక్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న ఖమ్మం టూ టౌన్, సిసిఎస్ పోలీసులకు అనుమానస్పదంగా కనిపించిన ఆత్కూరు గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా సెంట్రింగ్ వర్కర్ అయిన నిందితుడు కంబంపాటి ఏసోబు ఏ కందుల సురేష్ రెడ్డి, 45సం ను అదుపులోకి తీసుకొని విచారించగా గత కొంతకాలంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్టాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళల్లో దొంగత ˇనాలు చేసి, పలుసార్లు జైలు శిక్షలు అనుభవించాడని ,ఇతనిపై గతంలో 22 దొంగతనాల కేసులలో నిందితుడు గా ఉన్నట్లు తెలిపారు.నిందితుడు నుండి 32 లక్షల విలువ చేసే 32 తులాల బంగారు ఆభరణాలు, 40 వేల రూపాయల విలువ చేసే వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. గత సంవత్సరం నుండి వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలో చేసిన దొంగతనాల వివరాల ప్రకారం...1) ఖమ్మం 2వ టౌన్-4 2)ఖానాపురం హవేలీ -3 3) వేంసూరు-1,4)



ఎవీ బంజర -1, 5)చిల్లకల్లు -1, 6)తిరువూరు -1 లో దొంగతనాలు చేసాడని ఏసీపీ తెలిపారు.సమావేశంలో ఇన్స్పెక్టర్లు, కరుణాకర్, బాలకృష్ణ, భానుప్రకాష్, ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

# రైతులు, అధికారుల సమన్వయంతో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు

**ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే 1,18,000 మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు**

**జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ- రైతుల అకౌంట్లలో రూ.1004.13 కోట్ల రూపాయలు జమ**

**1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ - జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**

బుధవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్, అదనపు ఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, వ్యవసాయ ,సివిల్ సప్లై గ్రామీణ అభివృద్ధి ,పోలీసు శాఖల తో ధాన్యం కొనుగోలు విజయవంతం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..రైతులు, అధికారుల సమన్వయంతో విజయవంతంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు. హమాలీ, రవాణా ,రైస్ మిల్లుల్లో ధాన్యం నిలువ చేయడానికి స్థలం లేకపోడడం, అకాల వర్షాలు,లోడింగ్, అన్లోడింగ్ లాంటి సమస్యలను అధిగమించి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామని, యాసంగి ధాన్యం కొనుగోళ్ల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వానాకాలం సీజన్ ధాన్యం సేకరణకు పకడ్బందీగా ప్రణాళికలు చేయాలన్నారు.ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే లక్ష మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు పండించారని,జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు.రైతుల అకౌంట్లలో రూ. 1004.13 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు.1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసి అధికారులు జిల్లా యంత్రాంగం,గతంలో ఎన్నడూలేని విధంగా విస్తృతంగా రైతులకు సేవలు అందించారన్నారు. ఏప్రిల్ 10న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 29వ తేదికి పూర్తి చేశామన్నారు.జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ -305, ఐకేపీ-185, డీసీఎంఎస్- 43 కేంద్రాల్లో కొనుగోలు జరిపామన్నారు.ఇప్పటి వరకు ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో రూ.1004.13 కోట్లు జమ చేశామన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు లో అధిక సమస్యలని అధిగమించి పూర్తి చేశామన్నారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ చొరవ, సమీక్షలు, క్షేత్ర పర్యటనలు, సమీక్షలతో 100 శాతం ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేశామన్నారు.జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ..ధాన్యం సేకరణలో పోలీస్ యంత్రాంగం చాలా బాగా పని చేసిందని, రైతులు చాలా బాగా సహకరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, నర్సాపూర్, తూప్రాన్ ఆర్డీవోలు, రామ కృష్ణ,బావయ్య,జిల్లా సివిల్ సప్లై అధికారులు నిత్యానంద, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ మరియు జగదీష్ డిఎం సివిల్ సప్లై , వ్యవసాయ అధికారి దేవకుమార్,రవాణా శాఖ అధికారి అశోక్ చక్రవర్తి, డి, ఎస్పీ లు , సిఐ లు, తహశీల్దార్లు, ఎస్ ఐ లు ,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**మంత్రి వివేక్ వెంకటస్వామి - అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా తొలగకూడదు: కాట శ్రీనివాస్ గౌడ్**

**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టుడే, జులై 1 :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఏ లు) క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రామచంద్రాపురంలోని బాలాజీ గార్డెన్స్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ ఏ లకు ఫారం--6, ఫారం--7, ఫారం--8 దరఖాస్తుల వినియోగం, 2002 ఓటర్ల డేటా మ్యాపింగ్, ఓటర్ల జాబితా సవరణలో అనుసరించాల్సిన ఎన్నికల సంఘం మార్గదర్శకాలపై మంత్రి వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా, ఎలాంటి లోపాలు తలెత్తకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సర్ ప్రక్రియలో బి ఎల్ ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా, ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సదస్సులో పార్లమెంట్ కోఆర్డినేటర్ వెన్నెల, డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పటాన్‌చెరు వ్యవసాయ




మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ పుష్ప నాగేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఏ లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ పంటల సాగు వైపు దృష్టి పెట్టాలి: నిర్మల్ కలెక్టర్



**నిర్మల్ జూలై 01,2026 మామడ మండలం మీడియా టుడే)**

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం మామడ మండలం పరిమండల్ గ్రామంలో విస్తృత ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..రైతులు ఆయిల్ పామ్ పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు గబ్బర్ సింగ్ చౌహాన్, బిక్కు నాయక్ చౌహాన్ లకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటల ద్వారా రైతులు అధిక లాభాలు పొందగలుగుతారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్ పామ్ పంటలకు మంచి డిమాండ్ ఉందని, రైతులు పండించిన పంటలకు అధికారులు మార్కెట్ కల్పిస్తారని తెలిపారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పంటను సాగు చేసి పంటను అమ్ముతున్న రైతులతో మాట్లాడారు. ఆయిల్ పామ్ పంటలకు మంచి లాభాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. పంటను అమ్ముకునేందుకు అధికారులు మార్కెటింగ్ అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మరింత మంది రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేందుకు ముందుకు రావాలని అన్నారు.ఇతర పంటలతో పోల్చుకుంటే ఆయిల్ పామ్ పంటల సాగుకు నీరు కూడా తక్కువ అవసరం అవుతుంది అన్నారు. అంతర పంటగా ఇతర పంటలు సాగు చేసుకోవచ్చునన్నారు. అవసరానికి మించి ఎరువులను వాడరాదని పేర్కొన్నారు. నానో యూరియా వాడకం వైపు అడుగులు వేయాలన్నారు. అధికారులు రైతులను ఆ విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న స్థానిక రైతు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన ఇతర రైతుల నుంచి స్ఫూర్తిని పొంది, అధికారుల ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చామని తెలిపారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమణ, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**

రామాయంపేట మండల కేంద్రంలో రైతులు శీలం బాల్ రెడ్డి , శీలం వెంకట్ పొలంలో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ రామాయంపేట, నిజాంపేట్ వ్యవసాయ అధికారరులు, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ , ప్రతినిధిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు , తదితరులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమాన్నీ ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులందరూ డిమాండ్ ఉన్న పంటలపై మొగ్గు చూపాలని, అందులో ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేనివిధంగా చట్టం ద్వారా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకం ఉందన్నారు.ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు చేపట్టు రైతులకు మొక్కలపై రాయితితో పాటు నాలుగు సంవత్సరములు తోట నిర్వహణ , అంతర పంటల సాగు కొరకు రాయితీ సొమ్మును రైతుల ఖాతాకు జమ చేయబడునన్నారు.ఒక రైతుకు గరిష్టంగా 12.50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాల పై రాయితీ సదుపాయం కల్పించబడునని,ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 10-12 టన్నుల దిగుబడి వచ్చుఅన్నారు.ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 23,852 /-. ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 2,38,520/- ఆదాయం వచ్చు అని ,ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 2,00,000/- పొందవచ్చు. అని తెలిపారు.రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 ఎఎ లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమ నిబందనల ప్రకారం 14 రోజులలోపు రైతు ఖతాకు డబ్బు జమ చేయబడుతుందనీ తెలిపారు.వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దీని వలన రెట్టింపు ఆదాయం పొందవచ్చని, ఒక ఎకరా వరి వేసే నీళ్ళతో 5 ఎకరాల ఆయిల్ పంట పండించవచ్చని, పైగా ఆయిల్ పామ్ పంట దేశంలో ఎ పంటకి లేని విధంగా చట్టం ద్వారా, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా సంబధిత కంపెనీ కొనుగోలు చేస్తారని దొంగల, కోతుల బెడద లేని పంట కాబట్టి రైతులందరూ ముందుకు వచ్చి ఆయిల్ పంట సాగు చేపట్టాలని కోరారు.మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరాఫరా చేయుటకు వీ/ం. లివ్ పామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపనీ వారు చెల్మెడ గ్రామం నిజాంపేట్ మండలంలో 40 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగిదన్నారు. 9ఇ9 మీటర్ల దూరంలో త్రికోణ ఆకార పద్ధతి లో మొక్కలు నాటుకోవడం వలన ఒక్క ఎకరానికి 57 మొక్కలు వచ్చునని,అంతేకాకుండా మొదటి నాలుగు సంవత్సరాలు పంట రాని దశలో అంతర పంటల ద్వారా కూడా ఆదాయం పొందవచ్చు. ఆయిల్ పామ్ పెట్టిన 5 సంవత్సరాల తర్వాత చాక్లెట్ తయారు చేసే పంట ఐన కోకో పంటను కానీ, వక్క పంటను కానీ నీడని తట్టుకొని పెరిగే పంటల సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చు అని అన్నారు.మెదక్ జిల్లాలో 2023-24 నుండి ఇప్పటి వరకు 1857 ఎకరాల సాగు చేయగా ఈ సంవత్సరం అనగా 2026-27 సంవత్సరానికి మెదక్ జిల్లాకు 2500 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటల సాగు చేయుటకు ప్రణాళికా చేసుకోవడం జరిగినదన్నారు. ఇప్పటివరకు 533 ఎకరాలకి రైతులు సిద్ధం చేసుకోగా, అందులోనుండి 152 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు పెట్టడం జరిగిందనీ తెలిపారు.

## భూపాలపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలో ఉచిత ఎమ్మారై సేవలు ప్రారంభం

**పేద ప్రజల ముంగిట్లోకి అత్యాధునిక వైద్య సేవలు"- శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై1:**

పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనేలక్ష్యంతో భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఎమ్మారై యంత్రాన్ని బుధవారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంయుక్తంగా ప్రారంభించారు. కంప్యూటర్ స్విచ్ ఆన్ చేసి యంత్రాన్ని ప్రారంభించిన అనంతరం యంత్రం పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, మారుమూల జిల్లాగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో అత్యాధునిక ఎమ్మారై సేవలు ప్రారంభం కావడం ఎంతో సంతోషకరమన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో లభించే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.గత ఏడాది ఆస్పత్రిలో రోగుల అవసరాల కోసం వెంటిలేటర్లు,సీటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు.ఆస్పత్రిని 100 పడకల నుంచి 300 పడకలకు అప్‌గ్రేడ్ చేయడంతో పాటు రూ.14 కోట్ల వ్యయంతో నాలుగో అంతస్తు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.త్వరలోనే గుండె సంబంధిత చికిత్సల కోసం క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తరహాలో ఇతర బ్యాంకులు కూడా తమ సిఎస్ఆర్ నిధులతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.భూపాలపల్లి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలు, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలు కూడా ఈ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎమ్మారై స్కాన్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు,"డాక్టర్స్ ఫర్ యూ" సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంజీఎం ఆసుపత్రి తర్వాత ప్రభుత్వ రంగంలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేసిన ఆసుపత్రిగా భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిలవడం గర్వకారణమన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఎమ్మారై సేవల నిర్వహణ కోసం ఇద్దరు నిపుణులైన ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో రోగులను హైదరాబాద్, హనుమకొండకు తరలించాల్సి వచ్చేదని, ఇకపైభూపాలపల్లిలోనే ఉచిత ఎమ్మారై పరీక్షలు అందుబాటులో ఉండడంతో ప్రజలకు సమయం,ఖర్చు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూపాలపల్లి జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రాల ప్రజలు కూడా ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు.ఆస్పత్రికి ఎమ్మారై యంత్రాన్ని అందించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, హెచ్ డీ ఎఫ్ సి క్లస్టర్ హెడ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి ప్రభుత్వ ఆసు పత్రిలో ఉచిత ఎమ్మారై సేవలు ప్రారంభం

పేద ప్రజల ముంగిట్లోకి అత్యాధునిక వైద్య సేవలు"

శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై1:

పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను పూర్తిగా ఉచితంగా అందించాలనేలక్ష్యంతోభూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఎమ్మారై యంత్రాన్ని బుధవారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంయుక్తంగా ప్రారంభించారు. కంప్యూటర్ స్విచ్ ఆన్ చేసి యంత్రాన్ని ప్రారంభించిన అనంతరం యంత్రం పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,మారుమూల జిల్లాగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో అత్యాధునిక ఎమ్మారై సేవలు ప్రారంభం కావడం ఎంతో సంతోషకరమన్నారు.తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లో లభించే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.గత ఏడాది ఆస్పత్రిలో రోగుల అవసరాల కోసం వెంటిలేటర్లు,సీటీ స్కాన్ యంత్రాన్ని ప్రారంభించినట్లు గుర్తు చేశారు.ఆస్పత్రిని 100 పడకల నుంచి 300 పడకలకు అప్‌గ్రేడ్ చేయడంతో పాటు రూ.14 కోట్ల వ్యయంతో నాలుగో అంతస్తు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.త్వరలోనే గుండె సంబంధిత చికిత్సల కోసం క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తరహాలో ఇతర బ్యాంకులు కూడా తమ సిఎస్ఆర్ నిధులతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.భూపాలపల్లి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాలు, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలు కూడా ఈ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందుతున్నారని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎమ్మారై స్కాన్ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు,"డాక్టర్స్ ఫర్ యూ" సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంజీఎం ఆసుపత్రి తర్వాత ప్రభుత్వ రంగంలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేసిన ఆసుపత్రిగా భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిలవడం గర్వకారణమన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఎమ్మారై సేవల నిర్వహణ కోసం ఇద్దరు నిపుణులైన ఆపరేటర్లను నియమించినట్లు తెలిపారు.ఇప్పటి వరకు రోడ్డు ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో రోగులను హైదరాబాద్, హనుమకొండకు తరలించాల్సి వచ్చేదని,ఇకపైభూపాలపల్లిలోనే ఉచిత ఎమ్మారై పరీక్షలు అందుబాటులో ఉండడంతో ప్రజలకు సమయం,ఖర్చు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే భూపాలపల్లి జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రాల ప్రజలు కూడా ఈ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు.ఆస్పత్రికి ఎమ్మారై యంత్రాన్ని అందించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ప్రతినిధులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, హెచ్ డీ ఎఫ్ సి క్లస్టర్ హెడ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడిగా దండిగా శంకర్ యాదవ్



**జగిత్యాల రూరల్ మీడియా టుడే- జూలై 1**

జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామంలోని శ్రీకృష్ణ యాదవ సంఘ భవనంలో బుధవారం సంఘ సభ్యుల ప్రాథమిక సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించారు.ఈ సమావేశానికి గ్రామ పరిధిలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు,యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో ముఖ్యంగా సంఘం బలోపేతం, భవిష్యత్తులో చేపట్టబోయే సామాజిక,సంక్షేమ కార్యక్రమాలు,సంఘ భవన అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సభ్యులు సుదీర్ఘంగా చర్చించి, పలు నిర్ణయాలు తీసుకున్నారు.అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘం నూతన అధ్యక్షుడిగా దండిగ శంకర్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా దండిగ తిరుపతి యాదవ్,సెక్రటరీగా పరమాల కొమురెల్లి యాదవ్‌లను ఎన్నుకున్నారు.అలాగే కమిటీ సభ్యులుగా పరమాల లచ్చయ్య యాదవ్,కొండవీని మల్లయ్య యాదవ్,కాసాడి కొమురెల్లి యాదవ్‌లు నియమితులయ్యారు.ఈ నూతన కమిటీ రాబోయే కాలంలో సంఘం తరఫున బాధ్యతలు నిర్వహించనుంది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దండిగ శంకర్ యాదవ్ మాట్లాడుతూ,సామాజిక వర్గ పెద్దలు, సభ్యులందరూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.అందరినీ కలుపుకుంటూ,పరస్పర సహకారంతో సంఘం యొక్క సర్వతోముఖా భివృద్ధికి,యాదవ సోదరుల ఐక్యతకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ముఖ్యంగా యువత విద్యా,ఉపాధి రంగాల్లో రాణించేలా సంఘం తరఫున తగిన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు పరుమాల రాజన్న యాదవ్, సంఘ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శాలువాలు కప్పి,పూల మాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీని కొనసాగించాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**



**మోతె జూలై 01 మీడియా టుడే ప్రతినిధి కృష్ణ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టాన్ని కొనసాగించి, వి బి జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులుకేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, తెలంగాణ రైతు సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలోవి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా మోతె ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు వారి ఆత్మగౌరవాన్ని పెంచేటువంటి చట్టంగా ఉందని యాంత్రికరణ వచ్చిన తర్వాత యంత్రాల పని పెరిగి వ్యవసాయ రంగంలో కూలీల పనులు తగ్గించిన తర్వాత గ్రామాల నుండి పట్టణ ప్రాంతాలకు వలసలు పెరిగాయని అందుకోసం 2005లో వామపక్షాల మద్దతుతో ఆనాటి యూపీఏ ప్రభుత్వానికి 62 మంది వామపక్షాల ఎంపీల మద్దతుతో ఏర్పడ్డ అటువంటి యూపీఏ ప్రభుత్వం కమ్యూనిస్టులు పెట్టిన షరతులలో ఉపాధి హామీ పోడు భూములకు పట్టాలు ఇలాంటి ముఖ్యమైన డిమాండ్లతో మద్దతు ఇచ్చి చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు.కానీ కేంద్రంలోని ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని బలపరిచే విధంగా వారి చర్యలు ఉండటం లేదని ఆ చట్టాన్ని బలహీనపరిచి గ్రామాల్లో కూలీలకు ఉపాధి పనులు కూడా చేసుకునే వీలు లేకుండా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. అధికార యంత్రాంగం ఉపాధి హామీ చట్టం పట్ల దాని అమలుపట్ల ఎక్కడా చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదని అన్నారు.బీజేపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని రోజురోజు నీరు కారుస్తూ బలహీనపరుస్తూ గతంలో లక్షల కోట్లల్లో ఆ పనులకు నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వేల కోట్లల్లో మాత్రమే నిధులు కేటాయిస్తూ ఆ నిధులను కూడా సరైన పద్ధతిలో ఖర్చు చేయకపోవడం కూలీలకు సరైన పని కల్పించకపోవడం లేదన్నారు. దినసరి వేతనాలు పెంచినా కూడా అవి అమలు కాకపోవడం ఇవన్నీ చూస్తే ఈ ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎత్తివేసే దిశగా అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. ఉపాధి హామీ చట్టంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూలీలకు తమ వాటాలుగా బడ్జెట్లో కేటాయించారని, ప్రస్తుతం బిజెపి తీసుకు వచ్చిన విబిజి రాంజీ కొత్త చట్టంలో 60 శాతం కేంద్రం భరించి రాష్ట్రాలపై 40 శాతం భారం మోపి కేంద్రం పూర్తిగా ఉపాధి హామీ నుండి తప్పించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేయడం కోసమే వీ బిజీ రాంజీ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. పాత చట్టంలోని కూలీలకు ఉండవలసిన అనేక ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా కొత్త చట్టానికి రూపకల్పన చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీలను కనీసం మనుషులుగా కూడా చూడటం లేదని, ప్రదేశాల్లో అనేక ఆంక్షలతో కూడినటువంటి వారి కనుబొమ్మలను ముఖగవళికలను గుర్తిస్తే తప్ప వారు చేసిన పనికి ఫలితం లేకుండా పోయేటువంటిపద్ధతిని తీసుకువచ్చి కూలీలను ఈ ప్రభుత్వం అవమానిస్తుందని ఆయన అన్నారు. గత చట్టంలో 90% కేంద్రం 10 శాతం రాష్ట్రం ఇచ్చేదని ఈ చట్టంలో రాష్ట్రం 40% ఇవ్వాలని ఆంక్షలు పెట్టిఅది కూడా రాష్ట్రాలు ఖర్చు చేయకుంటే డబ్బులు ఇవ్వడం కుదరదు అంటూ కేంద్ర ప్రభుత్వం కూలీలకు మొండి చేయి చూపుతుందని అందులో భాగంగానే కూలీలకు వేతనాలు రాకపోవడం సరైన సమయంలో వేతనాలు పడకపోవడం ఇవన్నీ కూడా అనేక అంశాలు దాగి ఉన్నాయని అన్నారు. విబిజి రాంచి చట్టాన్ని మేము అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆచరణలో అది సాధ్యం కావడం లేదని ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వానికి కూలీల పట్ల వారి జీవన విధానం పట్ల కేంద్రంలోని బిజెపికి ఉన్నటువంటి విధానాలే రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నాయని, అందుకోసం కూలీలందరూ ఒకదాటిపైకి వచ్చి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్రంలో వలసలు పెరిగిపోతున్నాయని మన జిల్లా నుండి కూడా వేలాది సంఖ్యలో పేదలు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు వలసలు వెళుతున్నారని అందుకని పేదల సంక్షేమాన్ని విస్మరిస్తున్నటువంటి ప్రభుత్వాలు వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అనేక తప్పుడు పద్ధతుల్లో పరిపాలన కొనసాగిస్తూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అందుకని రాష్ట్రంలోని దేశంలోని ప్రభుత్వాలు ఉన్నత వర్గా లకు అండదండలిస్తూ పేదవారిని పీడిస్తూ వారి సమస్యలను గాలికి వదిలేస్తున్నారని అందుకనే ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని పేద ప్రజలు తిరగబడి నిలబెట్టుకోవాలని అందుకోసం వి బి జి రామ్ జి పథకం రద్దయి వరకు పేద ప్రజలు పోరాటాలను ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీ ఓ సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు జంపాల స్వరాజ్యం, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీను, రైతుసంగం మండల కార్యదర్శి నాగం మల్లయ్య, నాయకులు కక్కిరేణి సత్యనారాయణ, బూడిద లింగయ్య, మేకల ఉపేందర్, చెరుకు శ్రీను, సోమ గాని మల్లయ్య, బట్టిపల్లి చంద్రయ్య, బోడ పట్ల హుస్సేన్, శంకర్, సతీష్, గురజాల గంగాధర్, నావిలే వెంకన్న పాల్గొన్నారు.

## బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

**జూలై 1 నుంచి 31 వరకు 'ఆపరేషన్ ముస్కాన్**

**పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులతో పాటు బైండ్ ఓవర్ చర్యలు**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**

మెదక్ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు అధికారులు, ఆపరేషన్ ముస్కాన్- బృంద సభ్యులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు.జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్--శ××ను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో తప్పిపోయిన బాలలు, అక్రమ రవాణాకు గురయ్యే ప్రమాదంలో ఉన్న చిన్నారులు, బాల కార్మికులు, డ్రాప్‌అవుట్ పిల్లలు, వివిధ రకాల వేధింపులకు గురవుతున్న చిన్నారులను గుర్తించి రక్షించి, సంబంధిత శాఖల సహకారంతో పునరావాసం కల్పించనున్నట్లు తెలిపారు.బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెస్క్యూ చేసిన బాలలను పనిలో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేయాలని, గతంలో బాల కార్మిక చట్టాల కింద కేసులు నమోదైన వ్యక్తులు మళ్లీ అదే నేరానికి పాల్పడితే కేసులతో పాటు బైండ్ ఓవర్ చర్యలు కూడా చేపట్టాలని ఆదేశించారు.బాల కార్మికులను గుర్తించినప్పుడు తప్పనిసరిగా ఆధారాలు సేకరించాలని, డ్రాప్‌అవుట్ పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ ముస్కాన్--శ×× బృందాలు బాలల న్యాయ చట్టాల ప్రకారం తదుపరి చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్ తదితరులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు ఉప్పాలయ్య, ఆరోగ్య, రెవెన్యూ శాఖల అధికారులు, ఎల్‌సీపీఓలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా ఎస్‌హెచ్‌వోలు, సీఐలు, ఆపరేషన్ ముస్కాన్ బృంద సభ్యులు పాల్గొన్నారు

## బూత్ లెవెల్ ఏజెంట్ ఓటర్లకు

# ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ

బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ )
జూలై 01 న్యూస్




అల్మాస్ గూడ గ్రామ పరిధి బూత్ నంబర్ లు 263,265 ల లో (బడంగ్ పేట్ సర్కిల్)లా×= ప్రక్రియ లో భాగంగా ఈ రోజు సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి బూత్ లెవెల్ ఏజెంట్ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న సందర్భంగా మేము ఓటర్లకి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని దీూా లకి సహకరించాలని ఓటర్లు తీసుకున్న ఫారాలు వెంటనే సంబంధిత ఆదారాలతో ఫారాలు నింపాలి అని ఏమైనా సందేహాలు ఉంటే మా కాంగ్రెస్ పార్టీ కి చెందిన దీూా లు అందుబాటులో ఉంటారు వారిని గానీ స్థానికంగా ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకుల ను సంప్రదించవచ్చు అని ఓటర్లకు తెలియ చేయటం జరిగింది. అయితే బీఎల్ఓ లు అప్రమత్తంగా ఉంటూ అసలైన ఓటర్లను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలి అని కోరుతూ బోగస్ ఓటర్లను మాత్రం తొలగించాలని సంబంధిత అధికారులకు తెలియచేయటం జరిగింది. ఈ నాటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి తో న్యూ మధురా పురి కాలనీ అధ్యక్షుడు పి నవీన్ రెడ్డి,లడ్డు తో పాటు కాంగ్రెస్ పార్టీ తరపున దీూా వంశీ తదితరులు పాల్గొన్నారు.నవారు మల్లా రెడ్డి కాంగ్రెస్ పార్టీ.

## రోహింగ్యాలకు మన రాష్ట్రంలో కాలేజీ అడ్మిషన్లు, స్కూల్ అడ్మిషన్లు ఎలా వస్తున్నాయి

**శ్రీరాములు అందెల**

**సాక్షాదారాలతో నిరూపించిన మహేశ్వరం**

**నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ శ్రీరాములు అందెల**



బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 01 న్యూస్

మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు గారు ఈరోజు భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు నిరంజన్ యాదవ్ గారితో కలిసి యాకత్‌పురా నియోజకవర్గంలోని ఈదీ బజార్‌లో ఉన్న నూరియా జూనియర్ కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా రాయల్ కాలనీలో నివసిస్తున్న కొంతమంది రోహింగ్యాలకు సంబంధిత కాలేజీలో అక్రమంగా అడ్మిషన్లు కల్పించారని కాలేజీ సిబ్బందిని అడగగా వారు వివారాలను శ్రీరాములు గారికి అందించారు. ఈ సందర్భంగా యాజమాన్యం సంబంధిత విద్యార్థులు పదవ తరగతి బోనఫైడ్ సమర్పించి కాలేజీలో అడ్మిషన్లు పొందినట్టు కాలేజ్ వారు వివరించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంఐఎం మాజీ కార్పొరేటర్ మరియు బీజేపీ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న సంతోష్‌నగర్ సీఐతో పాటు పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి ఇరువర్గాలను శాంతింపజేశారు.

## వీబీజీ రామ్ జీ(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పథకం లక్ష్యాలను సకాలంలో సాధించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 1

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీబీజీ రామ్ జీ(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పథకం కింద నిర్వహించే పనుల్ని సకాలంలో పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీబీజీ రామ్ జీ, ఎన్ఎఫ్‌బీఎస్, ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అన్ని గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. డ్రైనేజీల శుభ్రపరచడం, డీ–సిల్టింగ్, చెత్త తొలగింపు పనులను నిరంతరం నిర్వహించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా అనుమానిత కేసులు గుర్తించిన వెంటనే వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఎన్ఎఫ్‌బీఎస్(జాతీయ కుటుంబ ప్రయోజన పథకం) కింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దరఖాస్తులను వేగంగా పరిశీలించి త్వరితగతిన ప్రయోజనం కల్పించాలని ఆదేశించారు. మునిసిపాలిటీలలో ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని, డెత్ రిజిస్టర్ తీసుకొని లబ్దిదారుల గుర్తింపు, వారికి ఎన్ఎఫ్‌బీఎస్ లబ్ది వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో పొడవైన మొక్కలకు ప్రాధాన్యత ఇస్తూ వెంటనే నాటే కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. వీబీజీ రామ్ జీ కింద గ్రామాల అభివృద్ధికి దోహదపడే రహదారుల నిర్మాణ పనులను చేపట్టాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, వంటి నీటి సంరక్షణ పనులను మరింత విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బీవీజీ రామ్ జీ కింద అన్ని గ్రామాల్లో సర్పంచ్, వార్డు మెంబెర్స్ కు ఇంకుడు గుంతల నిర్మాణం కోసం శాంక్షన్ ఇవ్వాలన్నారు. బీవీజీ రామ్ జీ(ఎంజీఎన్ఆర్ఈజీఎస్) పథకం కింద నిర్వహించే పనుల్ని సకాలంలో పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియలో అర్హులను పక్కాగా గుర్తించాలన్నారు. గుడిసెల్లో నివసించే వారికే ప్రథమ ప్రాధాన్యత కింద ఇల్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాంటి వారిని గుర్తించి తమ లాగిన్ కు పంపాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, ఎంపీడీఓ లు, మునిసిపల్ కమీషనర్ లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ R.S. ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించడం పూర్తిగా కక్షసాధింపు చర్యే

**తక్షణమే మాజీ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి భద్రతను పెంచాలి.**

**బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (జూలై 1)

దేశానికి రాష్ట్రానికి ఎలాంటి సేవలు చేయని సీఎం రేవంత్ సోదరులకు ప్రభుత్వం భద్రతను ఎలా కలిపిస్తారు.. గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో బీఆర్ఎస్వి నాయకులతో కలిసి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి భద్రతను పెంచాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరి మెడల్ తో సత్కరించిందని అన్నారు. గతంలో ఆర్ఎస్పిని తుదిముట్టించేందుకు నాలుగు సార్లు ప్రయత్నాలు జరిగాయనీ ఆరాపించారుప్రమాద తీవ్రతను గుర్తించిన నాటి ప్రభుత్వం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఎక్స్ కేటగిరి భద్రతను కల్పించిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళు_న్నడన్న అక్కసుతో రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కలిసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను చంపే కుట్ర చేస్తున్నారని అన్నారు 26 సంవత్సరాల పాటు ఐపీఎస్ అధికారిగా దేశానికి, సుమారు దశాబ్దం పాటు గురుకుల విద్యా సంస్థల ద్వారా పేద విద్యార్థుల విద్యకు ఎన్నో సేవలందించిన =ా ప్రవీణ్ కుమార్ భద్రత తగ్గించడం పూర్తిగా కక్షసాధింపు చర్యే అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, వైఫల్యాలను ప్రజల్లో ఎప్పటికప్పుడు ఎండగడుతున్నందుకే ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందనారు ఇప్పటికే పలుమార్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై హత్యాయత్నాలు జరిగాయి. తన ప్రాణాలకు ముప్పు ఉందని ఆయన స్వయంగా వెల్లడించినప్పటికీ కావాలనే భద్రతను తగ్గించడం వెనుక కుట్ర దాగి ఉందనారు ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలనే ప్రయత్నంలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలను మానుకుని, మా పార్టీ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి వెంటనే భద్రతను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు రేవంత్ ప్రభుత్వ కుంభకోణాలు,అవినీతి వ్యవహారాలపై నిర్విరామంగా పోరాటం చేస్తున్న మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించడం అత్యంత దుర్మార్గమైన చర్య. 26 ఏళ్లపాటు పోలీసు ఉన్నతాధికారిగా దేశానికి, సమాజానికి సేవలందించిన వ్యక్తిపై రాజకీయ కక్షతో ఇలాంటి చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనం. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.ఎలాంటి అధికారిక హోదా లేని సీఎం అనుముల రేవంత్ రెడ్డి సోదరులకు ప్రభుత్వ భద్రత, వాహనాలు కల్పిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వం. ప్రజా సమస్యలపై పోరాడుతున్న, పలుమార్లు ప్రాణహాని హెచ్చరికలు ఎదుర్కొన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భద్రతను తగ్గించడం అత్యంత అన్యాయం .భద్రతను తగ్గించినంత మాత్రాన ప్రవీణ్‌కుమార్ ఆత్మస్థైర్యాన్ని, పోరాటస్ఫూర్తిని దెబ్బతీయలేరు. ప్రతిపక్షాలను అణచివేసే కక్షపూరిత రాజకీయాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి.ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకుని, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కి తగిన భద్రతను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి నాయకులు సునీల్ మాధవ్, కిరణ్, అనస్ సునీల్, యువరాజు, నరేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక రోగనిరోధక శక్తి టీకాలువల్లే సాధ్యం

**టీకా నివారణ వ్యాధుల (వూణ) ముందస్తు నివారణపై సమావేశం**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 1**

బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఛాంబర్ లో టీకా నివారణ వ్యాధుల (వూణ) ముందస్తు నివారణపై ప్రభుత్వ , ప్రైవేట్ విన్న పిల్లల వైద్యులు, ఫీజీషియన్స్ , చర్మవ్యాధి నిపుణులకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్, జిల్లా వ్యాధుల నిఘా అధికారి డా. నవ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. జయశ్రీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టీకాల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చు. అని వ్యక్తిగత రోగ నిరోధకశక్తితో పాటు జనాభాలో అధిక శాతం మందికి టీకాలు వేసినప్పుడుసామూహిక రోగనిరోధక శక్తి (హర్డ్ ఇమ్యూనిటీ ) పెరగడం వల్ల వ్యాధులు నియంత్రణలో వుంటాయని, తెలిపారు. టీకాలు వేసుకోని వారికి వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం వున్నందున వారికి కూడా తక్షణమే టీకాలు వేయాలని తద్వారా వ్యాధులు ఒకరి నుండి ఒకరికి సోకకుండా నివారించవచ్చని, టీకాలు ప్రభావవంతంగా , సురక్షితంగా ఆరోగ్యాన్ని కాపాడుతాయని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చిన్న పిల్లలకు వెంటనే టీకాలు వేసి వారిని కాపాడాలని, వర్షాకాలంలో ముఖ్యంగా పిల్లలకు అంటు వ్యాధులు, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు వచ్చే అవకాశం వున్నందున క్రమం తప్పకుండా టీకాలు సిఫారస్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ తెలిపారు .ప్రోగ్రాం ఆఫీసర్ డా.నవ్య మాట్లాడుతూ ఎవరికైనా ఏ.ఎఫ్.పి (తీవ్రమైన ఫ్లాసిడ్ పక్షవాతం), ఎం.ఆర్ (మీజిల్స్, రుబెల్లా), డి.పి.టి (డిఫ్తీరియా, పెర్టుసిస్, నియోనాటల్ టెటానస్) మొదలైన వ్యాధులకు సంభందించిన లక్షణాలు కనిపించినచో టీకాల ద్వారా నివారించే కేసులను సకాలంలో చిన్న పిల్లల వైద్యులు, చర్మ వ్యాధి నిపుణులు, ఫిజీషియన్స్ గుర్తించి జిల్లా అధికారికి వెంటనే రిపోర్టులను పంపించాలని, తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.జయశ్రీ మాట్లాడుతూ జిల్లాలో ఏదైనా ఏ.ఈ.ఎఫ్.ఐ ( అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యునైజేషన్)సంభవించినట్లయితే వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలని,అనుమానిత ఏ.ఎఫ్.పి( అక్యూట్ ఫ్లాసిడ్ ప్యారాలసిస్) కేసులు, డి.పి.టి కేసులను గుర్తించినప్పుడు వెంటనే రిపోర్ట్ చేయాలని , ప్రతి సోమవారం ఎ002 ఫారంను క్రమం తప్పకుండా పంపించాలని, ప్రైవేట్ ఆసుపత్రులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎపిడేమాలజిస్ట్ నవ్యప్రియ , ఐ.డి.ఎస్.పి. సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్‌బీఐ బ్యాంక్ డే వేడుకలు

**- దేశ ఆర్థికాభివృద్ధిలో ఎస్‌బీఐ సేవలు విశిష్టం : మేనేజర్ శ్యాం కుమార్**

**- వేడుకల్లో పాల్గొన్న ఖాతాదారులు, రైతులు, బ్యాంకు సిబ్బంది**



**మణుగూరు, జూలై 1( మీడియా టుడే):**

భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) బ్యాంక్ డే వేడుకలు మణుగూరు శాఖలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బ్యాంక్ ఆవిర్భావాన్ని స్మరించుకున్నారు..ఈ సందర్భంగా మేనేజర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ, 1806 జూలై 2న “బ్యాంక్ ఆఫ్ కలకత్తా”గా ప్రారంభమైన ఈ సంస్థ,పలు మార్పులకు లోనై, 1955 జూలై 1న భారత ప్రభుత్వం, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో “స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)”గా అవతరించిందని తెలిపారు.దాదాపు 220 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎస్‌బీఐ నేడు దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌గా, ప్రపంచంలోని ప్రముఖ బ్యాంకుల్లో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు కోట్లాది మంది వినియోగదారులకు ఆధునిక బ్యాంకింగ్ సేవలను అందిస్తూ దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.డిజిటల్ బ్యాంకింగ్, వ్యవసాయ రుణాలు, విద్యా రుణాలు, మహిళా స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఆర్థిక సహకారం అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న బ్యాంక్‌గా ఎస్‌బీఐ నిలిచిందన్నారు. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు బ్యాంకు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు ఎస్‌బీఐ బ్యాంక్ డే శుభాకాంక్షలు తెలియజేసి, బ్యాంక్ మరిన్ని మైలురాళ్లు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ బాలకిషన్, అకౌంటెంట్ నాగేశ్వరరావు, సిబ్బంది భువనేశ్వరి, భరత్ కుమార్, సతీష్, తేజా, హరికృష్ణ,రాంబాబు ,రమణి, పార్వతితో పాటు బ్యాంకు ఖాతాదారులు, రైతులు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఆవుల సర్వేశ్వరరావు, ఏనిక కామరాజు తదితరులు పాల్గొని బ్యాంక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## చికిత్స పొందుతూ గృహిణి మృతి భర్త పరిస్థితి విషమం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై01:**



పాము కాటుకు గురైన దంపతులు చికిత్స పొందుతూ భార్య మృతి చెందగా భర్త పరిస్థితి విషమంగా ఉన్న ఘటన బుధవారం మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని పాపన్నపేట పోలిస్టేషన్ పరిధిలోని బోడగట్టు గ్రామంలో చోటుచేసుకుంది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...మల్లయ్య గారి కవిత(35) సంగమేష్ దంపతులు వ్యవసాయం చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు.మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు అందరు కలిసి భోజనాలు ముంగించుకుని ఇంటిలో నిద్రిస్తుండగా భార్యభర్తలు కవిత,సంగమేష్ లకు నల్లకట్ల పాటు కాటు వేయడంతో కుటుంబీకులకు సూచించడం తో కుటింబీకులు వెంటనే పామును గుర్తించి కర్రల సహాయంఈతో అంతమొందించి,పాము కాటుకు గురైన ఇరువురిని చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం భార్య కవిత మృతి చెందగా,భర్త సంగమేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపినట్లు కుటింబీకులు చెప్పారు.ఈ విషయమై మృతురాలు మామ దుర్గయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## విద్యాశాఖ పై కలెక్టర్ సమీక్ష సమావేశం

**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**





కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగిన జిల్లా విద్యాశాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ..మీకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రతి పాఠశాలలో విద్యార్థులు యొక్క నమోదు 100% నమోదు చేయాలని, ఆధార్ ,బయోమెట్రిక్ అప్డేట్స్ ప్రతి విద్యార్థికి పూర్తి చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ లో విద్యార్థుల హాజరు మరియు ఉపాధ్యాయుల హాజరు 100% ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, డ్రాప్ బాక్స్ లో ఉన్నటువంటి విద్యార్థులు అందరిని కూడా తక్షణమే మన మన పాఠశాలలో చేర్చుకోవాలని ,ఎల్ఐపి మరియు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, పాఠశాలలో ఏవైతే సివిల్ వర్క్ పెండింగ్లో ఉన్నాయో అవన్నీ కూడా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని, విద్యాశాఖ కు సంబంధించిన ప్రతి అంశం లో కూడా 100% ప్రగతి సాధించాలని సూచించారు. ముఖ్యంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ పాఠశాల పనివేళల్లో పాటించాల్సిన నియమనిబంధనలు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఖచ్చితంగా అన్ని పాఠశాలల్లో పాటించాలని ,ఉదయం 9:00 వరకు ఎఫ్ ఆర్ ఎస్ నందు మరియు రిజిస్టర్ నందు ఉపాధ్యాయుల హాజరు నమోదు చేసుకోవాలని, లీవ్ పెట్టిన ఉపాధ్యాయుల వివరాలన్నీ కూడా ఎఫ్ఆర్ఎస్ లో అప్రూవల్ చేయాలని , అదే రకంగా సబ్స్టిట్యూట్ టైం టేబుల్ కూడా ప్రతి పాఠశాలలో నిర్వహించాలని, పాఠశాల కు సంబంధించిన అన్ని విషయాలలో నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని లేనిచో తక్షణమే చర్యలను తీసుకోవాలని సూచించారు. పాఠశాల లోనెలకొన్న సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ మేడం గారు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారీ, ఈ డబ్ల్యూ ఐ డి సి ఈఈ రామచంద్రం,ఎఎంఓ శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, జీఈసివో అస్రాఖాద్రీ, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్ మరియు అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, ఈడబ్ల్యు ఐ డి సి ఏ.ఈలు ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు మరియు కేజీబీవీ ఎస్ఓలు పాల్గొన్నారు.

# భూదాతలకు ఘన సన్మానం

**భీంరి పోషక్కనారాయణ దంపతులకు శాలువాతో సన్మానం చేసిన జిల్లా కలెక్టర్**



కాగజ్ నగర్ ,మీడియా టుడే జూలై 1
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం లోని కర్జవెల్లి గ్రామంలో గ్రామ సామాఖ్య భవన నిర్మాణం కొరకు తన సొంత స్థలాన్ని విరాళంగా ఇచ్చిన భీంరి పోషక్క నారాయణ దంపతులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బుధవారం శాలువ తో సత్కరించారు. గ్రామాభివృద్ధి కోసం గ్రామ సామాఖ్య భవన నిర్మాణం కొరకు తన సొంత స్థలాన్ని దానం చేసిన దాత గొప్ప మనసును అని జిల్లా కలెక్టర్ కొనియాడారు. "ఇలాంటి ఉదార స్వభావం కలవారిని గౌరవించడం బాధ్యత" అని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో పేదల సొంతింటి కల సాకారం

**ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్**



పరిగి మీడియా టుడే జూలై 1:-
చౌడాపూర్ మండలం ఈర్లవాగు తండాలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో ఇంటి లేని ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నిజం చేస్తోందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరించగా, ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అలాగే పరిగి నియోజకవర్గంలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగేందుకు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత మేలు చేకూర్చనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, సలీం, మల్కాపూర్ సర్పంచ్ లావణ్య-రామాంజనేయులు, వెంకటయ్య, యువజన నాయకులు రాము, మణి, స్థానిక సర్పంచ్ కేశావత్ లాలు, సవిత రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వాల్యా నాయక్, నీల్యా నాయక్, భాస్కర్, కమ్మా, చందర్‌తో పాటు గ్రామ ముఖ్య నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిలుకూరులో అక్రమ లేఅవుట్లలో రాళ్ల తొలగింపు

## సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య

చిలుకూరు జూలై 01 (మీడియా టుడే)-: ప్రతినిధి కృష్ణ



చిలుకూరు గ్రామ పంచాయతీ పరిధిలో పర్మిషన్ లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లలో పాతిన రాళ్లను తొలగించామని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తెలిపారు. చిలుకూరు పరిధిలోని జానకి నగర్ స్టేజ్ వద్ద సుమారు రెండు ఎకరాలు కొనుగోలు చేసి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా 15 ప్లాట్లను గజాలలో అమ్మి కుంటల్లో రిజిస్ట్రేషన్ చేశారన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య పాలకవర్గ సభ్యులతో చర్యలు చేపట్టరు

# ఘనంగా వైద్యుల దినోత్సవ వేడుకలు



రాయికల్-మీడియా టుడే-జూలై 1:
రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు శశికాంత్ రెడ్డి, రజిత, సృజన, శ్రీకాంత్, అనిల్, అఖిల, ఉదయ్ కుమార్, శ్వేతలను శాలువ... మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారని... వైద్యరంగంలో డాక్టర్ల నిస్వార్థ, అమూల్యమైన సేవలు వెలకట్టలేనివని అన్నారు. పట్టణంలోని అకిద్వాల్ క్రాసింగ్ వద్ద ఉచిత దయాబెటిక్ క్యాంపు, నేషనల్ పోస్టల్ వర్కర్స్ డే, చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా రాయికల్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగస్తులను,చార్టెడ్ అకౌంటెంట్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కసర్ల శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, సభ్యులు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కాటిపెల్లి రామ్ రెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, నిమ్మల వెంకట్ రెడ్డి, బొద్దుల అంజిరెడ్డి, ఆడెపు రాంప్రసాద్, మండలోజు శ్రీనివాస్, బొమ్మకంటి నవీన్, కుర్మ సుదర్శన్, సామల్ల సత్యనారాయణ, పులి రమేష్, వాసం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కక్ష రాజకీయాలు తెలియవు

## -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



రాయికల్-మీడియా టుడే-జూలై 2:
కక్ష రాజకీయాలు తెలియవని ప్రేమ, ఆప్యాయతతోనే ప్రజల అభిమానం పొందుతున్నానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామంలో రెండు కోట్ల ఈజీఎస్ నిధులతో, మైతాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. అనంతరం ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపి వీరి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పనులతో విమర్శలకు సమాధానం చెబుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుమ్మడి సంతోష్, తలారి నాగమణి రాజేష్, ఆత్మ డైరెక్టర్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉప సర్పంచులు శేఖర్, దొంగ ప్రణయ్, ఏనుగు మల్లారెడ్డి, గన్నె రాజిరెడ్డి, సుధాకర్ రావు, కోల శ్రీనివాస్, రవీందర్ రావు, సురేందర్ నాయక్, బెజ్జంకి మోహన్, సతీష్ రావు, వెంకటేశ్వర రెడ్డి, భూమయ్య, రాజు, సురు జగన్, బాలరాజు, పోచలు, శంకర్, నల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్--XIIకు ఘన ఆరంభం

**ఐదేళ్లుగా తప్పిపోయిన మహిళ, బాలుడిని సురక్షితంగా గుర్తించిన వికారాబాద్ పోలీసులు**



వికారాబాద్ మీడియా టుడే జూలై 1 :-
వికారాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించనున్న "ఆపరేషన్ ముస్కాన్--XII" కార్యక్రమానికి శుభారంభం లభించింది. కార్యక్రమం ప్రారంభమైన మొదటి రోజే ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళ, బాలుడి అదృశ్య కేసును విజయవంతంగా ఛేదించి వారిని సురక్షితంగా గుర్తించడం ద్వారా వికారాబాద్ పోలీసులు తమ నిబద్ధతను చాటుకున్నారు.2020లో నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ, చిన్నారి అదృశ్యమవడంతో కేసు నమోదు కాగా, ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో అది దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, కాల్ డేటా, ఆధార్ లింకులు వంటి ఆధారాలను విశ్లేషించి దర్యాప్తును వేగవంతం చేశారు. వికారాబాద్ డీఎస్పీ అంజయ్య పర్యవేక్షణలో మోమిన్‌పేట్ సీఐ జి. వెంకట్, నవాబ్‌పేట్ ఎస్ఐ గిరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఆంధ్రప్రదేశ్‌లోని మునగపాక ప్రాంతానికి వెళ్లి మహిళ, బాలుడిని సురక్షితంగా గుర్తించి రక్షించింది.ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన మోమిన్‌పేట్ సీఐ జి. వెంకట్, నవాబ్‌పేట్ ఎస్ఐ గిరి, పోలీసు సిబ్బంది సాయి కుమార్, మహేందర్ గౌడ్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో వికారాబాద్ పోలీస్ శాఖ ఎలాంటి రాజీ పడదని స్పష్టం చేశారు. ఆపరేషన్ ముస్కాన్--XII ద్వారా తప్పిపోయిన పిల్లలు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు, బాల కార్మికులను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి వికారాబాద్ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు.

# భరోసా సేవలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి

## జిల్లా ఎస్పీ - సునిత రెడ్డి, ఐపీఎస్

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 1
భరోసా బాధితులకు అండగా ప్రతిశాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలి బాధితుల గౌరవం, గోప్యత, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి భరోసా సమన్వయ సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎస్పీమహిళలు, చిన్నారులు మరియు ఇతర నేర బాధితులకు చట్టపరమైన రక్షణతో పాటు వైద్య సేవలు, మానసిక పరామర్శ, న్యాయ సహాయం, కౌన్సెలింగ్, పునరావాసం వంటి సేవలను వేగవంతంగా, సమర్థవంతంగా అందించడంలో సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన భరోసా సమన్వయ సమావేశంలో వనపర్తి జిల్లా భరోసా కేంద్రం అధికారులు, మహిళా & శిశు సంక్షేమ, వైద్య, న్యాయ, విద్య మరియు ఇతర శాఖల అధికారులతో కలిసి భరోసా కేంద్రం నిర్వహణ, బాధితులకు అందిస్తున్న సేవలు, శాఖల మధ్య సమన్వయం, కేసుల సత్వర పరిష్కారం, పునరావాస చర్యలు, ప్రజల్లో అవగాహన పెంపు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి బాధితుడికి గౌరవప్రదమైన, సున్నితమైన మరియు బాధిత కేంద్రిత సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..భరోసా కేంద్రాలు కేవలం ఒక ప్రభుత్వ కార్యాలయం కాదు నేర బాధితులు తమ జీవితంలో ఎదురైన తీవ్ర మానసిక వేదన నుంచి బయటపడి, తిరిగి ధైర్యంగా జీవితాన్ని ముందుకు సాగించేందుకు అండగా నిలిచే విశ్వాస వేదిక. మహిళలు, చిన్నారులు, లైంగిక దాడులు, గృహహింస, మానవ అక్రమ రవాణా వంటి నేరాలకు గురైన ప్రతి బాధితులకి చట్టపరమైన రక్షణతో పాటు వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్, న్యాయ సహకారం, పునరావాసం వంటి అన్ని సేవలు ఒకే చోట, వేగవంతంగా అందేలా ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలి. ప్రతి బాధితుడు పోలీసు శాఖను ఆశ్రయించిన క్షణం నుంచి అతనికి లేదా ఆమెకు నమ్మకం, భద్రత, గౌరవం కలిగే విధంగా అధికారులు వ్యవహరించాలి. బాధితుల వివరాల గోప్యతను కచ్చితంగా కాపాడుతూ, వారి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రతి కేసును అత్యంత సున్నితంగా నిర్వహించాలి. కేసు నమోదు చేయడమే బాధ్యత ముగిసినట్టుకాదు; బాధితుడు పూర్తిస్థాయిలో న్యాయం పొందే వరకు సంబంధిత అన్ని శాఖలు నిరంతరం సమన్వయంతో పనిచేయడం అత్యంత అవసరం. భరోసా కేంద్రం సేవలను ప్రతి గ్రామానికి, ప్రతి పాఠశాలకు, ప్రతి కళాశాలకు, ప్రతి ప్రజా వేదికకు తీసుకెళ్లి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి. బాధితులకు అందుబాటులో ఉన్న సేవలు, ప్రభుత్వ పథకాలు, చట్టపరమైన హక్కుల గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి. ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడం, బాధితుల్లో ధైర్యాన్ని నింపడం, నేరస్థుల్లో చట్టం పట్ల భయాన్ని కలిగించడం మనందరి ఉమ్మడి బాధ్యత. అన్నిశాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉంటేనే బాధితులకు సకాలంలో న్యాయం అందుతుంది. పోలీసు, మహిళా & శిశు సంక్షేమ, వైద్య, న్యాయ, విద్య, సాంఘిక సంక్షేమ తదితర శాఖలు ఒకే బృందంగా పనిచేసినప్పుడే భరోసా కేంద్రం లక్ష్యాలు సార్థకమవుతాయి. ప్రతి అధికారి బాధిత కేంద్రిత దృక్పథంతో, మానవీయ విలువలతో, సేవాభావంతో తన బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజంలో భరోసా, భద్రత, న్యాయం అనే విలువలను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈఓ డీఎస్పీ, బాలాజీనాయక్,జిల్లా వైద్యాధికారి డా. సాయినాథ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, క్రిష్ణయ్య, వనపర్తి జిల్లా డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చిన్నమ్మ థామస్, షీ టీం--భరోసా ఎస్సై అంజద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి, రాంబాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# వీరాపూర్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం



రాయికల్-మీడియా టుడే-జూలై 1:
రాయికల్ మండలం వీరాపూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నూతనంగా ఒకటి తరగతిలో నమోదైన పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ....ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించడం సంతోష దాయకమని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. గ్రామస్తులు, పాలకవర్గం, ఏఏపీసీ సభ్యులు, ఉపాధ్యాయులు దాదాపు ఎనభై మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేయడానికి చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. బడిలో పిల్లల సంఖ్య పెరిగితే ప్రభుత్వం నుండి అవసరమైన వసతులు సమకూరుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెందుతారని అన్నారు. మండల విద్యాధికారి రాఘవులు....పాఠశాలకు వాటర్ ఫిల్టర్, టి.వి.వంటి సదుపాయాలను స్వచ్ఛందంగా కల్పించిన పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి, ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, భోగ రమేష్, లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నర్సారెడ్డి, వార్డు సభ్యులు నీలి మమత తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలపై ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

**ఇష్టనుసారంగా విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ స్కూల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్**



రాజేంద్రనగర్ నియోజకవర్గం మీడియా టుడే ప్రతినిధి. జూలై 1
శంషాబాద్ జోన్ కేంద్రంలో నారాయణ పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ పాఠశాలలోనే నోటు బుక్స్ బుక్కులు విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ పాఠశాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పాఠశాలలతో బయట నుంచి యాజమాన్యానికి ఇచ్చిన పాఠశాల అనుమతి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో బుక్స్ తో పాటు యూనిఫారం బ్యాగ్స్ తదితర విద్యార్థుల వాడే వస్తువులన్నీ అధిక ధరలకు విక్రయిస్తున్నారని రఆమెస్తారు. నిబంధన జీవో 91 ప్రకారం ఏ పాఠశాలలో గాని ఎలాంటి బుక్స్ ఇతర వస్తువులు అమ్మ వద్దని చట్టం చెప్పింది కానీ ఈ కార్పొరేట్ పాఠశాలల యజమాన్యం ఏ మాత్రం నిబంధనలు ఖాతరు చేయకుండా తమ ఇష్టం వచ్చినట్లు బుక్స్ గాని యూనిఫారాలు గాని అమ్ముతున్నారని ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల శాఖ పాఠశాలలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఆ బుక్స్ ను ఇతర వస్తువులను మండల విద్యాధికారి కార్యాలయంలో అప్పచెప్పినట్లు చెప్పారు... కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రభుత్వ మటుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.... విద్యార్థుల వద్ద అధికంగా ఫీజుల వసూలు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.... ప్రతి పాఠశాలలో 25% శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని ప్రభుత్వం నిబంధనల విధించిన అసలు ఎవరు పట్టించుకోవడంలేదని ఉచితంగా విద్య అందించడంలో కార్పొరేట్ పాఠశాలలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని గజమెత్తారు. ఈ సంఘటనపై మండల విద్యాధికారి వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థులు అందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అవసరమైతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు శంషాబాద్ జోన్ కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నడుస్తున్న పాఠశాలలన్నింటిని మా ఎస్ఎఫ్ఐ మండల శాఖ సందర్శించి విద్యార్థులకు పుస్తకాలు గానీ వేరే ఇతర వస్తువులు కానీ విక్రయిస్తే తగిన చర్యలు తీసుకొని విద్యార్థులకు అండగా నిలబడతామని తెలిపారు

**బై టు ప్రణయ్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు...**
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల నాయకులు ప్రసాద్,సాయి, తరుణ్,చందు, వెంకట్, తనిష్క్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనప్రతిఒక్కరుఓటరు జాబితాలోఉండాలి

**అదనపుప్రధానఎన్నికలఅధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి**

**బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలి**



నేలకొండపల్లి జూలై1మీడియా టుడే
అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అదనపు సీఈవో, అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట, కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ, అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి, ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు.బీఎల్‌వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు. ఈ అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు,అధికారులు,తదితరులు ఉన్నారు.

# నీటి సమస్యకు పరిష్కారం

రాయికల్-మీడియా టుడే-జూలై 1:



రాయికల్ పట్టణంలోని 10వ వార్డు శ్రీకృష్ణ మందిరంలో బుధవారం బోరు వేయించారు. నీటి సమస్య తీర్చేందుకు బోరు వేయించినట్లు మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కౌన్సిలర్ మచ్చ గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాకేష్ నాయక్, మచ్చ శేఖర్, తుర్గ శ్రీధర్, బాపురపు రాజేష్, వాసం రమేష్, సత్యనారాయణ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోదులబండప్రభుత్వవైద్యశాలలో

## ఘనంగా డాక్టర్స్ డే కేక్ కట్ చేసిన డాక్టర్ గీత

నేలకొండపల్లి జూలై1మీడియా టుడే ప్రతినిధి



నీల కొండపల్లి మండల పరిధిలోని బోదుల బండ ప్రభుత్వ వైద్యశాలలో ఘనంగా డాక్టర్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గీత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.డాక్టర్స్ అంటే పేషెంట్లకు దేవుడులాంటి వారని. డాక్టర్ గీత డాక్టర్స్ డే ఆవశ్యకత గురించి వివరించారు.వైద్య సిబ్బంది రోగులకు సేవలందిస్తూ మంచి పేరుతెచ్చుకోవాలనిఆమెసూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ గౌతమ్, డాక్టర్ బిందు, నర్సింగ్ ఆఫీసర్ విజయ, జ్యోతి, గౌతమి, అనురాధ, హెచ్ వి బాబు రాణి, హెచ్ ఎస్ రమేష్, ఫార్మసిస్ట్ గంగారామ్, ల్యాబ్ టెక్నీషియన్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వైద్యుల దినోత్సవం

## అర్జున్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం,

జగిత్యాల మీడియా టుడే- జూలై 1



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణంలోని ఖ+= హైస్కూల్ (జదీూజు) లో అర్జున్ చిల్డ్రన్ ఒ మెటర్నిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ఆసుపత్రి డా.గుండేటి అర్జున్ పిల్లల వైద్య నిపుణులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.గుండేటి అర్జున్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని వైద్యులు సూచించారు. చిన్నపిల్లల్లో తరచుగా కనిపించే వ్యాధులు, వాటి నివారణ చర్యలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు పలుసూచనలు చేశారు. పాఠశాల యాజమాన్యం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన అర్జున్ చిల్డ్రన్ ఒ మెటర్నిటీ హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, హాస్పిటల్ సిబ్బంది, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి లో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

జూలై 01, 2026-నిర్మల్ టౌన్:మీడియా టుడే రిపోర్టర్ విలాస్



ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను స్వయంగా పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజూ 24 గంటలూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు, మందులను ఉచితంగా అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి, వైద్యం సరిగ్గా అందుతుందా, సమస్యలు ఏవైనా ఉన్నాయని వివరాలను ఆరా తీశారు. ప్రజలు ప్రసవాలు, ఇతర చికిత్సల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని, అప్పుడే ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని అధికారులకు వివరించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, నవజాత శిశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆస్పత్రి పర్యవేక్షకులు సరోజ, అధికారులు గోపాల్ సింగ్, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (జూలై 1):



మార్నింగ్ వాక్ లో భాగంగా బుధవారం ఉదయం పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. టీ, టిఫిన్ సెంటర్ల దగ్గర నిలబడ్డ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలపై అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే ముందున్నారని పలువురు ప్రశంసిస్తున్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

### -కలెక్టర్ చిత్రా మిశ్రా


కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 01 :



పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం యాదవులపల్లి గ్రామంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను బుధవారం అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పనులను చిన్న చిన్న భాగాలుగా విభజించి సకాలంలో పూర్తి చేసేందుకు నివేదిక సమర్పించాలన్నారు. నాణ్యత పాటిస్తూ గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మాణ పరిసరాలను కలియ తిరుగుతూ సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వర్, టీజీ ఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

కరీంనగర్ జూలై 1:(మీడియా టుడే )



కరీంనగర్ (ఇరుకుల ): తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల 5 వ తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కనపర్తి సురేష్ పేర్కొన్నారు. ఓసి -01, ఎస్ టీ - 02, బీసీ -01 చొప్పున పైన పేర్కొన్న కేటగిరిలలో 5 వ తరగతి లో సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అర్హులైన వారు దరఖాస్తు సమర్పించే వారు పాఠశాల సమయంలో ఈ నెల 4 వ తేదీ లోపు మైనారిటీ గురుకుల పాఠశాల ఇరుకుల్లలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 9949116470 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# మేడిగడ్డ నీటిని తరలించక పోవడం దుర్మార్గం

## -హరీశ్ - కేసులకు భయపడేది లేదు -గంగుల కమలాకర్





కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 01 : కరీంనగర్ భా రా స నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా నేతలు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. జిల్లా కేంద్రంలోని కొండా సత్యలక్ష్మి వేదికగా జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో క్షేత్రస్థాయి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.?ప్రభుత్వ వైఫల్యాలపై హరీశ్‌రావు గర్జన:కరీంనగర్‌తో పార్టీకి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు గుర్తుచేశారు తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ కీలక పాత్ర పోషించింది. కేసీఆర్ ఎంపీ కీ రెండుసార్లు రాజీనామా చేసి గెలుపొందిన గడ్డ ఇది..అటువంటి చోట కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది అని ఆయన ధ్వజమెత్తారు. మేడిగడ్డ నుండి నీటిని తరలించే అవకాశం ఉన్నా, రేవంత్ ప్రభుత్వం బురద రాజకీయాల కోసం నీటిని నిలిపివేసిందన్నారు. కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరాన్ని నిర్మించి నీళ్లు ఇచ్చారు ఇప్పుడు ఆ నీటి కష్టాలను చూస్తున్నాం అన్నారు. రైతులకు ఏమీ చేయని మీరు, కేసీఆర్‌పై నోరు పారేసుకోవడం సరికాదు అని రేవంత్ రెడ్డి ని హెచ్చరించారు.?కేసులకు భయపడను గంగులమాజీ మంత్రి గంగుల కమలాకర్ తన ప్రసంగంలో కార్యకర్తలకు భరోసా కల్పించారు. నన్ను నాలుగుసార్లు గెలిపించిన కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను వారికీ కృతజ్ఞతలు తెలియచేసారు. కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. పట్టపగలు నా క్యాంపు కార్యాలయంపై దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయలేదు కానీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించిన మా పై క్రిమినల్ కేసులు నమోదు చేసారని ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు.?ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, రసమయి బాలకిషన్, మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, ఎర్రోళ్ల శ్రీనివాస్ తుల ఉమ, పార్టీ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సర్దార్ రవీందర్ సింగ్, చల్ల హరిశంకర్ తదితర ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు -- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు - పట్టాలు వెంటనే ఇవ్వాలి

## సి పి ఐ పార్టీ నాయకులు ధర్నా




రంగారెడ్డి మీడియా టుడే జూలై 1

పేద ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో నేడు ఆర్డీఓ రాజేంద్రనగర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగిందిఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ సందర్భంగా పుస్తకాల నర్సింగ్ రావు రాష్ట్ర సమితి సభ్యులు. టి రామకృష్ణ.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు . మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో పేదలకు ఎన్నో హామీలు ఇచ్చిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు. సొంత ఇంటి కలతో వేలాది నిరుపేద కుటుంబాలు ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పాలకులకు చీమకుట్టినట్టూ లేదన్నారు.భూమిలేని పేదలకు వెంటనే ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు అందించాలని, పూర్తికాని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసి అర్హులకు అప్పగించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రజల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పేదల హక్కుల సాధన కోసం పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

**సిపిఐ డిమాండ్లు:**

- అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలాలు వెంటనే కేటాయించాలి. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను తక్షణమే పంపిణీ చేయాలి.
- పూర్తికాని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలి.
- పేదల గృహ హక్కును ప్రభుత్వం రాజ్యాంగబద్ధ బాధ్యతగా అమలు చేయాలి.

రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు కన్యగారి నర్సింహ్మారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి. రియాజ్ శేర్లింగంపల్లి మండలం కార్యదర్శి కె చందు యాదవ్. శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి. గండిపేట మండల కార్యదర్శి ఎన్. మల్లేష్. జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్ భారత జాతీయ మహిళా సమైక్య చీటఱఅ రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె విజయనంద్ గౌడ్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సుధాకర్.ూా×ఖజ రాజేంద్రనగర్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజాూఱబఎ శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి గిలకరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ . జి సత్యం.జె సదానంద గౌడ్ శంకరయ్య కే ఖాసీం. తుపాకుల రాములు ఎస్ కొండలయ్య జెట్టి శ్రీనివాస్ బి నారాయణ గంగారం తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

## -ప్రాణదాతలైన వైద్యుల సేవలు వెలకట్టలేనివి- మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 1: సమాజంలో డాక్టర్లకు దేవునితో సమానమైన స్థానం ఉందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్ అన్నారు.జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులకు,సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ,పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.కోవిడ్ ఓటివిపత్కరపరిస్థితుల్లోనూ ,ఇతర అత్యవసర సమయాల్లోనూ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్యులు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి హను బాయ్, కో ఆప్షన్ నెంబర్ బాబా షరీఫ్, డిసిసి కార్యదర్శి చింతల సాయిలు, యువజన కాంగ్రెస్ నాయకులు సుర్వంది బాలకృష్ణ రెడ్డి, వైద్యాధి కారులు డాక్టర్లు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియ నిర్వహణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు నిర్మాణాత్మక సహకారం అందించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సూచించారు




వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 1

బుధవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారం పూరించడంపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాల నింపడంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం అందిన తర్వాత ఓటర్ దానిని పూరించి తిరిగి బూత్ లెవెల్ అధికారులకు అందజేస్తేనే ఓటరు జాబితాలో చోటు లభిస్తుందని తెలిపారు. కాబట్టి, ఎక్కడైనా ఈ విషయంలో ఇబ్బందులు తలెత్తితే బూత్ లెవెల్ ఏజెంట్లు, సంబంధిత బూత్ లెవెల్ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. తద్వారా ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఫారం అందేలా సహకరించాలని కోరారు. డబుల్ ఓట్ల గుర్తింపు, ఓటరు జాబితాలోని ఇతర అభ్యంతరాల పరిష్కారంలో కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులు నిర్మాణాత్మక సహకారం అందించాలని సూచించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి అడిగిన సందేహాలకు అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ వివరంగా సమాధానాలు ఇచ్చి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ఘనంగా 78వ చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు

## ఇకాయ్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మారథాన్

## రక్తదానం, ఆరోగ్య శిబిరం, కుటుంబ సమ్మేళనం

జగిత్యాల మీడియా టుడే- జూలై 1



78వ చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇకాయ్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మారథాన్, మొక్కలు నాటడం, రక్తదాన శిబిరం, ఉచిత ఆరోగ్య పరీక్షలు, కుటుంబ సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ చైర్మన్ సీఏ వనపట్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, చార్టర్డ్ అకౌంటెంట్లు ఆర్థిక సేవలతో పాటు సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలోని సభ్యులు, విద్యార్థులకు నాణ్యమైన సేవలు అందించేందుకు ఇకాయ్ కరీంనగర్ బ్రాంచ్ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన ఉపాధ్యక్షులు సీఏ బెక్కంటి అజయ్ కుమార్, కార్యదర్శి సీఏ మార్గం శ్యాంసుందర్, కోశాధికారి సీఏ కరుకూరి మల్లేశం, సికాసా చైర్మన్ సీఏ గండేశ్రీ శ్రీనివాస్, మేనేజింగ్ కమిటీ సభ్యులు, మాజీ అధ్యక్షులు, సభ్యులు, విద్యార్థులు, బ్రాంచ్ సిబ్బంది, స్పాన్సర్లు మరియు కుటుంబ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కుటుంబంలో అందరూ వైద్యులే



మీడియా టుడే అచ్చంపేట (జూలై 1):

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కుటుంబంలో కుటుంబ సభ్యులు అందరూ వైద్య రంగంలో సేవలు అందిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాస్టర్ ఆఫ్ సర్జన్ కాగా వారి సతీమణి డాక్టర్ అనురాధ గైనకాలజిస్ట్ గా పని చేస్తున్నారు.కుమారుడు యశ్వంత్ ఎమ్మెస్, కోడలు ప్రియన్ కాస్మోటిక్ సర్జన్ కాగా కూతురు యుక్తముఖి ఎంబీబీఎస్ పూర్తిచేసి సేవలందిస్తున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాజకీయ రంగంలో ఉంటూ ప్రజలకు, వైద్య రంగంలో సేవలందిస్తూ ప్రజల మెప్పు పొందుతున్నారు. కాగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కుటుంబమంతా వైద్యులుగా ఉండటం విశేషం.

# జర్మనీ పర్యటనలో భాగంగా శాతవాహన యూనివర్సిటీ వీసీ మరో ఒప్పందం (MoU)

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 01 :




గోట్టింగెన్ యూనివర్సిటీ (University of Gttingen) అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన పరిశోధనావిశ్వవిద్యాలయం, శాస్త్ర విజ్ఞానానికి సంబంధించిన సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యం, న్యాయ విలువలకు కట్టుబడి ఉంది. ఈ విశ్వవిద్యాలయానికి చెందిన వారు దాదాపు 40 నోబెల్ బహుమతులను గెలుచుకున్నారు. గోట్టింగెన్ యూనివర్సిటీతో అధికారికంగా అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదుర్చుకోవడం ద్వారా, శాతవాహన యూనివర్సిటీ అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను సాధించే దిశగా ఒక కీలక అడుగు వేసింది.శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ జర్మనీ పర్యటనలో ఉన్నప్పుడు ఈ భాగస్వామ్యం సాధ్యమైంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన ఈ విశ్వవిద్యాలయంతో కుదుర్చుకున్న ఒప్పందం స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా పరిశోధన, ఆవిష్కరణలు మరియు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాల అభివృద్ధి వంటి రంగాలలో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.అన్ని అంశాలలోనూ శాతవాహన యూనివర్సిటీలో ఉన్నత స్థాయి అభ్యాస విధానాలను అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న వీసీ ప్రయత్నాలు అభినందనీయం అని పలువురు అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకే పెద్దపీట

మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 1:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యతిస్తూ పెద్దపీట వేసిందని 13 వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13 వ వార్డులో ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మహిళలకు ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు మహిళల పేరిట మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ సొంతమన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు మహిళలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కాల కుమార్ గౌడ్, మార్గం నర్సింహ్మా యాదవ్,మొగుదాల రాములు,బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి,బయ్య సంపత్,మొగుదాల రాకేష్ గౌడ్,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తిప్పనబోయిన రామకృష్ణకు నివాళి

ములుగు జిల్లా జులై 01,మీడియా టుడే.



బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు, మాజీ చిన్నబోయినపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు తిప్పనబోయిన రామకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం విషాదకరం. ఇసుక లారీ ఢీకొన్న ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు.రామకృష్ణ అంత్యక్రియలకు బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి--జగదీష్ హాజరై పార్థివ దేహానికి గులాబీ కండువా కప్పి, పూలమాల సమర్పించి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగార్జున, ఏటూరునాగారం టౌన్ అధ్యక్షుడు ఎం.డి. ఖాజాపాషా, కాళ్ల రామకృష్ణ, చిన్నబోయినపల్లి, గోగుపల్లి, శివపూర్ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు

శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూలై 1:




తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఉప్పరి రమేష్ సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ రమేష్ సాగర్ అన్నను శాలువాలతో, పూల బొకేలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ దేవుడి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ప్రెసిడెంట్ రమేష్ సాగర్ పైన ఉండాలని మీడియా మిత్రులందరూ కోరారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ రమేష్ సాగర్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా శేరిలింగంపల్లి లో మీడియా మిత్రులందరికీ ఏ సమయంలోనైనా అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# లక్నాపూర్ ప్రాజెక్టు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**పర్యాటక శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి**





పరిగి మీడియా టుడే జూలై 1:- పరిగి మండల పరిధిలోని లక్నాపూర్ ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రెనింగ్ కమిటీ చైర్మన్ (ఎ×ఐ) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పర్యాటక శాఖ అధికారులతో కలిసి బుధవారం ప్రాజెక్టు ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించి, అక్కడి సహజసిద్ధమైన అందాలు, నీటి వనరులు, పర్యాటకాభివృద్ధికి ఉన్న అవకాశాలను అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో లక్నాపూర్ ప్రాజెక్టును రాష్ట్ర స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలపై చర్చించారు. ప్రాజెక్టు వద్దకు వచ్చే సందర్శకులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు, విశ్రాంతి కేంద్రాలు, పార్కింగ్ స్థలాలు, పిల్లల వినోద పార్కులు, వాకింగ్ ట్రాకులు, పచ్చదనం పెంపు, విద్యుత్ దీపాల ఏర్పాటు, తాగునీరు, పారిశుధ్య సౌకర్యాలు వంటి అంశాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.లక్నాపూర్ ప్రాజెక్టు అభివృద్ధి చెందితే పరిగి నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు పర్యాటకుల రాక పెరిగి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లక్నాపూర్ ప్రాజెక్టును అన్ని వసతులతో కూడిన ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ పరిశీలనలో పర్యాటక శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాలో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జెండా ఆవిష్కరణ

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 1)

గద్వాల్ (గ×ఐ)లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫీస్ లో ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జెండాను బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ ఎగరవేశారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ జులై 1 నా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఫౌండేషన్ సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగిందనారు అదేవిధంగా ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పుట్టి నిన్నటికి 75 సంవత్సరాలు ముగించుకొని ఈరోజు 76వ సంవత్సరంలోనికి అడుగు వేసింది ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం.భారత బీమా ఉద్యోగుల హక్కుల కోసం 1951 నుండి అనేక చారిత్రక ఉద్యమాలు చేపట్టిప్రైవేట్ బీమా సంస్థలను ప్రభుత్వ ఆధీనంలో కి తీసుకురావాలని బలమైన ఉద్యమం చేసింది ఏఐఐ ఈఏ .దీని ఫలితంగా ఎల్ఐసి ఏర్పడి, ప్రజల ప్రయోజనాలను కాపాడే ప్రభుత్వ రంగ సంస్థగా ఎదిగిందనారు.మెరుగైన వేతనాల కోసం, డియర్ నెస్ అలవెన్స్, పదోన్నతుల కోసం, సెలవుల కోసం, గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్ వంటి హక్కుల కోసం అనేక ఉద్యమాలను నిర్వహించింది అంతేకాకుండా బీమా ఉద్యోగులకు పెన్షన్ అమలులోకి రావడానికి దీర్ఘకాల పోరాటం చేసింది ఇది ఇ××ఐఇ సాధించిన అత్యంత ముఖ్యమైన విజయాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు అన్నారు ఎల్ఐసి, జిఐసి ప్రభుత్వ రంగ సాధారణ భీమా సంస్థలను ప్రైవేటీకరించకుండా దేశవ్యాప్తంగా సమ్మెలు నిరసనలు నిర్వహించి ప్రభుత్వ రంగా భీమా సంస్థను బలోపేతం చేయాలని నిరంతరం పోరాటాలు తాగిస్తుందన్నారు ఇ××ఐఇ వేరది తాత్కాలిక సబ్ స్టాఫ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా నియమించేలా న్యాయవవమైన ఉద్యమ పరమైన పోరాటం చేసింది. మీ పోరాటం ద్వారాసుమారు 5000 మంది ఉద్యోగులు శాశ్వత నియామకం పొందారు కాంట్రాక్ట్ విధానాన్ని తగ్గించడం ఖాళీల భర్తీ కోసం కొత్త నియామకాలు చేపట్టడం ఉద్యోగ భద్రత కోసం నిరంతర ఉద్యమాలు నిర్వహించి ఈ సంఘం దేశవ్యాప్తంగా లక్షకు పైగా సభ్యులతో బలమైన ఉద్యోగ సంఘం గా నిలబడిందనారుఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు పద్మావతి ఉదయ్ కుమార్ మల్లికార్జున్ రాఘవేంద్ర సుదర్శన్ శెట్టి మనీష్ శైలేష్ లక్ష్మీకాంత్ కృష్ణ చైతన్య ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# (హెచ్ ఏ ఎం) విధానంలో పరిగి నియోజకవర్గానికి భారీ వరం

**రూ.368.30 కోట్లతో 22 రహదారుల అభివృద్ధికి ఆమోదం - ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి**





పరిగి మీడియా టుడే జూలై 1 :- పరిగి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రెనింగ్ కమిటీ చైర్మన్ ( ఎన్ ఐ ఆర్) డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైబ్రిడ్ అన్యుటీ మోడల్ ( హెచ్ ఏ ఎం) విధానంలో పంచాయతీరాజ్, రోడ్లు-భవనాల శాఖల ద్వారా పరిగి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో భారీ స్థాయిలో రహదారుల అభివృద్ధి పనులకు ప్రభుత్వం పరిపాలనా ఆమోదం తెలిపిందన్నారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పరిగి, పూడూరు, కుల్కచర్ల, దోమ మండలాల్లోని 15 గ్రామీణ రహదారుల అభివృద్ధికి సుమారు రూ.35 కోట్లతో 36.18 కిలోమీటర్ల మేర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్లు-భవనాల శాఖ ద్వారా రూ.184.15 కోట్లతో 70.80 కిలోమీటర్ల మేర 7 ప్రధాన రహదారులను విస్తరించి, బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు.మొత్తంగా రెండు శాఖల ద్వారా 22 రహదారులపై 106.98 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.368.30 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడటంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించగలరని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర వైద్య సేవలు పొందే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.అదేవిధంగా పరిగి నియోజకవర్గానికి సాగునీరు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. నియోజకవర్గంలోని అంతర్గత రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్ర రాజధానితో అనుసంధానించే ప్రధాన రహదారులను పూర్తి చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.సాగునీరు, రహదారులు, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని పేర్కొన్న ఎమ్మెల్యే, రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతులకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రైతు భరోసా కింద సుమారు రూ.27 వేల కోట్లను రైతులకు అందించామని, మహిళలు, రైతు కూలీలు, అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని చెప్పారు. అవసరమైన చోట రైతులకు బోర్లు కూడా వేయిస్తున్నామని పేర్కొన్నారు.పరిగి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను మరింతగా తీసుకువచ్చి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ భారీ రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రోడ్లు-భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)లకు పరిగి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రాములు, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు అజాజ్, బాలు, చంద్రయ్య, కో-ఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, ఆనంద్, చిన్న నర్సింలు, సర్వంచులు అనంతయ్య, రాజపుల్ల రెడ్డి, రియాజ్, గౌతం, మాణిక్యం, శ్రీకాంత్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు

**అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, డీజే సౌండ్ సిస్టమ్‌లకు నిషేధం: ఎస్పీ స్నేహ మెహ్రా**

వికారాబాద్ మీడియా టుడే జూలై 1 :- జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించడం, ప్రజల దైనందిన జీవితానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం లక్ష్యంగా పోలీస్ యాక్ట్--1861 ప్రకారం జూలై 1 నుంచి జూలై 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉత్తర్వుల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం కూడా నిషేధితమని పేర్కొన్నారు.ప్రజలకు ధ్వని కాలుష్యం, అసౌకర్యం కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజే ( డీజే) సౌండ్ సిస్టమ్‌లను వినియోగించడం పూర్తిగా నిషేధం విధించినట్లు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీస్ యాక్ట్ నిబంధనలను గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.




# జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**-ఎర్రుపాలెం, మధిర, మడుపల్లి శాఖ గ్రంథాలయాలను సందర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : జిల్లాలోని శాఖ గ్రంథాలయాల అభివృద్ధి, పాఠకులకు మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా ఎర్రుపాలెం, మధిర, మడుపల్లి శాఖ గ్రంథాలయాలను సందర్శించి గ్రంథాలయ భవనాలు, మౌలిక సదుపాయాలు, పాఠకులకు అందుతున్న సేవలు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి గ్రంథాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని అభివృద్ధి అవసరాలను స్వయంగా పరిశీలించారు.ఎర్రుపాలెం శాఖ గ్రంథాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్ , కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకట నరసయ్య , పార్టీ ప్రధాన కార్యదర్శి, మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు మరియు ఇతర నాయకులు గ్రంథాలయంలోని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రహరీ గోడ నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, కిటికీల ఏర్పాటు, భవనానికి పెయింటింగ్, విద్యుత్ సౌకర్యాల కల్పన వంటి అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్, అందుబాటులో ఉండే నిధులను బట్టి దశలవారీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.మధిర పట్టణ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించిన ఎం.డి. ఖాదర్ బాబా , తాజా స్టడీ మెటీరియల్, ఉద్యోగ మరియు పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలు, వారపత్రికలు, మ్యాగజైన్లు, సాధారణ విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉంచడంతో పాటు భవనానికి మరమ్మతులు, పెయింటింగ్ తదితర అంశాలను పరిశీలించి, అందుబాటులో ఉండే నిధులను బట్టి అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించి గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మడుపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ భవనం, ప్రాంగణం, పాఠకులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా , గ్రంథాలయ సభ్యులు, పాఠకులు, విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని వినతిపత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి తాజా స్టడీ మెటీరియల్, కొత్త పుస్తకాలు, ఉద్యోగ, పోటీ పరీక్షల మెటీరియల్, దినపత్రికలు, వారపత్రికలు, మ్యాగజైన్లు, సాధారణ విజ్ఞాన పుస్తకాలను అందుబాటులో ఉంచడంతో పాటు, గ్రంథాలయ భవనానికి మరమ్మతులు, పెయింటింగ్, ప్రహరీ గోడ నిర్మాణం తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని సభ్యులు కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ , గ్రంథాలయంలోని అన్ని సమస్యలను సానుకూలంగా పరిశీలించి, అందుబాటులో ఉండే నిధులను బట్టి దశలవారీగా అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి శాఖ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడం జిల్లా గ్రంథాలయ సంస్థ ప్రధాన లక్ష్యమని, గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, పాఠకులకు నాణ్యమైన గ్రంథాలయ సేవలు, మెరుగైన అధ్యయన వాతావరణం కల్పించేందుకు అందుబాటులో ఉండే నిధులను సమర్థవంతంగా వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ , కంచర్ల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు. మధిరలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనాధని కుమార్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు , మున్సిపల్ కౌన్సిలర్లు నకిరికంటి రాజేశ్వరి గ, షేక్ రసీదున్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా, కాంగ్రెస్ నాయకులు వెంకయ్య బాబు , మేదుగు బాబు , అద్దంకి మంజీరా , సాలిక సురేష్ , జకీర్ హుస్సేన్ , తోట సాయి , మైలవరపు చక్రి , నాగ మురళి , గాలి ప్రసాద్ పాల్గొన్నారు. మడుపల్లిలో మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోనాధని కుమార్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు , మున్సిపల్ కౌన్సిలర్లు నకిరికంటి రాజేశ్వరి , షేక్ రసీదున్ , కాంగ్రెస్ నాయకులు ఓట్ల కృష్ణమూర్తి , చింతల రాము , ధర్మపురి నరసింహారావు , వెంకటనారాయణ , ఏసు , పోగు రామారావు , సాంబశివరావు ,వెంకటేశులు , స్టీఫెన్ విజయ్ కుమార్ , గ్రంథాలయ ఇన్‌చార్జ్ నాగలక్ష్మి , జిల్లా కాంగ్రెస్ నాయకులు మిర్యాల వెంకటరమణ గుప్తా , కాంగ్రెస్ నాయకులు వెంకయ్య బాబు , మేదుగు బాబు , అద్దంకి మంజీరా , సాలిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసినా మానాల మోహన్ రెడ్డి

**నిజామాబాదు జులై 1 (మీడియా టుడే ప్రతినిధి):**



పెర్కిట్ లో రేణుక ఎల్లమ్మ టెంపుల్ కి విచ్చేసిన సందర్భంగామంత్రి పొన్నం ప్రభాకర్ నిరాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మర్యాద పూర్వకంగాకలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ట్రిబినల్ మెంబర్ వేణు యాదవ్ బాల్కొండ మాజీ మండల అధ్యక్షుడు గున్నల వెంకటేష్ గౌడ్ వేల్పూర్ మండల అధ్యక్షుడు అనిల్ గౌడ్ గుమ్మిరియాలు సర్పంచ్ సంజీవ్ లక్కోరా ఉప సర్పంచ్ రాము తోర్తి సర్పంచ్ భూమేశ్వర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ గౌడ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

**ఇబ్రహీంపట్నం,జూలై1(మీడియా టుడే):**



అబ్దుల్లాపూర్ మెట్ మండలం రావి నారాయణ రెడ్డి కాలనీ ఫేజ్-3లో నివసిస్తున్న నిరుపేద గుడిసెవాసులకు వెంటనే పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కుంట్లూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 215 నుంచి 224 వరకు ఉన్న భూదాన భూమిలో కొంతకాలంగా వేలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, వారికి విద్యుత్, తాగునీరు వంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అక్కడి పిల్లలు సమీప ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే రామోజీ ఫిల్మ్ సిటీ పరిధిలో పట్టాలు పొందిన 650 కుటుంబాలకు వెంటనే పొజిషన్ చూపించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని కోరారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించాలని రెవెన్యూ అధికారుల ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, నియోజకవర్గ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణ,కావలీ నరసింహ, నీలమ్మ, కొంతం మాధవరెడ్డి, పామిడి శేఖర్ రెడ్డి, కావలి సురేష్ , శ్రీదేవి, మధు,గోపి,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ టి. శ్రీనివాస రావు**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 1)**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి కె. కళ్యాణ్ చక్రవర్తిని, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జోగులాంబ గద్వాల జిల్లాలో న్యాయ వ్యవస్థ, పోలీస్ శాఖల మధ్య సమన్వయంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ఉద్యోగిఅల్లంరవికుమార్ పదవివిరమణవేడుకలలో వున్నం బ్రహ్మయ్య,

**నేలకొండపల్లి జూలై 1 మీడియా టుడే ప్రతినిధి**



గత 40 సంవత్సరాలుగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో వివిధ హోదాల్లోపనిచేసినేల కొండపల్లిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పదవి విరమణచేస్తున్న అల్లంరవికుమార్ ను నేలకొండపల్లి మండలబిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను బ్రహ్మయ్య కొనియాడారుఈకార్యక్రమంలోనేలకొండపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్. శీలంవెంకటలక్ష్మి. తిరుమలాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కమ్మదనపు ప్రవీణ్,నేలకొండపల్లి గ్రామపంచాయతీ 7వవార్డు నెంబర్ లింగ ఎలమంద, మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

# వి.జి.బి రాంజీ పథకం రద్దు చేయాలి

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ 1 చట్టాన్ని కొనసాగించాలి**

**సిర్పంగి స్వామి,కందడి సత్తిరెడ్డిల డిమాండ్**



**మీడియా టుడే వలిగొండ జూలై : 02**

కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను విరమించి, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వి.జి.బి--రాంజీ జీ పథకాన్ని రద్దు చేయాలని వారు కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కేంద్ర కమిటీల పిలుపు మేరకు బుధవారం మండల పరిధిలోని వలిగొండ, కేర్చిపల్లి, పులిగిల్ల గ్రామాల్లో ఉపాధి కూలీలు, రైతులు కార్మికుల తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ పేదల జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఏడాదికి 100 రోజుల ఉపాధిని సమర్థవంతంగా కల్పించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, కూలీల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు దయ్యాల మల్లేశం, కొండూరు సత్తయ్య, మారబోయిన నరసింహ, సత్తిరెడ్డి, నర్సిరెడ్డి,దొడ్డి యాదగిరి,సునీత, రాములమ్మ,లక్ష్మి, యాదమ్మ, వసంత, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలపై ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

**ఇష్టనుసారంగా విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ స్కూల్స్ పై**

**చట్టపరమైన చర్యలు తీసుకోవాలి- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై ప్రణయ్**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం.**
**మీడియా టుడే ప్రతినిధి జులై 1**

శంషాబాద్ జోన్ కేంద్రంలో నారాయణ పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ పాఠశాలలోనే నోటు టెస్టు బుక్కులు విక్రయిస్తున్నారని ఆరోపిస్తూ పాఠశాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పాఠశాలలతో బయట నుంచి యాజమాన్యానికి ఇచ్చిన పాఠశాల అనుమతి వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో బుక్స్ తో పాటు యూనిఫారం బ్యాడ్జి తదితర విద్యార్థులు వాడే వస్తువులన్నీ అధిక ధరలకు విక్రయిస్తున్నారని రజమెత్తారు. నిబంధన జీవో 91 ప్రకారం ఏ పాఠశాలలో గాని ఎలాంటి బుక్స్ ఇతర వస్తువులు అమ్మ వద్దని చట్టం చెప్తుంది కానీ ఈ కార్పొరేట్ పాఠశాలల యజమాన్యం ఏ మాత్రం నిబంధనలు ఖాతరు చేయకుండా తమ ఇష్టం వచ్చినట్టు బుక్స్ గాని యూనిఫారాలు గాని అమ్మ దాన్ని ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల శాఖ పాఠశాలలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని ఆ బుక్స్ ను ఇతర వస్తువులను మండల విద్యాధికారి కార్యాలయంలో అప్పచెప్పినట్టు చెప్పారు... కార్పొరేట్ పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రభుత్వ మటుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.... విద్యార్థుల వద్ద అధికంగా ఫీజులు వసూలు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందన్నారు... ప్రతి పాఠశాలలో 25% శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని ప్రభుత్వం నిబంధనలు విధించిన అసలు ఎవరు పట్టించుకోవడంలేదని ఉచితంగా విద్య అందించడంలో కార్పొరేట్ పాఠశాలలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని గజమెత్తరూ. ఈ సంఘటనపై మండల విద్యాధికారి వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ విద్యార్థులు



అందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అవసరమైతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు శంషాబాద్ జోన్ కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నడుస్తున్న పాఠశాలలన్నింటినీ మా ఎస్ఎఫ్ఐ మండల శాఖ సందర్శించి విద్యార్థులకు పుస్తకాలు గానీ వేరే ఇతర వస్తువులు కానీ విక్రయిస్తే తగిన చర్యలు తీసుకొని విద్యార్థులకు అండగా నిలబడతామని తెలిపారుబై టు ప్రణయ్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల నాయకులు ప్రసాద్,సాయి, తరుణ్,చందు,వెంకట్,తనిస్క్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిప్రభుత్వఉద్యోగికిఉద్యోగవిరమణ తప్పనిసరి

**ఎంతకాలంపనిచేశామన్నదికాదు ఎంతమంచిపేరుతెచ్చుకున్నాం అన్నదిముఖ్యం**

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గీత**



**నేలకొండపల్లి జూలై1మీడియా టుడే ప్రతినిధి**

ఉద్యోగం చేసే ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి. కానీ ఎక్కడ ఎంతకాలం పని చేశామన్నది ముఖ్యం కాదు. ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చుకోవడం గొప్పవిషయమని బోదుల బండ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గీత పేర్కొన్నారు. గత 32 సంవత్సరాలుగా ప్రభుత్వ హాస్పిటల్స్ లో వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ పొందిన హెల్త్ సూపర్వైజర్ పేరం బేబీ రాణి ని వైద్యాధికారులు సిబ్బంది ఆమెనిఘనంగాస న్మానించారు. ఈసందర్భంగాగీతమాట్లాడుతూ. బేబీ రాణిచేసిన సేవలను కొనియాడారు. ఆమెకు శాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో. డాక్టర్ అర్జున్ గౌతమ్. డాక్టర్ బిందు. నర్సింగ్ సూపర్వైజర్ విజయ. జ్యోతి. గౌతమి. అనురాధ. హెచ్ వి బేబీ రాణి. హెచ్ ఎస్ రమేష్. ఫార్మర్ ఫిస్టు గంగారామ్. ల్యాబ్ టెక్నీషియన్ ఉమా. ఏఎన్ఎంలు. లలిత. విజయనిర్మల. జయలక్ష్మి. పద్మ. సరస్వతి. జ్యోతి. మాదరమ్మ. విమల. అబీద. రాధా. ఉమా. సంధ్య. తదితరులు పాల్గొన్నారు.

# మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 1**

ఆర్మూర్ పట్టణంలో శ్రీ నవనాథ సిద్ధుల గుట్ట పై అయ్యప్ప దేవాలయం లో ప్రతినెల 1వ బుధవారం పురస్కరించుకొని నగేష్ శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ఉదయం గణపతి సుబ్రహ్మణ్యం అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు హారతి మంత్రపుష్పం మరియు మధ్యాహ్నం 1.00 నిముషాలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వి. అయ్యప్ప శ్రీనివాస్ అయ్యప్ప ఆలయం నిర్మాణ కర్త ని, అన్ని విధాల సహాయ సహకారం అందిస్తున్నందుకు మణికంఠ సేవా సమితి అధ్యక్షులు చేపూర్ ధనుంజయ్ శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మణికంఠ సేవా సమితి అధ్యక్షులు, నవనాథ సిద్ధుల గుట్ట కమిటీ దాతలకు, పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మణికంఠ సేవా సమితి . ప్రధాన కార్యదర్శి ఉదయ్, ఉపాధ్యక్షులు కౌటికేవిజయ్, కోశాధికారి సురేష్ చారి, ప్రచార కార్యదర్శి గంగా మోహన్, సలహాదారులు శ్రీహరి లింగా రెడ్డి గోవింద్ పేట్, వాడి అశోక్, మహేందర్, యాదగిరి కిషన్, పుల ప్రసాద, నందు, సిట్ అశోక్,



ప్రవీణ్, రమణయ్య, మెడికల్ రాజేష్ స్వామి, అయ్యప్ప భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# విబిజి రామ్ జి చట్టం రద్దుకై ఉద్యమించాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు డిమాండ్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

గత యూపీఏ ప్రభుత్వం వామపక్షాల మద్దతు తో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను నేటి బిజెపి ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందని పేద ప్రజలకు అన్యాయం చేసే విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా రూరల్ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేయడం జరిగింది. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు ఇవి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మెమోరాండంలు ఇవ్వడం జరిగింది. లింగన్నపాలెం, విప్పలమడక గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో రెక్కాడితే గాని డొక్కాడని అనేకమంది పేద ప్రజలు గ్రామీణ ఉపాధి పథకంలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అలాంటి పేదలకు విబిజీ రాలజీ చట్టంతో ఉపాధి కోల్పోవటమే కాక చట్టంలో కల్పించిన హక్కులు సౌకర్యాలు కోల్పోయి పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీ పనులకు 95 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించింది. పనుల్లో కోత విధించటం కొరకే బడ్జెట్ లో కోత పెట్టిందని ఆయన అన్నారు. డిమాండ్స్ : 1) వి బీ జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి. 2 ) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి 3 ) ఒక ఆధారిత రెండు పూటలా ఫోటోలు తీసే హాజరు పద్ధతి రద్దు చేయాలి. 4 ) కూలీలకు పనిముట్లు అందించాలి. 5 ) పని ప్రదేశంలో మంచినీళ్ల టెంట్లు, మెడికల్ కిడ్స్ అందుబాటులో ఉంచాలి. 6) చేసిన పనికి 15 రోజుల్లో డబ్బులు చెల్లించాలి. 7) పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు కూలి 600 కు పెంచాలి. 8 ) సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలి. ఈ 8 డిమాండ్లను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు, వ్యవసాయ కార్మిక, సిఐటియు సంఘాల నాయకులు బాణాల కృష్ణమాచారి, సజ్జా నాగేశ్వరరావు, కొర్ర కొప్పు ఇర్మియ, చెంగల తిరుపతమ్మ, షేక్ యాకూబ్ అలీ, గరిడేపల్లి సీతారాములు, గరిడేపల్లి సుబ్బారావు, రుద్రాక్షల వెంకటాచారి, సత్తెనపల్లి మాధవి, షేక్ ఖాదర్ బి, బాణాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితుడు కుటుంబానికి అండగా నిలిచిన క్లాస్మేట్స్

**కుమార్తె వివాహానికి రూ. 33650 రూపాయలు ఆర్థిక సహాయం అందజేత**



చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 1

చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుకున్న 1996-97 టెన్త్ క్లాస్ బ్యాచ్ లో పదవ తరగతి వరకు తమతోపాటు చదువుకున్న మాధగౌని లాల్ స్వామి గౌడ్ (అమ్మాయి పల్లి ) కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతనికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. సం, 2026 జూలై 2వ తేదీన తమ క్లాస్మేట్ కూతురు అయిన స్పందన మ్యారేజ్ ఉన్నందున, మాదగౌని లాల్ స్వామి క్లాస్మేట్స్ మిత్రులు అందరూ కలిసి రూ,, 33650/- ముప్పై మూడు వేల ఆరు వందల యాభై రూపాయలు అతని భార్య మాధగౌని లక్ష్మీ కి ఇవ్వటం జరిగింది. అలాగే తమ బ్యాచ్ లో ఎవరైనా అనారోగ్యంగా వున్నా, వారి పిల్లల పై చదువులకు అవసరం అయినా, వారి కుటుంబ పరిస్థితిని బట్టి సహకారం అందిస్తామని, క్లాస్ మెంట్స్ అంటే ఒకే బ్యాచ్ లా కాదు ఒకే కుటుంబం లా ఉండాలని అన్నారు. ఆర్థిక సహాయం అందించిన అందరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. క్లాస్మేట్ మిత్రులు మాట్లాడుతూ మాధగని లాలు స్వామి గౌడ్ మా మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి శంకర్, బచ్చలకూర స్వామి, బాబు, వెంకటేష్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్, బాల చంద్రుడు పాల్గొన్నారు.

# శ్రీ గురుపూజోత్సవ ఆహ్వానము

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 01 :**

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ కరినగర్ వారి ఆధ్వర్యంలో జరిగే గురు పూజోత్సవం సందర్భంగా దేశ వైభవానికి నిరంతరం దీక్షా బద్ధులమై తనువు, మనసు ధనము అన్నీ తల్లికే సమర్పించడం మన కర్తవ్యం. ఈ భావనను జాగృతం చేయడమే శ్రీ గురుపూజోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అని ఈ ఉత్సవానికి మిమ్ములను సాదరంగా ఆహ్వానిస్తున్నామని నగర సంఘ సరాలక్ హనుమాన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథి గా పెద్ది విద్యాసాగర్ , ప్రధాన కార్యదర్శి, వైశ్య సేవా కేంద్రం, కరీంనగర్ మరియు వక్త: ఆదరణీయ శ్రీరాం భరత్ కుమార్ , క్షేత్ర ప్రచారక్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ, దక్షిణ మధ్య క్షేత్రం హాజరు కానున్నారు. గురువారం 02.07.2026 రాత్రి. 8.00 గంటలకు లి మైత్రి కన్వెన్షన్, నాలుగో అంతస్తు,కిసాన్ నగర్, కరినగర్ లో జరగనుందని, ఇట్టి కార్యక్రమానికి పది నిమిషాలు ముందు రాగలరని హనుమాన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# బ్రెయినీ స్టార్స్ స్కూల్ లో డాక్టర్స్ డే సంబరాలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



డాక్టర్స్ డే సందర్భంగా బ్రెయినీ స్టార్స్ స్కూల్ విద్యార్థులు. నగరంలోని డాక్టర్స్ నీ కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది సహకారనగర్ లో కల బ్రెయినీ స్టార్స్ మాంటిసోరి స్కూల్ విద్యార్థులు స్థానిక ప్రముఖ గైనోకాలజిస్ట్ డా బొల్లికొండ శ్రీదేవి ని, డా డి ఎస్ ఎల్ ఆనంద్ జనరల్ ఎమ్ డి కార్డియాలజిస్ట్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ జైనుల్ పాషా మాట్లాడుతూ కరోనా సమయం లో డాక్టర్ లు చాలా బాగా పని చేశారని , వీరంతా కలిసి ప్రపంచని ఈ మహమ్మారి నుంచి కాపాడారాని, వీరంతా హీరో లు అని అన్నారుఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో శైలజ , నీలిమ మాధవి , , ప్రశాంతి, నాగమణి, అబ్బాసీ, సుష్మిత, కళ్యాణి, మనవీత, ఆమేరా హర్షవర్ధన్, మణిదీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో 'ఆపరేషన్ రోప్'

## ఫుట్‌పాత్‌ల పై ఆక్రమణల తొలగింపు



**కోదాడ, జూలై 01 (మీడియా టుడే)–:** కోదాడ పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు, పాదచారుల భద్రత కొరకు కోదాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం 'ఆపరేషన్ రోప్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ సిబ్బంది సహకారంతో కోదాడలోని రంగ థియేటర్ చౌరస్తా నుండి సూర్యాపేట రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి ఏర్పాటు చేసిన నెట్టుడు బండ్లు (పుష్ కార్ట్స్), ఇతర దుకాణాలను పూర్తిగా తొలగించడం జరిగింది. భవిష్యత్తులో వ్యాపారులు మళ్లీ ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా ఉండేందుకు వీలుగా దుకాణాల ముందు స్పష్టమైన 'రెడ్ లైన్' (ఎరుపు గీత) గీశారు. వ్యాపారస్తులు ఎవరూ కూడా ఈ రెడ్ లైన్ దాటి ముందుకు రాకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్ల విస్తరణకు ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.

# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే.




**మణుగూరు, జూలై 1( మీడియా టుడే):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మణుగూరు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో 100 పడకల ఆస్పత్రి, శివలింగాపురం పిహెచ్ సీ వైద్యులను బుధవారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ... ఏజన్సీ ప్రాంత ఏరియాలలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించి ఇక్కడి ప్రజలకు అందుబాటులో ఉంటున్న వైద్యుల సేవలు గుర్తు చేశారు. సమాజానికి నిరంతరం నిస్వార్ధ సేవలందిస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రధాన భూమిక పోషిస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివన్నారు. సేవాభావంతో పనిచేసే ప్రతి వైద్యుడు సమాజానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు దోసపాటి నాగేశ్వరరావు, ఐపిసీ లు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథగుప్తా, చిట్టూరి శేషుబాబు, వాసవీ క్లబ్ ప్రతినిధులు వడియాల ప్రభాకర రావు, గౌరీ శంకర్, సుగ్గల సూర్యం, మోహన్ రావు, సముద్రాల కృష్ణమూర్తి, వనమా లక్ష్మీనారాయణ గుప్తా తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ ఓటరు నమోదు తప్పనిసరి: కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్



**ఇబ్రహీంపట్నం,జూలై1(మీడియా టుడే)** రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ జీహెచ్ఎంసీ డివిజన్ 54లో ఎస్ఐఆర్ ఓటరు నమోదు కార్యక్రమంపై ఆదిభట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్ఓల బృందంతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజలకు ఎస్ఐఆర్ నమోదు ప్రాముఖ్యతను వివరించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ప్రవీణ్ గౌడ్ తెలిపారు. ప్రతి ఒక్కరికి ఒక ఓటు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు.అధికారులు కూడా ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించి, స్థానిక ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలకు అవసరమైన సూచనలు అందిస్తూ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# బాలాజీనగర్‌లో ఘనంగాఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## ఎల్ హెచ్ ఎస్ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు, బెల్లయ్య నాయక్ సేవలను కొనియాడిన నాయకులు



**కోదాడ, జూలై 01 (మీడియా టుడే)–:** ఎల్‌హెచ్‌పీఎస్ (లంబాడా హక్కుల పోరాట సమితి) ఆవిర్భావ దినోత్సవంతో పాటు సంస్థ ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపకుడు జాతీయఅధ్యక్షుడు బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలను బాలాజీనగర్‌లో గిరిజన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోటియా నాయక్ సంస్థ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో కోటియా నాయక్ మాట్లాడుతూ, మా తండాలో.. మా రాజ్యం అనే నినాదంతో సాగిన ప్రత్యేక గ్రామపంచాయతీ ఉద్యమం గిరిజనుల్లో చైతన్యం నింపిందని అన్నారు. ఆ ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ సాధ్యమైందని పేర్కొన్నారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ఎల్‌హెచ్‌పీఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యా సంస్థ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ఎమ్మెస్ విద్యా సంస్థ సి ఓ సేకు శీనుబానోతు నందలాల్ (ఎల్‌హెచ్‌పీఎస్ కార్యదర్శి), రాజు నాయక్, రవి నాయక్, సైదా నాయక్ (ఉపాధ్యక్షుడు), నిఖిల్, నాగేంద్ర, తిరుమల్, చాంద్ పాషా, సతీష్, కృష్ణ, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రాంజీ బిల్లును వెంటనే రద్దు చేయాలి.. మద్దాల

**చట్టాలకు మతాల పేర్లు చోదించవద్దు -గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన**



**మీడియా టుడే ఎర్రుపాలెం:** గ్రామీణ పేదల జీవనోపాధికి ఆధారమైన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని రైతు కార్మిక సంఘాల జిల్లా నాయకులు దివ్వేల వీరయ్య, మద్దాల ప్రభాకర్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం సి ఐ టి యు నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కోట్లాది నిరుపేద కుటుంబాలకు ఉపాధి, ఆదాయ భరోసా కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని అమలుపరచడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి అవలంబిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని దినాలను తగ్గించటం నిధులు విడుదల జాప్యం, కూలీలకు వేతనాలు ఆలస్యంగా చెల్లించడం వంటి పలు చర్యల వల్ల గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అసహన వ్యక్తం చేశారు, ఈ క్రమంలో వి బిజీ రాంజీ బిల్లు అమల్లోకొస్తే గ్రామీణ ఉపాధి వ్యవస్థ మరింత దెబ్బ తినే ప్రమాదం ఉందని, పేదలు వ్యవసాయ కార్మికులు చిన్న రైతులు జీవనోపాది పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆవేదన చెందారు. ప్రజల అభిప్రాయము పరిగణలోకి తీసుకోకుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. పేద ప్రజలు ఉపాధి పొందటాన్ని ప్రాథమిక హక్కుగా గుర్తించాలన్నారు. కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలపై భారాన్ని పూర్తిగా తొలగించి, పాద పద్ధతి ప్రకారం కేంద్రం 90 శాతం రాష్ట్రం 10% ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. ప్రజాస్వామ్య దేశమని వల్లమాలిన ప్రేమ చూపి మీరు చట్టాలకు మతాల పేర్లు జోడించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు గ్రామస్ జోగయ్య దూదిగం బసవయ్య, కన్నెబోయిన శ్రీనివాసరావు, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్ లాల, కూడెల్లి నాగేశ్వరావు, కొట్టేటి వెంకటనారాయణరెడ్డి, నక్క పుల్లారావు, సుందర్రావు, సత్యనారాయణ ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 01** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూలై ఒకటి నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు . ఈ మేరకు బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ కార్యదర్శుల పై చర్యలు తప్పవు

## జిల్లా పంచాయతీ అధికారి కె. కల్పన

**మీడియా టుడే న్యూస్,గీసుకొండ, జూలై 01** మండలంలోని కొనాయమాకుల, విశ్వనాథపురం,కొమ్మాల గ్రామాల్లో డీపీఓ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వాణిజ్య సంస్థలకు నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పన్నుల విదింపు చేయాలని,నాలుగు రకాల చెత్త బుట్టలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తప్పవనీ, గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని జిల్లా పంచాయతీ అధికారి కె. కల్పన హెచ్చరించారు. బుధవారం ఆమె డివిజనల్ పంచాయతీ అధికారి వేదవతి తో కలిసి గీసుకొండ మండల పరిధిలోని కొనాయమాకుల, విశ్వనాథపురం,కొమ్మాల గ్రామ పంచాయతీలలో ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరుగుతున్న గ్రామ అభివృద్ధి,పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులు, వ్యాపార నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో డీపీఓ కల్పన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల స్వయం సమృద్ధికి, ప్రగతికి నిబంధనల అమలు ఎంతో కీలకమన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు.

**ట్రేడ్ లైసెన్స్ లేకుంటే షాపులు సీజ్!**

గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి వాణిజ్య,వ్యాపార లావాదేవీలు నిర్వహించినా తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ (వ్యాపార అనుమతి పత్రం) కలిగి ఉండాలని డీపీఓ స్పష్టం చేశారు.అనుమతులు లేకుండా వ్యాపారాలు చేయడం ముమ్మాటికీ చట్ట విరుద్ధమన్నారు.చిన్న,పెద్దవ్యాపార సంస్థలు, దుకాణాలు, కమర్షియల్ లావాదేవీలు నిర్వహించే వారంతా తక్షణమే సంబంధిత గ్రామ పంచాయతీల నుంచి ట్రేడ్ లైసెన్స్ పొందాలని ఆదేశించారు.లైసెన్స్ లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తే పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం దుకాణాలను సీజ్ చేయడంతో పాటు, భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.వ్యాపారులు తమ లైసెన్స్ ఫీజులను సకాలంలో చెల్లించి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కోరారు.నూతన చట్టం ప్రకారం కమర్షియల్ పన్నుల విధింపుగ్రామ పంచాయతీల ఆర్థిక పురోగతి, ఆదాయ వృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.గ్రామాల్లోని కిరాణం షాపులు,రైస్ మిల్లులు, పెట్రోల్ పంపులు,ఫంక్షన్ హాళ్లు,హోటళ్లతో పాటు అన్ని రకాల కమర్షియల్ మాల్స్‌కు నూతన పంచాయతీ రాజ్ యాక్ట్ ప్రకారం టాక్స్ అసెస్‌మెంట్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సక్రమంగా,నిబంధనల ప్రకారం పన్నులు వసూలు చేసి పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని స్పష్టం చేశారు.నాలుగు రకాల చెత్త బుట్టలపై అవగాహన కల్పించాలి.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు,శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాల నిర్వహణ కోసం ప్రజల్లో విస్తృత చైతన్యం తేవాలని డీపీఓ పిలుపునిచ్చారు .గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్త, హాని కరమైన వ్యర్థాలు,ఈ–వ్యర్థాలను వేరు చేయడం కోసం నిర్దేశించిన నాలుగు రకాల చెత్త బుట్టల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు.ప్రతి ఇల్లు,వ్యాపార సంస్థల నుండి చెత్తను విడివిడిగా సేకరించేలా పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రజలు కూడా పూర్తి స్థాయిలో సహకరించాలని ఆమె కోరారు.



**నిర్లక్ష్యం వహిస్తే కార్యదర్శులపై చర్యలు తప్పవు**

గ్రామాల్లో వర్షాకాలం నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుధ్య నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు ప్రతిరోజూ ఉదయాన్నే గ్రామాల్లో పర్యటించి,పారిశుధ్య పనులను స్వయంగా పర్యవేక్షించాలన్నారు.మురుగు కాల్వల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం,దోమల నివారణకు ఫాగింగ్ చేయడం వంటి పనులను నిరంతరం చేపట్టాలన్నారు.విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా,పారిశుధ్య నిర్వహణ లోపించిన సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులపై శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని డీపీఓ కల్పన హెచ్చరించారు.ఈ కార్యక్రమములో గీసుకొండ ఇంచార్జి ఎంపీఓ టి. శేషాంజన్ స్వామి, కొనాయమాకుల, కొమ్మాల సర్పంచులు వజ్ర రాజు, కన్నెబోయిన యమున ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు రామారావు, శ్రీధర్,మురళీ కృష్ణ,ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఈహెచ్ఎస్ ద్వారా పెన్షనర్లకు వైద్యసాయం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా పెన్షనర్లకు వైద్యసాయం త్వరలోనే సాకారం అవుతుందని, ఆసుపత్రులు, వివిధ వ్యాధులకు ప్యాకేజి నిర్ణయించాల్సి ఉందని ఈహెచ్ సిటి సభ్యులు, ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు తెలిపారు.బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)జిల్లా కార్యాలయం కృషిభవన్ లోజిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సైదులు నగదు రహిత వైద్యం ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్ల చిరకాల కోరిక, అది త్వరలోనే అమలులోకి వస్తున్నదని, అనేక




అనుమానాలు, చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని త్వరలోనే పరిష్కరించుకొని ముందుకు పోదాం అన్నారు. హెల్త్ స్కీమ్ ప్రీమియంగురించి ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఇంకా ఏమైనా అనుమానాలు, సమస్యలు ఉంటే నా దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషిచేస్తానని దేవరకొండ సైదులు తెలిపారు.సమావేశానికి అధ్యక్షత వహించిన ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ.. అవకతవకలు లేకుండా పెన్షనర్లకు అవసరమైన వైద్యం ఈహెచ్ఎస్ ద్వారా అందేలా చూడాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పెన్షనర్లు మరియు జిల్లా గ్రంథాలయ సంస్థలో పనిచేసిన పెన్షనర్లకు కూడా ఈహెచ్ఎస్ లో భాగస్వాములు చేయాలని కోరారు.ఫ్యామిలీ మరియు సర్వీస్ పెన్షన్ తీసుకుంటున్న పెన్షనర్లకు, భార్యాభర్తల పెన్షనర్లకుఒక ప్రీమియం మాత్రమే మినహాయించాలని, ప్రీమియం మినహాయింపులు, వైద్య చికిత్సల ఖర్చులు పారదర్శకంగా ఉండాలని, ప్రాణాంతక వ్యాధుల చికిత్సకు పూర్తిస్థాయిలో అనుమతించాలని పరిశపుల్లయ్య తెలిపారు.సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్,ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, కార్యదర్శి తాడిఅంజలి, కనపర్తి నాగప్రసాద్ తోపాటువైకమల ,చీదిరాలవెంకటేశ్వర్లు,ఆదినారాయణ, హమీద్, సుధాకర్, అబ్దుల్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

**- పారదర్శక జాబితా రూపకల్పనకు సమన్వయంతో పనిచేయాలి: ఈఆర్ఓ బి. రాహుల్**

**మణుగూరు, జూలై 1( మీడియా టుడే):** భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), సూపర్వైజర్లకు పూర్తి సహకారం అందించాలని పినపాక నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు.బుధవారం మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ షెడ్యూల్, సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమైందని, బీఎల్ఓలు, సూపర్వైజర్లు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఒక్క అర్హ ఓటరు కూడా మిగిలిపోకుండా ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ఓటరు జాబితాలో పేర్లు ఉన్నవారు శాశ్వతంగా వలస వెళ్లారా, మరణించారా, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉన్నాయా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖుల వివరాల మ్యాపింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే ఓటీపీని ఇతరులతో పంచుకోవడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ఎస్ఐఆర్--2026 షెడ్యూల్‌ను వివరిస్తూ, ఇంటింటి సర్వే జూన్ 25 నుంచి జూలై 24 వరకు, ముసాయిదా ఓటరు జాబితా జూలై 31న ప్రచురిస్తారని



తెలిపారు. క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు, విచారణ, ధ్రువీకరణ ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు నిర్వహించి, తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఎన్నికల డీటీ గోపి, ఆర్ఐలు రామారావు, రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో బుధవారం రోజు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధువరులను ఉమాదేవి – యుగేందర్ నాయక్ ; చంద్రకళ – నరేష్ నాయక్ మరియు రాజశేఖర్ గౌడ్ – తేజస్వినిలను ఆశీర్వదించారు.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.






# వీబీజీ రామ్ జీ పథకం అమలును ఉపసంహరించుకోవాలి

**మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలి**

**అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకెఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి**



**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** వీ బీ జీ రామ్ జీ పథకాన్ని జూలై 1 నుండి అమలు చేసే నిర్ణయాన్నిబేశరతుగఉపసంహరించుకోవాలని,యదావిధిగా మహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టంను కొనసాగించాలని లేనట్లయితే ఉపాధి హామీ పథకం మీద ఆధారపడి జీవిస్తున్న ఉపాధి హామీ కూలీలను, రైతాంగాన్ని, ప్రజలను తదితర వర్గాలను కూడగట్టి పెద్ద ఎత్తున పోరాడాల్సి ఉంటుందని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్)రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి కేంద్ర బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.జూలై 1 నుండి వీబీజీ రామ్ జీ పథకాన్ని అమలు చేయడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతుకూలీ సంఘం(ఏఐకెఎంఎస్) జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఏఐకెఎంఎస్ జిల్లా కార్యవర్గం వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ, మహత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేయడంలో భాగంగానే బీజేపీ కుట్ర పూరితంగా వీబీజీ రామ్ జీ కొత్త పథకాన్ని తెచ్చిందని స్పష్టం చేశారు.ఉపాధి హామీ పథకం నుండి కూలీలను తప్పించే ప్రయత్నం చేస్తున్న బీజేపీ మోడీ ప్రభుత్వం అనేక సాంకేతిక కారణాలు ముందుకు తెస్తుందని అన్నారు .సంవత్సరానికి వంద నుండి125 రోజులకు పెంచుతున్నామని గొప్పగా చెపుతున్న బీజేపీ సంవత్సరంలో 60 రోజులు వ్యవసాయ పనుల సందర్భంగా ఉపాధి పనిని బంద్ పెట్టడం జరుగుతుందని,ఇక పెంచిందేముందని ప్రశ్నించారు. ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ మాట్లాడుతూ రైతు ప్రయోజనాలు ముఖ్యమని చెప్పుకుంటున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో విత్తనాలు, ఎరువులు పురుగు మందులు సరఫరా చేయడంలో విఫలం అవుతున్నాయని, మరీ ముఖ్యంగా యూరియా కొనుగోలుకు సంబంధించి యాప్ ను తేవడం వలన రైతులు అయోమయానికి గురవుతున్నారని యూరియాను కొనలేక పోతున్నారని,వెంటనే యూరియా యాప్ ను తీసేయాలని డిమాండ్ చేశారు.ఏఐకెఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల సోమయ్య, చిరబోయిన రాజయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ సగానికి పైగా రైతులకు వర్తించేనే లేదని అన్నారు.రైతు భరోసా ఇకవేస్తాం అగగో వేస్తాం అని ఊరించడమే తప్ప అమలు చేసింది లేదని అన్నారు. పెండింగ్ లో ఉన్న పాల రైతుల బిల్లులను పూర్తిగా విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్,జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి అంజయ్య,జిల్లా నాయకులు తమ్మడి రమేష్, వంగాల మధు సూదన్ రెడ్డి,కడకంచి బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు దేవుడితో సమానం

**మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్**



**మీడియా టుడే,జూలై 01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు డాక్టర్లను బుధవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్,పలువురు కౌన్సిలర్లు స్థానిక డాక్టర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఆలేరు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ స్వప్న రాథోడ్ తో పాటు డ్యూటీ డాక్టర్ మరియు ప్రైవేటు డాక్టర్లు కె.ప్రభాకర్, ప్రతాప్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బాలమణి భాస్కర్ మాట్లాడుతూ వైద్యో నారాయణ హరి అంటే వైద్యుడు శ్రీమహావిష్ణువుతో సమానమని అన్నారు.ప్రాణం పోసే శక్తి ఆ భగవంతుడిది అయితే పోతున్న ప్రాణాన్ని నిలబెట్టి తిరిగి సరికొత్త జీవితాన్ని ఇచ్చే దేవుడు వైద్యుడని ఆమె అన్నారు. సాధారణ మనిషి తన కుటుంబం కోసం ఆలోచన చేస్తే వైద్యుడు మాత్రం ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఆలోచన చేస్తాడని రాత్రనకా పగలనకా పండుగ ఆనక ప్రజల ఆరోగ్యమే తన శ్రేయస్సుగా పనిచేస్తున్న డాక్టర్లలందరికీ అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.కరోనా కాలంలో ప్రతి ఒక్కరు తలుపులు మూసుకొని ఇంట్లో కూర్చుంటే ఒక్క డాక్టర్ మాత్రమే తలుపులు తెరిచి ప్రజల ఆరోగ్యం కోసం ప్రాణాలకు తెగించి పని చేసిన గొప్ప వైద్యులని వారి సేవకు వెలకట్టలేమని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, యాట శివ,పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్,మల్లెల సరిత శ్రీకాంత్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి

**వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి - ప్రజా సంఘాల డిమాండ్**

**కోదాడ, జూలై 01 (మీడియా టుడే)-:** కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని నూతనంగా చేపట్టబోతున్న వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శరభంద రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాడ పట్టణంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విబిజీరాం జి చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజులై 1 నుండి విబిజి రాం జి చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది . కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పోరాడి వామపక్షాలు మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసింది . వి బీ జి రామ్ జి చట్టాన్ని తెచ్చింది. 125 రోజులు పని దినాలను ప్రచారం చేస్తున్నారని వారన్నారు. కానీ నిధులు కేటాయింపు బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నది. గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది దానిలో 40% కోత పెట్టి 60 శాతం మాత్రమే ఇస్తారట. 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్తున్నారు. వ్యవసాయ పనుల సీజన్ లో 60 రోజులు పని బంద్ చేయాలని కొత్త చట్టంలో ఉన్నది. కనీస వేతనాలు గురించి కొత్త చట్టంలో పేర్కొనలేదు. ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయాలి ఫోటోలు అప్లోడ్ అయితేనే వేతనాలు వస్తాయి లేకపోతే రావు. పని గ్రామపంచాయతీ ఎంపిక చేసే అవకాశం దీనిలో లేదు. కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికి ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తారు . మెట్లు అసిస్టెంట్లు కొత్త చట్టం అమలు అయితే కొనసాగే అవకాశం ఉండదు వారి ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉంది . కూలీల పని హక్కును హరించే కొత్త చట్టాన్ని మన గ్రామంలో లేదా మండలంలో అమలు చేయకుండా ఎదుర్కోవాలని ఈ పోరాటంలో కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు ప్రజలు కలిసి రావాలని వారన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు ప్రజాసంఘాల నాయకులు నక్క గోపి, మరియన రామారావు, సత్తిరెడ్డి సాయికుమార్, జంగపల్లి శ్రీను, బొల్లం సైదులు సిద్దెల రాంబాబు, కే వెంకటేశ్వర్లు, బి శ్రీను, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నంబావి మండల కేంద్రంలో రెండు బైకులు డీ ముగ్గురికి తీవ్ర గాయాలు

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 1**




చిన్నంబావ మండలం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో వీపనగండ్లకు చెందిన నరసింహ మరియు కోడేరు కు చెందిన నరేందర్,గణేష్ ఈ ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు సమాచారం అందుకున్న చిన్నంబావి మండల 108 అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను సంఘటనా స్థలం నుండి వీపనగండ్ల గవర్నమెంట్ ఆసుపత్రి కి తరలించడం జరిగిందని అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి . శ్రీధర్ పైలట్. రాఘవేంద్ర తెలిపారు.

# స్థానికులకు యాదగిరి శ్రీ లక్ష్మినరసింహస్వామి ట్రస్టు బోర్డులో అవకాశం లేకపోవడం విడ్డూరం

**బడా వ్యాపారవేత్తలకు,సీఎం రేవంత్ రెడ్డికి అనుకూలంగా**

**ఉన్న వ్యక్తులకు ట్రస్టు బోర్డులో పేర్లా!**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య**



**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ట్రస్టు బోర్డులో స్థానికులకు అవకాశం లేకపోవడం విడ్డూరమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడా వ్యాపార వేత్తలకు, సీఎం రేవంత్‌రెడ్డికి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ట్రస్టు బోర్డులో పేర్లు ప్రకటించారని విమర్శించారు. రాష్ట్రంలో అతి పెద్ద దేవాలయమైన యాదగిరీశుడి ఆలయ అభివృద్ధికి స్థానికులు ఎంతో మంది భూములు ఇచ్చారని, అంతే కాకుండా గత కొంత కాలంగా ట్రస్టు బోర్డులో చోటు వస్తుందని ఎంతో మంది స్థానికులు ఆశ పడ్డారన్నారు.కానీ స్థానికులకు చోటు కల్పించకుండా సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. స్థానికులతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎంపీలకు సైతం చోటు లేకపోవడం బాధకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అనుకూలంగా, డబ్బులు అధికంగా ఉన్న వ్యక్తులకు మాత్రమే ట్రస్టులో చోటు ఉందని, దేవస్థానం అభివృద్ధిపై ఎలాంటి అవగాహన లేని వ్యక్తులను నియమించడం ఏమిటన్నారు.ఈ సమావేశంలో తోటకూరి బీరయ్య, ఒగ్గు బిక్షపతి, సిరికొండ సత్యనారాయణ, ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మేడి స్వామికి జీవన్ రక్షక్ పురస్కారం-2026 అందజేత

**అవార్డు అందజేస్తున్న సినీ రాజకీయ నాయకులు డాక్టర్ బాబూమోహన్**



**మీడియా టుడే,జులై 01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన యువ జర్నలిస్ట్ రక్త దాత మేడి స్వామికి హైదరాబాద్ రవీంద్రభారతిలో డాక్టర్స్ డే సందర్భంగా జీవన్ రక్షక్ పురస్కారం అవార్డు–2026 సినీ యాక్టర్ మాజీ ఎమ్మెల్యే రాజకీయ నాయకులు డాక్టర్ బాబూమోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో రక్త దాతగా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అందిస్తున్న విశేష సేవలను గుర్తుంచి.ఈ పురస్కారం చేసినట్లు మేడిది సుబ్బారావు ట్రస్ట్ మరియు పీపుల్ మీడియా పాయింట్ వారు తెలిపారు.

# గీతా వెంకన్న సతీ -వియోగం పట్ల ఎంపీ వద్దిరాజు సంతాప ప్రకటన




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** త్రీ టౌన్ ఖమ్మం నగరంలో ప్రముఖ వ్యాపారవేత్త మలిశెట్టి వెంకటేశ్వర్లు (గీతా వెంకన్న) సతీమణి జయమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.జయమ్మ అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు.ఆమె అకాల మృతి బాధాకరమని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.ఆమె భర్త వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు,స్వర్గీయ జయమ్మ ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ఇంటర్ విద్యార్థి మృతి

**- చేవెళ్ల షాబాద్ చౌరస్తా వద్ద విషాదం**



**చేవెళ్ల, జూలై 1(మీడియా టుడే):** ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన చేవెళ్ల మండల పరిధిలోని షాబాద్ చౌరస్తా వద్ద బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కందవాడ గ్రామానికి చెందిన శేరి సాత్విక్ రెడ్డి (19) స్వామి నారాయణ గురుకుల్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. రోజు మాదిరిగానే బుధవారం ఉదయం కళాశాలకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలుదేరి చేవెళ్లలోని షాబాద్ చౌరస్తా వద్ద రోడ్డు పక్కన వేచి ఉన్నాడు. అదే సమయంలో తాండూర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టూ 09 ౭ 8119) అదుపుతప్పి సాత్విక్ రెడ్డిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తగాయాలైన సాత్విక్‌ను వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి బాబాయి శేరి సాయి రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వీరాపురం ఇసుక రీచ్ వివాదం: పీఓ హామీతో నిరాహార దీక్ష విరమణ



**పినపాక జూలై 01(మీడియా టుడే ):** వీరాపురం ఇసుక రీచ్ వివాదానికి న్యాయమైన పరిష్కారం, రెండు ఆదివాసి సొసైటీలకు సమన్యాయం కల్పించడం, ఆదివాసుల జీవనోపాధిని పరిరక్షించడం వంటి డిమాండ్లతో శ్రీగిరి లక్ష్మి సొసైటీ సభ్యులు చేపట్టిన నిరాహార దీక్ష బుధవారం ముగిసింది. టీజీఎండీసీ (పీఓ) సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారం నుంచి పది రోజుల్లోగా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అలెం కోటి మాట్లాడుతూ, ఆదివాసుల సమస్యలపై స్పందించి హామీ ఇచ్చిన టీజీఎండీసీ (పీఓ)కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఇచ్చిన హామీని నిర్ణీత గడువులో అమలు చేసి వీరాపురం ఇసుక రీచ్ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.రెండు ఆదివాసి సొసైటీలకు న్యాయబద్ధంగా సమన్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆదివాసుల మధ్య విభేదాలు తొలగించి ఐక్యతను కాపాడే విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.అధికారుల హామీపై విశ్వాసంతో ప్రజాస్వామ్యబద్ధంగా నిరాహార దీక్షను విరమించామని శ్రీగిరి లక్ష్మి సొసైటీ సభ్యులు తెలిపారు. తమ ఉద్యమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హామీలు అమలు కాకపోతే చట్టబద్ధమైన, శాంతియుత ప్రజాస్వామ్య మార్గాల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# యాదగిరిగుట్ట పిఎసీఎస్ చైర్మన్ ఇమ్మిడి రామిరెడ్డికి మల్లాపురం రైతు సంఘం సన్మానం




**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ కేంద్రంలో పశుదాన కొనుగోలు కేంద్రంను ప్రారంభించినందున సభలో మరోసారి చైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఇమ్మిడి రామిరెడ్డికి మల్లాపురం రైతు సంఘం సన్మానం చేయడం జరిగింది.రైతుల పక్షాన యూరియా యాప్ వల్ల పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ యాప్ ను ఎత్తి వేయాలని ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కర్రె చంద్రశేఖర్, రైతు సంఘం నాయకులు కర్రె శ్రీహరి, ముదిరాజ్ సంఘం నాయకులు చెక్క నర్సింహలు ముదిరాజ్, కురుమ యూత్ అధ్యక్షులు మోటే శేఖర్ కురుమ, గౌడ సంఘం నాయకులు శిఖ శ్రీకాంత్ గౌడ్,కంకల మధు,ఎర్ర అమరేందర్,కళ్లెం సంజీవులు, చౌట అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం పాల సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా రెండవ పర్యాయం ఎన్నికైన కొప్పుల వెంకట్ రెడ్డి



**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం కొండాపురం గ్రామం బుధవారం రోజు జరిగిన పాల కేంద్రం చైర్మన్ గా కొప్పుల వెంకట్ రెడ్డి(మదర్ డైరీ కొనుగోలు కేంద్రం)రెండవ పర్యాయం ఏకగ్రీవంగా కొప్పుల వెంకటరెడ్డిని సభ్యులు అందరి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.పాలకవర్గంలో 8 మంది డైరెక్టర్లను సభ్యులు ఏకగ్రీవంగా రఘుపాల్ రెడ్డి,రాజిరెడ్డి, బిక్షపతి,కిష్టయ్య, మల్లారెడ్డి, నరేష్,స్వామి, సత్తిరెడ్డిలను ఎన్నుకున్నారు. ఎన్నికైన పాల సంఘం పాలకవర్గం పాడి రైతులకు,గ్రామ ప్రజలకు, ధన్యవాదాలు తెలియజేయండం జరిగింది.

# ఆలేరు పట్టణంలో కోతుల బెడదను నివారించనున్న మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్



**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో చాలా సంవత్సరాల నుంచి ప్రజలు, ప్రయాణికులు,వ్యాపారస్తులు కోతుల బెడదతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గత నాలుగు రోజుల నుండి కోతులు పట్టే వారితో కోతులను పట్టి, వాటిని అటవీ ప్రదేశంలో విడిచి పెట్టే విధంగా కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలు ఇబ్బందులు తొలగించడానికి మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చడానికి కృషి చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, యాట శివ,పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్,మల్లెల సరిత శ్రీకాంత్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి, పాల్గొన్నారు.

# డబల్ బెడ్రూం ఇళ్ళు మార్కండేయ కాలనీలో నీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్



**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో డబుల్ బెడ్ రూమ్ మరియు మార్కండేయ కాలనీ ప్రజలు చాలా రోజుల నుంచి నీటి సరఫరా సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆలేరు మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణి భాస్కర్ దృష్టి తీసుకురాగా,వారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో బుధవారం రోజు స్థానిక కాలనీవాసుల నుండి బోరు లీజుకు తీసుకొని నూతన మోటర్ బిగించి కాలనీవాసుల నీటి సమస్యలు తీర్చడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,కౌన్సిలర్లు పస్తం ఆంజనేయులు,పాషికంటి సంపత్,జూకంటి సంపత్,ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగర్ రెడ్డి,కాలనీవాసులు పాల్గొన్నారు.చాలా సంవత్సరాల నుండి నీటి సరఫరా విషయంలో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల సమస్యలు తీర్చిన చైర్పర్సన్ కి, పాలకవర్గానికి, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మీడియా టుడే

గురువారం, జూలై 2, 2026

## మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,విబిజీ రామ్ జీ సిబ్బందితో సమీక్ష సమావేశం

**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, విబిజీ రామ్ జీ మండల సిబ్బంది, క్షేత్ర సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనమహోత్సవం మరియు ఇతర అంశాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జె రాములు నాయక్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడంటం కోసం మొక్కలు నాటుదాం ప్రకృతిని కాపాడుకుందాం భవిష్యత్తును సురక్షితంగా చేసుకుందామని అన్నారు. పర్యవరణంపైన గ్రామాల్లో ప్రజలకు అవగాహన కలిపించి విబిజీ రామ్ జీలో మునగ తోటలు,అరకు చెట్లు, పండ్ల మొక్కలు,మొదలైన చెట్లు నాటి పెంచెగలగేలా ప్రోత్సాహించాలనీ సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 90రోజులు పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఎన్ శ్యామ్ కుమార్ గౌడ్, విబిజీ రామ్ జీ ఏపీఓ బి.రమేష్ గౌడ్, ఈసీ ఎస్ శ్రీనివాస్ గౌడ్, హౌసింగ్ ఏఈ రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శులు, విబిజీ రామ్ జీ క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## వైద్యుల సేవలు వెలకట్టలేనివి:దూడల సాగర్

**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బుధవారం రోజు వైద్యుల దినోత్సవం సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షులు దూడల సాగర్ మాట్లాడుతూ వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొలనుపాక గ్రామీణ వైద్యులు కట్కకం బాలనర్సయ్యను ఘనంగా సన్మానించి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరి విశ్వనాథం గౌడ్, మాసాపేట సోమరాజు, సంగు కిరణ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మన్నె సత్యనారాయణ రెడ్డిని యాదాద్రి శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి ధన్యావాదములు

**ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు నేత**

**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**



మహబూబ్ నగర్ జిల్లాలోని గురుకుంట అనే చిన్న గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించి కష్టపడి ఉన్నత చదువులు చదివి అంతర్జాతీయ ఫార్మా రంగంలో ఎన్నో విజయాలు స్వంతం చేసుకున్న పాలమూరు ముద్దుబిడ్డ , ఫార్మ దిగ్గజం , ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డికి యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రభుత్వం నియమించింది.నిత్యం సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించే గొప్ప మానవతావాది డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు నేత ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ఎం ఎస్ ఎన్ ల్యాబ్స్ అధినేత డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ఎంతో కష్టపడి ఎదిగిన వ్యక్తుల్లో ఒకరని మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఆయన మాలాంటి ఎంతోమందికి ఆదర్శమని అన్నారు . డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి ప్రత్యక్షంగా 20 వేలకు పై చిలుకు మందికి , పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న గొప్ప వ్యక్తి అని గతంలో రెడ్డీస్ ల్యాబ్ లో వారితో పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డిని నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి , ఉత్తమ్ కుమార్ రెడ్డికి , కొండా సురేఖకి , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి , పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ధర్మకర్తలుగా నియామకం అయిన అందరికి పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపారు .డాక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి సారధ్యంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కూడా అంతే స్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .

## నేటి నుంచి కొత్త గ్రామీణ ఉపాధి పథకం అమలు

**యాచారం,జూలై1(మీడియా టుడే)**



గ్రామీణ ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎదీ–+ =ూవీ + (వికసిత్ భారత్ -- గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) పథకం నేటి నుంచి అమల్లోకి వచ్చిందని ఎంపీడీవో రాధారాణి అన్నారు.మనరేగా స్థానంలో వచ్చిన ఈ పథకంలో ఉపాధి హామీ రోజులను 100 నుంచి 125 రోజులకు పెంచారు. రోజువారీ వేతనం కనీసం రూ.300కు తగ్గకుండా నిర్ణయించారు. బయోమెట్రిక్ హాజరు, జియో ట్యాగింగ్, డిజిటల్ పర్యవేక్షణతో పారదర్శకత పెంచనున్నారు. వేతనాలు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్నాయి.ఈ సందర్భంగా ఎంపీడీవో రాధారాణి ఈసీ, టీఏలతో కలిసి చౌదర్‌పల్లి గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అవెన్యూ ప్లాంటేషన్ పనులను రెండు ప్రాంతాల్లో పరిశీలించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదిలాబాద్ ఏఎంసి చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

**ఆదిలాలాబాద్ జూలై 01**



ఆదిలాబాద్ జిల్లాలోబుధవరాం జరిగిన పలు వివాహ వేడుకల్లో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించరు.నూతన వధూవరులు సుఖ సంతోశాలతో ఉండలని ఈ సందర్భంగా అయాన ఆకక్షించారు. అయాన వెంట డీసీసీ జనరల్ సెక్రటరీ దేవిదాస్ చారీ, ధర్మపురి చంద్రశేఖర్, మావల మండల అధ్యక్షులు కుదురుపాక సురేష్ కుమార్, ఎక్స్ జెడ్పీటీసీ రాందాస్ నాక్లే, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, దేవా రెడ్డి, కేశవ్ రెడ్డి, అమృత్, ఎస్కే ఆలిమ్, రేండ్ల రాజన్న, గౌతమ్, కొత్తపెల్లి అడెల్లు, గంగన్న, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో యువకుడి బలవన్మరణం

**రాయికల్-మీడియా టుడే-జూలై 1:**

జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయికల్ పట్టణంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం రామకృష్ణ(36) చాలా రోజుల నుండి మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో బాధపడుతూ మద్యానికి అలవాటు పడి ఇదే క్రమంలో తన ఇంటి సామాన్లు చిందర వందర పడేసి మద్యం మత్తులో జీవితంపై విరక్తితో బుధవారం తాడుతో మామిడి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుని భార్య కావ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

# విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయకుండా పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు,రైతు సంఘాల డిమాండ్



**మీడియా టుడే, జూలై01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకంగా ఉపయోగపడుతూ గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తూ తమ కుటుంబాల పోషణకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దుచేసి తీసుకువచ్చిన విబిజి రామ్ జీ చట్టాన్ని అమలు చేయకుండా పాత చట్టాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజు నుండి అమలు చేస్తున్న విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేయకుండా పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికీ మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు, పేదలు, అన్ని ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నా ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. నాడు దేశవ్యాప్తంగా అనేక సంఘాల పోరాటాల ఫలితంగా 2005 సంవత్సరంలో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చి గ్రామీణ పేదలు వారి కుటుంబాల పోషణకు ఉపాధి కల్పించిందని తెలిపారు. కరోనా కష్టకాలంలో ఈ చట్టం గ్రామీణ పేదలను ఆదుకున్న పరిస్థితి మనందరికీ తెలిసినదే అని అన్నారు. 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త జీవోలు తెస్తూ ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ కూలీలకు సరైన పని కల్పించ కుండ, డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతూ వస్తున్నదని తెలిపారు. గ్రామీణ కార్మికులకు హక్కుగా ఉన్న చట్టాన్ని ఎత్తివేయడానికి మరియు నాడు దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి గ్రామ స్వరాజ్యాలు ఏర్పడాలని, గ్రామీణ పేదలు అభివృద్ధి చెందాలని తన జీవితాంతం కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీని అవమాన పరుస్తూ వారి పేరుతో ఉన్న చట్టాన్ని రద్దుచేసి విబి–జి రామ్ జీ చట్టాన్ని తెచ్చారని విమర్శించారు. 125 రోజులు పని దినాలు కల్పిస్తున్నామని ప్రచారం చేస్తున్నారు కానీ పనులకు తగ్గ నిధులు కేటాయింపులు లేకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుండి తప్పుకున్నదని అన్నారు. గతంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 10 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తే ఇప్పుడు నూతన చట్టంలో 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేశారని, వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజులు పని బందు చేయాలని కొత్త చట్టంలో కొత్త రూల్స్ తెచ్చారు, కనీస వేతనాల గురించి కొత్త చట్టంలో పేర్కొనక పోగా ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ప్రతి కార్మికుడి, కార్మికురాలు ఫోటో తీసి ఆన్లైన్ లో అప్లోడ్ అయితేనే వేతనాలు చెల్లిస్తామని నిర్ణయం చేశారని గతంలో కూలీలకు పనిని గ్రామపంచాయతీలు గ్రామ సభల ద్వారా ఎంపిక చేసే అవకాశం ఉంటే నూతన చట్టంలో దీనిని కూడా రద్దు చేశారని కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికీ ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తామని కూడా నూతన చట్టంలో తెలిపారని ఈ నూతన చట్టం అమలు అయితే ఉపాధి హామీలో కీలకంగా పనిచేస్తున్న మెట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు మిగతా సిబ్బంది ఉద్యోగాలు పోయే ప్రమాదం ఏర్పడినదని కూలీలు కూడా పని కోల్పోయే పరిస్థితి ఏర్పడి మళ్ళీ వలస బాట పట్టే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా గ్రామీణ పేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పని లేకుండా చేస్తున్న నూతన విబి-జి రామ్ జీ చట్టాన్ని అమలు చేయకుండా గత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయరాములు, జియంపిఎస్ జిల్లా కార్యదర్శి దయ్యాల నర్సింహ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి స్వామి, సహాయ కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కో సర్కిల్ వారీగా హెల్ప్ డెస్క్ సెంటర్లు ఏర్పాటు

**ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లు**

**సద్వినియోగం చేసుకోవాలని కోరిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**హెల్ప్ డెస్క్ కేంద్రం ఆకస్మిక తనిఖీ**




**నిజామాబాదు జూలై 1 (మీడియా టుడే ప్రతినిధి):** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ (ఎస్.ఐ.ఆర్)కు సంబంధించి ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ఒక్కో సర్కిల్ వారీగా ఈ హెల్ప్ డెస్క్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని, ఓటర్లు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటేశ్వర్ జోన్-4 కార్యాలయంలో కొనసాగుతున్న హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని బుధవారం సాయంత్రం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, వివరాల నమోదు విషయంలో ఓటర్లకు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను స్వయంగా పరిశీలించారు. ఓటర్ల వివరాలను ఎలా చెక్ చేస్తున్నారు, ఏయే అంశాలను పరిశీలిస్తున్నారు తదితర వివరాలను హెల్ప్ డెస్క్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకై భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు ప్రతి ఓటరు సహకరించాలని సూచించారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి, నిర్ణీత గడువులోపు బూత్ లెవెల్ అధికారులకు అందించాలని సూచించారు. గడువు పొడిగింపు అంశం జిల్లా యంత్రాంగం పరిధిలో లేనందున, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోపు తప్పకుండా ఎన్యూమరేషన్ ఫారంను నింపి బీ.ఎల్.ఓలకు అందించాలని హితవు పలికారు. లేనిపక్షంలో ఆగస్టు 5వ తేదీన ప్రచురించబడే ముసాయిదా ఓటరు జాబితాలో పేరు కోల్పోతారని అన్నారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఇబ్బందులు ఉంటే హెల్ప్ డెస్క్ కేంద్రాలను సందర్శించాలని సూచించారు. బీ.ఎల్.ఓలతో పాటు ఏఈఆర్ఓ లు, ఈ.ఆర్.ఓలను కూడా సంప్రదించవచ్చని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 95శాతం ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ పూర్తయ్యిందని, నిజామాబాద్ నగరంలో 65 శాతం పూర్తయ్యిందని కలెక్టర్ తెలిపారు. జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సర్వే ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి ఓటరు గడువులోపు ఫారంలు పూరించి బీ.ఎల్.ఓలకు అందించాలని అన్నారు. మ్యాపింగ్ చేసుకోని వారితో పాటు ఇంతకుముందే మ్యాపింగ్ అయిన వారు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలను నింపి బీ.ఎల్.ఓకు అందించాలని సూచించారు. ఆన్లైన్ లో ఎన్నికల సంఘం వెబ్ సైట్ ద్వారా కూడా ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకోవచ్చని అన్నారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని, ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు సరిగా లేని వారికి సైతం ఈ నెల 24వ తేదీ అనంతరం ఈ.ఆర్.ఓలు నోటీసులు అందించి హియరింగ్ నిర్వహిస్తారని, సంబంధిత ధృవీకరణ పత్రాలు పరిశీలించి అర్హత కలిగిన వారి పేర్లను ఓటరు జాబితాలో చేర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు ఆయా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల నుండి బీ.ఎల్.ఏలు ప్రతి రోజు 50 వరకు ఎన్యూమరేషన్ ఫారంలు సేకరించి బీ.ఎల్.ఓలకు అందించవచ్చని అన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

# చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతున్న 'సామాజిక న్యాయ సమరభేరి'

### భువనగిరిలో జోరుగా ఏర్పాట్లు రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల్లో ఉత్సాహం



**మీడియా టుడే,జూలై 01/ఆలేరు ఆర్సీ ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జూలై5న నిర్వహించనున్న 'సామాజిక న్యాయ సమరభేరి' బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. కార్యక్రమ ఇన్‌చార్జి వట్టే జానయ్య యాదవ్ పర్యవేక్షణలో సభా వేదిక నిర్మాణం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రత, ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. సభా ప్రాంగణంలో సామాజిక న్యాయ ఉద్యమానికి సంబంధించిన మహనీయుల చిత్రపటాలు, భారీ కటౌట్లు, ఆకర్షణీయమైన స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయడంతో పాటు వేలాది మంది ప్రజలు హాజరయ్యేలా అన్ని వసతులు కల్పిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గత నెల రోజులుగా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమాలకు ఈ మహాసభ పరాకాష్ఠగా నిలవనుంది. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, జనాభాకు తగిన రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలుస్తుందని నిర్వాహకులు భావిస్తున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను సభకు ఆహ్వానిస్తున్నాయి. గ్రామ గ్రామాన ప్రచార యాత్రలు, సమావేశాలు, కరపత్రాల పంపిణీ, సోషల్ మీడియా ప్రచారం ద్వారా సభపై ఆసక్తిని పెంచుతున్నారు. జిల్లాల వారీగా వాహనాల ఏర్పాటు, ప్రతినిధుల సమన్వయం, వాలంటీర్ల నియామకం వంటి ఏర్పాట్లు కూడా పూర్తిచేసే దశకు చేరుకున్నాయి. సామాజిక న్యాయం సాధన దిశగా ఒక మైలురాయిగా నిలిచే ఈ 'సామాజిక న్యాయ సమరభేరి' తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీసే సభగా మారుతుందనే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, సామాజిక న్యాయ ఉద్యమకారులు హాజరుకానున్న నేపథ్యంలో భువనగిరి వేదిక చారిత్రక సభకు సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, భువనగిరి జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింహులు, కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, బత్తిని మీనా, శాలిని, కోట్ల వాసు దేవ్ , సౌభాగ్య, వనజా, చింతకింది ఉషారాణి, బయ్య వెంకటేశ్వర్లు, నగేష్,బిక్షపతి ,తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రామ్ జి చట్టంరద్దుకైఉద్యమించాలి

### సిఐటియు జిల్లానాయకుడు పగిడి కత్తుల నాగేశ్వరరావు డిమాండ్

**నేలకొండపల్లి జూలై 1 మీడియా టుడే ప్రతినిధి**

గత యూపీఏ ప్రభుత్వం వామపక్షాల మద్దతు తో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామి చట్టాన్నినేటి బిజెపి ప్రభుత్వం రద్దుచేసి దాని స్థానంలో వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చిందని పేద ప్రజలకు అన్యాయం చేసే విబిజి రాంజీ చట్టాన్ని వెంటనే రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని సిఐటియు జిల్లా నాయకుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారంవివిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మండల పరిధిలోని గువ్వల గూడెంగ్రామపంచాయతీ కార్యదర్శి హరికృష్ణ కి మెమోరాండంసమర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో రెక్కాడితే గాని డొక్కాడని అనేకమంది పేద ప్రజలు గ్రామీణ ఉపాధి పథకంలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని.అలాంటి పేదలకు విబిజీ రాలజీ చట్టంతో ఉపాధి కోల్పోవటమే కాక చట్టంలో కల్పించిన హక్కులు సౌకర్యాలు కోల్పోయి పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీ పనులకు 95 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందని.పనుల్లో కోత విధించటం కొరకే బడ్జెట్ లో కోత పెట్టిందని ఆయన అన్నారు. వి బీ జీ రాంజీ చట్టాన్ని వెంటనేరద్దు చేయాలని .జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు.ఒక ఆధారిత రెండు పూటలా ఫోటోలు తీసే హాజరు పద్ధతి రద్దు చేయాలని.కూలీలకుం నిముట్లుఅందించాలని.పని ప్రదేశంలో మంచినీళ్ల టెంట్లు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చేసిన పనికి 15 రోజుల్లో డబ్బులు చెల్లించాలని .పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు కూలి 600 కు పెంచాలని.సంవత్సరంలో 200 రోజులు పని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయన అందజేశారు.



# మర్కుక్ లో ప్రారంభమైన నాభి శిల (బొడ్రాయి) ప్రతిష్టా మహోత్సవాలు


**మర్కుక్ జులై 1 మీడియట్ టుడే**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో నాభి శిల బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి, ఈ సందర్భంగా గ్రామ పురోహితులు మాధవ శర్మ మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలని, గ్రామదేవతలకు పండుగలు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, దాదాపు రెండు దశాబ్దాల క్రితం నుండి గ్రామంలో బొడ్రాయి పునః ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించాలని సంకల్పించిన అది ఇప్పటివరకు కుదరలేదని ఇప్పుడు అందరూ ఒక మాట పైకి వచ్చి ఈ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించడం, జరుగుతుందని మొదటిరోజు గోపూజ యాగశాల ప్రవేశం గణపతి పూజ, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, గ్రామంలో అందరూ కలిసి ఈ వేడుక నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరూ దైవభక్తి సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి మహేష్, గ్రామ పాలక వర్గం సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మురుగు కుంటా ....డ్రైనేజీనా

**రాయికల్-మీడియా టుడే-జూలై 1:**



రాయికల్ పట్టణంలోని 1వ వార్డులో డ్రైనేజీ మురుగు కుంటను తలపిస్తోంది. ప్రధాన రహదారి సమీపంలో డ్రైనేజీలో చెత్త చేదారం చేరి అధ్వానంగా మారింది. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురుగు పారే పరిస్థితి లేకుండా పోయింది. మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల డ్రైనేజీ మురుగు కుంటగా మారడం వల్ల ప్రజలు అనారోగ్యంగా బారిన పడే ప్రమాదం ఉంది. రోగాల బారిన పడక ముందే అధికారులు స్పందించి డ్రైనేజీలోని చెత్త తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత



**రాయికల్-మీడియా టుడే-జూలై 1:**

రాయికల్ మండలం సింగరావుపేట గ్రామానికి చెందిన గూమ్మడి లింబాద్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. లింబాద్రితో మల్యాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు లక్ష ఐదు వందల రుపాయలు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమతో చదువుకున్న తోటి విద్యార్థి మృతి చెందగా అందరం కలిసి ఆర్థిక సాయం చేశామని, భవిష్యత్తులో సైతం కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మల్యాల అనిల్, బాలే రమేష్, మిట్టపల్లి రాజేంద్రప్రసాద్, చిట్యాల జేలేందర్, మాల్వే సంతోష్, మ్యాదరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోల్ మైన్స్ ఆఫీసర్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 3 రోజుకు అమ్ ఆద్మీ పార్టీ మద్దతు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 1**



:కోల్ మైన్స్ ఆఫీసర్స్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 3 రోజు చేరుకోగా ఆమ్ ఆద్మీ పార్టీ (ఏ ఏ పి )జయశంకర్ భూపాలపల్లి జిల్లా మద్దతు ప్రకటించింది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక +వీ ఆఫీస్ ముందు కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆమ్ ఆద్మీ పార్టీ (ఏ ఏ పి )జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ నుంచి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జీతాల అప్ గ్రేడేషన్ వెంటనే అమలు చేయాలి అని అలాగే జీతాలు భాగమైన పి అర్ పి వెంటనే చెల్లించాలి అని పారదర్శకమైన ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని ఈ సమస్యలను సింగరేణి ఉన్నత అధికారులు , ప్రభుత్వం పరిష్కరించాలని లేకపోతే సింగరేణి భవన్ ను ముట్టడిస్తామని నాగుల అరవింద్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రాహుల్ మరియు రిలే నిరాహారదీక్షలు చేస్తున్న కోల్ మైన్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వృత్తుల్లో డాక్టర్ వృత్తే గొప్పది: డీఎంహెచ్వో లలితాదేవి

**నారాయణఖేడ్, జూలై 1:**



అన్ని వృత్తులలో డాక్టర్ వృత్తే అత్యంత గొప్పదని సంగారెడ్డి జిల్లా డీఎంహెచ్వో లలితాదేవి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజలు వైద్యులను దేవుడితో సమానంగా భావిస్తారని, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు ప్రేమతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. వైద్య వృత్తి దేవుడు ప్రసాదించిన గొప్ప వరమని పేర్కొంటూ, ప్రభుత్వ వైద్యులు తమ సేవల ద్వారా మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.అనంతరం నారాయణఖేడ్ నియోజకవర్గంలోని తుర్కపల్లి, సుల్తానాబాద్, సిరియాపూర్, మాసంపల్లి, నిజాంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. అక్కడ రికార్డులను పరిశీలించి, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్ తరిణి, జిబా, హరిణి, భాస్కర్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడికి బంగారు రోజులు.. జగిత్యాలలో విద్యా జైత్ర యాత్ర

**ప్రభుత్వ పాఠశాలల వైపు పెరుగుతున్న ఆదరణ.. - జగిత్యాల విద్యా సంస్కరణల సక్సెస్ స్టోరీ..**

**విద్యాధికారిగా రాము రాకతో మారిన విద్యా దిశా - ఉపాధ్యాయుల సర్దుబాటు-బోధనలో నాణ్యత..**

**కాంప్లెక్స్ లెవెల్ విధానంతో ఉత్తమ బోధన - బడిబాట పట్టిస్తున్న ప్రత్యేక చర్యలు..!**

**జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు.- పాఠశాలలకు నిధుల కొరత లేదు..!**

**పదవ తరగతి ఫలితాలలో అద్భుత పురోగతి - పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు..**



**మీడియా టుడే జగిత్యాల జూలై 1**

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలంటే నిరాసక్తత చూపిన తల్లిదండ్రులు, ఇప్పుడు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, సాంకేతిక బోధన, మెరుగైన విద్యా ఫలితాలు అందుబాటులోకి రావడంతో జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది.డిజిటల్ బోర్డుల ద్వారా బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, విద్యార్థి కేంద్రిత బోధన వంటి చర్యలు ప్రభుత్వ పాఠశాలలను ఆకర్షణీయంగా మార్చాయి. అయితే ఈ మార్పు ఒక్క రోజులో వచ్చినది కాదు. జిల్లా కలెక్టర్ ప్రోత్సాహం, జిల్లా విద్యాధికారి రాము నాయకత్వం, ఉపాధ్యాయుల అంకితభావం కలిసి సాధించిన విజయగాథ ఇది.

**రాము రాకతో మారిన విద్యా దిశ...**

2024 నవంబర్లో జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాము, పదవ తరగతి ఫలితాలపై మాత్రమే కాకుండా ప్రాథమిక స్థాయి నుంచే విద్యా ప్రమాణాల మెరుగుదలపై దృష్టి సారించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు ఎందుకు నమ్మకం తగ్గిందనే అంశాన్ని లోతుగా అధ్యయనం చేసి, అందుకు తగిన కార్యాచరణను రూపొందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు సమానమైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ను కోరగా, "వసతుల విషయంలో వెనుకడుగు లేదు... మెరుగైన ఫలితాలు ఇవ్వండి" అంటూ పూర్తి సహకారం అందించారు. అప్పటి నుంచి జిల్లాలో విద్యా సంస్కరణలు వేగంగా అమలవుతున్నాయి.

**ఉపాధ్యాయుల సర్దుబాటు -- బోధనలో నాణ్యత..**

జిల్లాలో 467 ప్రాథమిక పాఠశాలలు, 85 మాధ్యమిక పాఠశాలలు, 218 ఉన్నత పాఠశాలలు (కేజీబీవీలు, మోడల్ స్కూల్స్తో కలిపి) ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జి.ఓ.ఎం.ఎస్. నెం.25 ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టి, ప్రతి పాఠశాలలో అవసరమైన బోధనా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

**కాంప్లెక్స్ లెవెల్ విధానంతో ఉత్తమ బోధన...**

ప్రాథమిక స్థాయిలో ఐదు పాఠశాలలను ఒక విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే గుర్తించి సన్మానించడం ద్వారా ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని కల్పిస్తున్నారు. దీని వల్ల ఉపాధ్యాయుల్లో మరింత నిబద్ధత పెరిగి విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి.

**బడిబాట పట్టిస్తున్న ప్రత్యేక చర్యలు...**

పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి బడికి తీసుకురావడానికి సీఆర్పీల ద్వారా అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ సర్వే నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల పిల్లల కోసం వర్క్సైట్ స్కూల్స్ ప్రారంభించి వాలంటరీ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు.

**రాష్ట్రస్థాయిలో గుర్తింపు**

ప్రభుత్వ పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (గ్రా+×)లో పెద్దపల్లి జిల్లా మొదటి స్థానంలో నిలవగా, జగిత్యాల జిల్లా 126 పాయింట్లతో రాష్ట్రంలో రెండో స్థానాన్ని దక్కించుకోవడం జిల్లాలో అమలవుతున్న విద్యా సంస్కరణలకు నిదర్శనం.

**పాఠశాలలకు నిధుల కొరత లేదు**

పాఠశాలల్లో చిన్న చిన్న అవసరాల కోసం ప్రభుత్వం స్కూల్ గ్రాంట్లను అందిస్తోంది. వందలోపు విద్యార్థులు ఉన్న పాఠశాలలకు సంవత్సరానికి రూ.25 వేలు, వంద మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు రూ.50 వేల వరకు గ్రాంట్లు అందజేస్తోంది. దీంతో పాఠశాలలు అవసరమైన సామగ్రిని సులభంగా సమకూర్చుకునే అవకాశం కలిగింది.

**ఫలితాల్లో అద్భుత పురోగతి..**

జిల్లా పదవ తరగతి ఫలితాల్లో గణనీయమైన పురోగతి నమోదైంది.2024 -- 95.76%తో రాష్ట్రంలో 11వ



స్థానం2025 -- 98.20%తో రాష్ట్రంలో 4వ స్థానం 2026 -- 98.88%తో మరోసారి 4వ స్థానంఅదేవిధంగా ఈ విద్యా సంవత్సరంలో బాసర ట్రిపుల్ ఐటీలో జిల్లాకు చెందిన 135 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. పురానిపేట ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థిని ఓదెల శ్రీ వర్ష ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి రాష్ట్రంలో రెండో స్థానం పొందడం ప్రభుత్వ పాఠశాలల నాణ్యతకు మరో నిదర్శనం.

**పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు..**

ప్రాథమిక పాఠశాలల కోసం ప్రతి 100 పాఠశాలలకు ఒక పర్యవేక్షణ బృందం, ఉన్నత పాఠశాలల కోసం ప్రతి 50 పాఠశాలలకు ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందాల్లో ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు, పీఈటీలు సభ్యులుగా ఉంటూ బోధన నాణ్యతను పరిశీలిస్తూ అవసరమైన సూచనలు చేస్తున్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహం..**

విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను వెంటనే గుర్తించి సన్మానించడం ద్వారా ఆరోగ్యకరమైన పోటీ వాతావరణాన్ని కల్పిస్తున్నారు. దీని వల్ల ఉపాధ్యాయుల్లో మరింత నిబద్ధత పెరిగి విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి.

సమిష్టి కృషే విజయ రహస్యంకే.రాము, జిల్లా విద్యాధికారి ..విద్యా విజయాలన్నీ ఒక్కరి కృషి వల్ల కాకుండా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సమిష్టి సహకారంతోనే సాధ్యమయ్యాయని జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించడమే కాకుండా, ప్రతి తల్లిదండ్రి తన బిడ్డను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే స్థాయికి ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు

# విద్యార్థుల ఆరోగ్యమే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఆదిలాలాబాద్ జూలై 01**

విద్యార్థులు నాణ్యమైన విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ గార్డెన్లో నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల' మూడో విడత జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల బుక్లెట్తో పాటు పోక్సో చట్టం--2012పై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆరోగ్యం మూలాధారమని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, శారీరక వ్యాయామం, యోగా, క్రీడలు, జీవన నైపుణ్యాలపై నిరంతర అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో న్యూట్రీ గార్డెన్లు ఏర్పాటు చేసి తాజా ఆకుకూరలు, కూరగాయల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎంపీడీఓలు, ఏపీఓలు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో అందుబాటులో ఉన్న నిధులను వినియోగించాలని ఆదేశించారు. అలాగే పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, బోర్వెల్ రీఛార్జ్ వ్యవస్థలు, రూఫ్టాప్ రెయిన్వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజన పథకంలో పూర్తిస్థాయిలో ఎల్పీజీ వినియోగం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.యుక్తవయస్సులో విద్యార్థులకు ఎదురయ్యే శారీరక, మానసిక మార్పులపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని, ముఖ్యంగా బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ నిర్వహణ, పోషకాహారం, రక్తహీనత నివారణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సాధారణ విజ్ఞానం పెంపొందించాలని, ప్రతి శనివారం వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చెప్పారు. కేజీబీవీల్లో విద్యార్థుల నమోదును 30 శాతం పెంచడంతో పాటు హాజరు శాతాన్ని 90 శాతానికి చేర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య, కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు యోగా, ఫిట్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి పాఠశాలలో కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేసి పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించిన పాఠశాలలకు ప్రత్యేక అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని ప్రకటించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల




ప్రవేశాల సంఖ్య పెంచిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు.అలాగే బాసర ఐఐఐటి లో సీట్లు సాధించిన 8మంది విద్యార్థులను కలెక్టర్ సత్కరించి అభినందించారు.కార్యక్రమానికి ముందు డాక్టర్స్ డే సందర్భంగా వైద్యశాఖ అధికారులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఈఓ మాధవి, డీఐఈఓ గణేష్ జాదవ్, జడ్పీ సీఈఓ రవి, డిఆర్డీఓ రవీందర్, డిపిఓ రమేష్, డి ఎం అండ్ ఎచ్ఓ డా.సాధన, డబ్ల్యూఓ మిల్కా, ఆర్టీసీ డిఎం సాయన్న, ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్ అజయ్, ఎంపీడిఓ లు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజిబివి ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్ములమ్మ తల్లి మహా ప్రతిష్ఠకు ముస్తాబైన జమ్ములమ్మ గుడి

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 1:**



చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ జమ్ములమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠమహోత్సవాలు జూలై 3 నుంచి 5వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.గ్రామదేవతగా భక్తుల ఆరాధనలను అందుకుంటున్న జమ్ములమ్మ తల్లి ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలవనుంది. జూలై 3న గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, కలశస్థాపనతో వేడుకలు ప్రారంభమవుతాయి. జూలై 4న నవగ్రహ, రుద్ర, దుర్గాహోమాలు, ప్రదోష పూజలు, వివిధ అధివాస కార్యక్రమాలు నిర్వహించనున్నారు.జూలై 5 ఆదివారం ఉదయం 7:02 గంటలకు శతభిష నక్షత్రయుక్త కర్కాటక లగ్నశుభపుష్కరాంశంలో యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, మహామంగళహారతి వంటి ప్రధాన క్రతువులు వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించనున్నారు.ప్రకృతి ఒడిలో ప్రశాంత వాతావరణంలో నిర్మితమైన ఈ ఆలయం గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు, సేవ చేసిన ప్రతి ఒక్కరికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ మూడు రోజుల మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై జమ్ములమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని ఆలయనిర్వాహకులు, శ్రీమతి జగ్గారి విజయలక్ష్మి, శ్రీ జగ్గారి సుధాకర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# దామరకుంటలో సురక్ష నేత్రం కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఐ రవిరాజు




**మర్కుక్ జులై 1 మీడియా టుడే**

దామరకుంట గ్రామంలో సురక్షా నేత్రంసిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మార్కూక్ పోలీస్ స్టేషన్ పరిధి దామరకుంట గ్రామంలో "సురక్షా నేత్రం" కార్యక్రమంలో భాగంగా నేడు 4 సీసీ కెమెరాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గజ్వేల్ రూరల్ సర్కిల్ సీఐ శ్రీ డి. రవిరాజు ముఖ్య అతిథిగా హాజరై సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపు, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామం "సురక్షా నేత్రం" కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దామరకుంట గ్రామ సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ మార్కూక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ ఖాజా, పోలీస్ కానిస్టేబుళ్లు నరేష్, శేఖర్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103